సాక్షి 24|7

కామారెడ్డి

శనివారం 19-8-2017



- 11లో

కళ్లముందు ఎన్నో సంఘటనలు జరుగుతుంటాయి. కొన్ని మనసును కదిలిస్తాయి.. జ్ఞాపకాలుగా మిగులుతాయి. ఆ మధుర జ్ఞాపకాలను భావి తరాలకు అందించేవి ఫొటోలే.. నేడు ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా ఫొటోస్టోరీ..

రెవెన్యూలో దీపం



నిరుపేదలకు దీపం కనెక్షన్లు అందించడంలో జాప్యాన్ని నివారించడానికి సర్కారు చర్యలు చేపట్టింది. లబ్ధిదారుల ఎంపిక బాధ్యతను రెవెన్యూ అధికారులకు అప్పగించింది. దీంతో కనెక్షన్ల మంజూరులో వేగం పెరుగుతుందని భావిస్తున్నారు.

ఎల్లారెడ్డిరూరల్(ఎల్లారెడ్డి):

ప్రభుత్వం రాయితీపై నిరుపేదలకు దీపం కనెక్షన్లు అందిస్తోంది. ప్రస్తుత విధానంలో లబ్ధిదారుల ఎంపికలో తీవ్ర జాప్యం జరుగుతోంది. దీనిని నివారించడంపై సర్కారు దృష్టి సారించింది. ప్రస్తుతమున్న విధానంలో మార్పులు చేసింది. ఎంపీడీవోల నుంచి బాధ్యతలను తప్పించి, రెవెన్యూ అధికారులకు అప్పగిస్తూ ఉత్తర్వులను జారీ చేసింది. జిల్లాలో 20 గ్యాస్ ఏజెన్సీలు ఉన్నాయి. వీటి పరిధిలో 4.02 లక్షల గ్యాస్ కనెక్షన్‌లు ఉన్నాయి. ఇందులో దీపం కనెక్షన్‌లు 40,186. జిల్లాలో గ్యాస్ కనెక్షన్ లేని పేదలు ఎందరో ఉన్నారు. దీపం కనెక్షన్‌ల కోసం నిరీక్షిస్తున్నారు. అయితే దరఖాస్తు చేసుకున్న తర్వాత నెలల తరబడి నిరీక్షించాల్సి వస్తోంది. ప్రస్తుతం జిల్లాలో 576 దరఖాస్తులు

- మిగతా 2లో..

వేతనం చేతికొచ్చేదెప్పుడో?

సర్కారు బడుల్లో ఉపాధ్యాయుల కొరతను అధిగమించేందుకు ప్రభుత్వం విద్యావలంటీర్లను నియమించింది. వారు జూన్ 14న విధుల్లో చేరారు. విధుల్లో చేరి మూడు నెలలు దాటినా ఇప్పటికీ వేతనాలు అందలేదు. దీంతో ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.



విద్యావలంటీర్లు విధుల్లో చేరి మూడు నెలలు ఇప్పటికీ అందని జీతం ఇబ్బంది పడుతున్న వలంటీర్లు

సాక్షి, కామారెడ్డి:

ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరత ఉండడంతో విద్యార్థులకు పాఠాలు చెప్పేందుకు విద్యావలంటీర్లను నియమించారు. 2017–18 విద్యాసంవత్సరానికిగాను జిల్లాలో 440 మందిని నియమించడానికి నోటిఫికేషన్ జారీకాగా.. 436 మంది నియమితులయ్యారు. జూన్ 14నే వీరంతా విధుల్లో చేరారు. జూన్‌లో పనిచేసిన రోజులకు సంబంధించి జూలైలో వేతనాలు అందాలి. అలాగే జూలైకి సంబంధించిన వేతనాలు ఆగస్టు మొదటి వారంలోనే చేతికి రావాల్సి ఉంది. కానీ ఇప్పటికీ వారికి మొదటి నెల వేతనమే

- మిగతా 2లో..

హరితహారం వేగం పెంచాలి

- వివరాలు 16లో



సిద్ధి వినాయకుడు సిద్ధం

- వివరాలు 8, 9లో

కేజీబీవీల్లో ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం

కామారెడ్డి అర్బన్ : బీబీపేట, రాజంపేట కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాల్లో ఆంగ్ల మాధ్యమంలో సీట్లు ఖాళీగా ఉన్నాయని జిల్లా విద్యాశాఖాధికారి మదన్‌మోహన్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాజంపేట పాఠశాల ఆరో తరగతిలో 12 సీట్లు, ఏడో తరగతిలో 15 సీట్లు, బీబీపేటలో ఆరో తరగతిలో10 సీట్లు, ఏడో తరగతిలో 35 సీట్లు ఖాళీగా ఉన్నాయని పేర్కొన్నారు. ఆయా తరగతుల్లో ప్రవేశానికి ఆసక్తి గల బాలికలు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

'సమస్యల పరిష్కారం కోసం సంఘటితం కావాలి'



మాట్లాడుతున్న కృష్ణాగౌడ్

కామారెడ్డి రూరల్(కామారెడ్డి): ఉపాధిహామీ పథకంలో కీలకంగా పనిచేస్తున్న సాంకేతిక సహాయకులు తమ సమస్యల పరిష్కారం కోసం సంఘటితమై పోరాటాలకు సిద్ధం కావాలని టీఏల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కృష్ణాగౌడ్ పిలుపునిచ్చారు. శుక్రవారం పట్టణంలోని ఎంఈవో కార్యాలయంలో కామారెడ్డి జిల్లాస్థాయి సాంకేతిక సహాయకుల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధిహామీలో ఎలాంటి నైపుణ్యత లేని కూలీలతో పనులు చేయిస్తున్నామన్నారు. ఆ పనుల్లో తేడా ఉందని టీఏలను వేధించడం సరికాదన్నారు. టీఏల సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరారు. కార్యక్రమంలో టెక్నికల్ అసిస్టెంట్‌లు గంగాధర్, రాజేశ్వర్, నరేశ్, జగదీశ్వర్‌రెడ్డి, జయశ్రీ, సజ్జత్‌అలీ, సంతోష్, రాజు, భాస్కర్, ముబీజ్, హకీం, రమేశ్ పాల్గొన్నారు.

'గుర్తింపు కార్డులు అందేలా చూస్తాం'



మాట్లాడుతున్న సంపత్‌గౌడ్

ఎల్లారెడ్డి: గీత కార్మికులకు ప్రభుత్వం గుర్తింపు కార్డులు అందించేలా కృషి చేస్తానని జిల్లా గ్రంథాలయ చైర్మన్ సంపత్‌గౌడ్ పేర్కొన్నారు. శుక్రవారం పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆవరణలో సర్దార్ సర్వాయి పాపన్న జయంతిని నిర్వహించారు. కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ జిల్లాలో 12 వేల ఈత మొక్కలను పంపిణీ చేశామన్నారు. అవసరమైతే కలెక్టర్‌తో మాట్లాడి మరిన్ని ఈత మొక్కలు సరఫరా అయ్యేలా చూస్తానన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ నక్క గంగాధర్, మార్కెట్ కమిటీ చైర్మన్ వెంకట్రాంరెడ్డి, వైస్ ఎంపీపీ శ్రీనివాస్, సర్పంచ్‌లు వెంకటేశం, నారాగౌడ్, సువర్ణ ఉషాగౌడ్, ఎంపీటీసీలు రవీందర్‌గౌడ్, మాధవి, వాసవి, టీఆర్ఎస్ నాయకులు విద్యాసాగర్, కృష్ణాగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

21న డీఎస్ఈ ముట్టడికి తరలిరండి

బాన్సువాడ టౌన్ (బాన్సువాడ) : సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 21న నిర్వహించే డైరెక్టరేట్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్(డీఎస్ఈ) కార్యాలయ ముట్టడిని విజయవంతం చేయాలని తెలంగాణ ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షుడు లచ్చీరాం నాయక్ కోరారు. శుక్రవారం బాన్సువాడ ఆర్‌అండ్‌బీ అతిథి గృహంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. 2016 వేసవి సెలవుల్లో మధ్యాహ్న భోజన పథకం అమలు బాధ్యతలు చూసిన ఉపాధ్యాయులకు ఈఎల్‌లు మంజూరు చేయాలని కోరారు. 2002 స్పెషల్ వీవీల సర్వీస్‌ను 2003 మార్చి నుంచి లెక్కించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం నాయకులు ప్రతాప్‌సింగ్, చంద్రశేఖర్, రవీందర్, సంగీత, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఎన్‌సీయూకు కమిషనర్ ఓకే!

కామారెడ్డి అర్బన్: కామారెడ్డి ఏరియా ప్రభుత్వాస్పత్రిలో ఎస్ఎన్‌సీయూ(స్పెషల్ నియోనటల్ కేర్ యూనిట్) మంజూరుకు వైద్య విధాన పరిషత్ కమిషనర్ వాకాటి కరుణ అనుమతి ఇచ్చిందని ప్రభుత్వ వైద్యుల సంఘం కామారెడ్డి జిల్లా అధ్యక్షుడు డాక్టర్ ఎం.శ్రీనివాస్ తెలిపారు. గురువారం హైదరాబాద్‌లో వైద్య విధాన పరిషత్ కమిషనర్‌తో ప్రభుత్వ వైద్యుల సంఘం ఆధ్వర్యంలో రాష్ట్రంలోని ఆస్పత్రులు, వైద్యుల సమస్యలపై చర్చించినట్లు శ్రీనివాస్ తెలిపారు. కామారెడ్డి ఏరియా ప్రభుత్వాస్పత్రి సమస్యలను కమిషనర్ దృష్టికి తీసుకుపోయినప్పుడు ఆమె సానుకూలంగా స్పందించిందని ఎప్పటి నుంచో పెండింగ్‌లో ఉన్న శిశు సంక్షరణ యూనిట్ కోసం ఫొటోథెరపి యూనిట్



కమిషనర్‌తో చర్చలు జరుపుతున్న ప్రభుత్వ వైద్యుల సంఘం

లు పంపినందున సిబ్బంది మంజూరుకు సంసిద్ధత వ్యక్తం చేసిందని త్వరలోనే సిబ్బంది నియామకానికి స్థానికంగా నియమించుకోవడానికి ఉత్తర్వులు ఇవ్వనున్నట్లు పేర్కొన్నట్లు చెప్పారు. 250 పడకల ఆస్పత్రి విషయం కూడా దృష్టికి తీసుకుపోయినట్లు చెప్పారు. కామారెడ్డిలో వందపడకల ప్రసూతి ఆస్పత్రి కోసం కూడా కమిషనర్ సానుకూలంగా ఉన్నారన్నారు. ప్రభుత్వపరంగా ఒత్తిడి పెంచితే త్వరలోనే మంజూరయ్యే అవకాశం ఉందన్నారు.

వైద్య సిబ్బంది హెల్త్‌కార్డులకు ఒకే...

వైద్య, ఆరోగ్యశాఖ సిబ్బందికి హెల్త్‌కార్డులు జారీ చేసేందుకు అలాగే వైద్య ఆరోగ్యశాఖ పరిధిలోని సిబ్బంది వైద్య విధాన పరిషత్‌లో పనిచేస్తున్నందున వారిని విలీనం చేసుకునేందుకు కూడా కమిషనర్ అంగీకరించారన్నారు. ట్రెజరీ ద్వారా వేతనాలు చెల్లింపునకు ప్రభుత్వమే నిర్ణయం తీసుకోవాల్సి ఉందని, ఆర్థికశాఖ ఒప్పుకోవడం లేదని కమిషనర్ పేర్కొన్నట్లు కామారెడ్డి ప్రభుత్వ వైద్యుల సంఘం అధ్యక్షుడు శ్రీనివాస్ వివరించారు.

ప్రార్థన మందిరాలకు సోలార్ విద్యుత్

బాన్సువాడ: మందిరాలు, మసీదులు, చర్చీలకు సోలార్ విద్యుత్ ప్లాంట్లను బిగించి, ఉచితంగా విద్యుత్ సరఫరా చేసేందుకు ప్రణాళిక రూపొందించామని రెన్యువబుల్ ఎనర్జీ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (రెడ్‌కో) చైర్మన్ ఎస్ఏ అలీం తెలిపారు. శుక్రవారం ఆయన బాన్సువాడలో విలేకరులతో మాట్లాడారు. ప్రార్థనాలయాలకు సోలార్ విద్యుత్ సరఫరా విషయమై ఇటీవల ముఖ్యమంత్రి కేసీఆర్‌ను కలిసి విన్నవించామని, ఆయన సానుకూలంగా స్పందించారని పేర్కొన్నారు. రాష్ట్రంలో ఇప్పటికే 1,762 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి అవుతోందని, వచ్చే రెండేళ్లలో 5 వేల మెగావాట్ల సోలార్ విద్యుత్ ఉత్పత్తి లక్ష్యంగా సాగుతున్నామని తెలిపారు. ముఖ్యమంత్రి కేసీఆర్ మైనారిటీల సంక్షేమానికి కృషి చేస్తున్నారన్నారు. మూడేళ్లలో రూ. 1,400 కోట్లు కేటాయించారన్నారు. ముస్లింలకు 12 శాతం రిజర్వేషన్‌లు ఇచ్చి తీరుతామన్నారు. ఈ ప్రక్రియ సాగుతోందన్నారు. అలీంను టీఆర్ఎస్ నేతలు సన్మానించారు. కార్యక్రమంలో నాయకులు ఖయ్యూం నిషాత్, చంద్రం తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న రెడ్‌కో రాష్ట్ర చైర్మన్ ఎస్ఏ అలీం

వేతనం చేతికొచ్చేదెప్పుడో?

▶మొదటిపేజీ తరువాయి

అందలేదు. కాగా జూన్ మాసానికి సంబంధించి విద్యావలంటీర్ల వర్క్‌డన్ వివరాలను మండల అధికారులు జిల్లా విద్యాశాఖకు పంపించారు. కానీ జూలై మాసానికి సంబంధించిన వివరాలు ఇంకా అందలేదని తెలుస్తోంది. జూన్ వేతనాల విడుదల కోసం జిల్లా విద్యాశాఖ కార్యాలయం ట్రెజరీకి బిల్లులు పంపించింది. ఇంకా జూలై మాసానికి సంబంధించిన బిల్లులు ఎప్పుడు తయారవుతాయో చెప్పలేని పరిస్థితి. కాగా చాలా పాఠశాలలకు విద్యావలంటీర్లే పెద్దదిక్కుగా ఉన్నారు. ఉపాధ్యాయుల పోస్టులు ఖాళీగా ఉన్న పరిస్థితుల్లో విద్యావలంటీర్లను నియమించారు. వారికి నెలకు రూ. 12 వేల వేతనం ఇస్తారు. అయితే ఆ వేతనం కోసం విద్యావలంటీర్లు ఎదురుచూస్తున్నారు.

జూన్ వేతనాలు విడుదల చేశాం..

విద్యావలంటీర్ల వేతనాలకు నిధుల కొరత లేదు. అయితే మండల విద్యాధికారుల నుంచి వర్క్‌డన్ రిపోర్టు రావడంలో ఆలస్యమైంది. దీంతో వేతనాలను సకాలంలో అందించలేకపోయాం. ఇప్పటికే జూన్ నెల బిల్లులు చేసి ట్రెజరీకి పంపించాం. జూలైకి సంబంధించి ఎంఈవోల నుంచి వర్క్‌డన్ రిపోర్టులు రాగానే బిల్లులు తయారు చేసి పంపిస్తాం.

– మదన్‌మోహన్, డీఈవో, కామారెడ్డి

'వందశాతం మొక్కలు నాటాలి'

ఇందూరు (నిజామాబాద్ అర్బన్): హరితహారంలో భాగంగా జిల్లాలో ఇప్పటి వరకు 93 శాతం మొక్కలు నాటడం పూర్తయిందని, మిగతా 7 శాతం మొక్కలను త్వరగా నాటాలని ఇన్‌చార్జి కలెక్టర్ రవీందర్ రెడ్డి ఎంపీడీఓలను ఆదేశించారు. శుక్రవారం ప్రగతిభవన్‌లో ఎంపీడీఓలతో హరితహారంపై సమీక్షించారు. ఈ సందర్భంగా మండలాల వారీగా మొక్కల లక్ష్యం, నాటిన మొక్కలెన్ని, ఇంకా నాటాల్సినవి ఎన్నో వివరాలు అందజేయాలన్నారు. లక్ష్యాన్ని కచ్చింతగా పూర్తి చేయాలన్నారు. జిల్లాలో మిగిలిన 14 లక్షల మొక్కలను నాటి నూరుశాతానికి చేర్చాలన్నారు. సమావేశంలో డీఎఫ్ఓ ప్రసాద్, డీఆర్‌డీఓ వెంకటేశ్వర్లు, తదితరులున్నారు.

రెవెన్యూలో 'దీపం'

▶మొదటిపేజీ తరువాయి

పెండింగ్‌లో ఉన్నాయి.

గతంలో ఇలా..

దీపం పథకం కోసం గ్రామీణ ప్రాంతాల వారు మండల పరిషత్ కార్యాలయంలో, పట్టణ ప్రాంతాల వారు పురపాలక సంఘం కార్యాలయంలో దరఖాస్తు చేసుకునేవారు. అనంతరం ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు ఆ దరఖాస్తులను పరిశీలించి, వారు స్థానికులా కాదా అన్న విషయాన్ని పరిశీలించి, జాబితాను సిద్ధం చేసేవారు. ఈ జాబితాను మండల పరిషత్ అధికారి జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారులకు పంపించేవారు. అక్కడి నుంచి జిల్లా మంత్రికి పంపి తుది జాబితాను తయారు చేసి కనెక్షన్లు మంజూరు చేయడానికి చాలా సమయం పట్టేది. ఎంపికైన లబ్ధిదారులు సిలిండర్ కోసం రూ. 1,450, రెగ్యులేటర్ కోసం రూ.150 ని గ్యాస్ ఏజెన్సీ డీలర్‌కు అందించగానే కనెక్షన్ ఇచ్చేవారు.

జాప్యాన్ని నివారించడానికి..

దీపం కనెక్షన్‌ల మంజూరులో జాప్యాన్ని నివారించాలన్న ఉద్దేశంతో ప్రభుత్వం చర్యలు తీసుకుంది. లబ్ధిదారుల ఎంపిక బాధ్యతను ఎంపీడీవోలనుంచి తహసీల్దార్‌లకు అప్పగించింది. ఇకపై దీపం కనెక్షన్ కోసం తహసీల్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. గతంలో దీపం కనెక్షన్ల లబ్ధిదారుల జాబితాను ఎంపీడీవోలు తయారు చేసి ఉన్నతాధికారులకు పంపేవారు. రాజకీయ జోక్యం కూడా ఉండేది. అధికారులు ఎంపిక చేసిన జాబితాను పక్కనపెట్టిన సందర్భాలూ ఉన్నాయి. లబ్ధిదారుల ఎంపికలో తీవ్రజాప్యం జరిగేది. దీంతో అర్హులు నష్టపోవాల్సి వచ్చేది. కొత్త విధానంలో ఈ జాప్యం ఉండదని అధికారులు అంటున్నారు. రెవెన్యూ కార్యాలయంలో ఉన్న ఈపీడీఎస్ విధానంలో ఆధార్ ఆధారంగా ఎల్‌పీజీ, నాన్ ఎల్‌పీజీ అనే విషయాన్ని పరిశీలించి దరఖాస్తుదారుడు అర్హుడా, అనర్హుడా అనే విషయాన్ని పరిశీలిస్తారు. అనంతరం తహసీల్దార్ లాగిన్ నుంచి లబ్ధిదారుల జాబితాను జిల్లా పౌర సరఫరాల అధికారికి పంపిస్తారు. వారు స్థానికంగా ఉన్న గ్యాస్ డీలర్లకు జాబితాను అందిస్తారు. దీంతో ఎలాంటి జాప్యం లేకుండానే గ్యాస్ కనెక్షన్ పొందవచ్చు.

వారంలో కొత్త పద్ధతి..

దీపం కనెక్షన్ల మంజూరు కోసం కొత్త సాఫ్ట్‌వేర్ రూపొందించాం. ఈ విధానం వారంలోగా ప్రారంభమవుతుంది. గతంలో దీపం పథకం కింద ఎంపీడీవోలకు దరఖాస్తు చేసుకోవాల్సి ఉండేది. కనెక్షన్ల మంజూరులో జాప్యం జరుగుతుండడంతో ప్రభుత్వం నూతన విధానాన్ని ప్రవేశ పెట్టింది. ఇక నుంచి దీపం కనెక్షన్ల కోసం తహసీల్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది.

– రమేశ్, డీఎస్‌వో, కామారెడ్డి

ఉత్సవాలను శాంతియుతంగా జరుపుకోవాలి

శాంతి కమిటీ సమావేశంలో సీపీ కార్తికేయ పిలుపు



సమావేశంలో మాట్లాడుతున్న సీపీ కార్తికేయ

నిజామాబాద్ క్రైం(నిజామాబాద్ అర్బన్): ఈనెల 25 నుంచి జరుగనున్న వినాయక ఉత్సవాలను జిల్లా ప్రజలు శాంతియుత వాతావరణంలో ఘనంగా జరుపుకోవాలని పోలీస్ కమిషనర్ కార్తికేయ కోరారు. శుక్రవారం నగరంలోని బస్వాగార్డెన్‌లో నిజామాబాద్, ఆర్మూర్, బోధన్ సబ్‌డివిజన్ల పరిధిలోని అన్ని గణేష్ మండళ్ల నిర్వాహకులతో శాంతి కమి? సమావేశాన్ని నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ నిర్వాహకులు పుకార్లు నమ్మరాదని, సందేహాలు ఉంటే పోలీసులకు తెలుపాలన్నారు. గణేష్ ఉత్సవాల్లో ప్రజలకు ఇబ్బందులు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. సమావేశంలో ఏసీపీలు ఆనంద్‌కుమార్, శివకుమార్, మోహన్, ఎస్‌బీ సీఐ వెంకన్న, సీఐలు, ఎస్‌ఐలు, సార్వజనిక్ గణేష్ మండలి కన్వీనర్ రంచోడ్‌లాల్, హిందువాహిణి, సంస్కార్ భారతి, బజరంగ్ దళ్, శివసేన, బీజేపీ, విశ్వహిందు పరిషత్, అన్ని మండలాల గణేష్ నిర్వాహకులు పాల్గొన్నారు.

జిల్లాలో డీజేల నిషేధం..

సౌండ్ సిస్టమ్‌తో ప్రజలకు ఇబ్బంది పెట్టవద్దని సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా డీజేలను నిషేధించినట్లు సీపీ కార్తికేయ తెలిపారు. సీపీ డీజే యజమానులతో సమీక్ష నిర్వహించారు. ప్రధానంగా సుప్రీంకోర్టు గైడ్‌లైన్స్ ప్రకారం మాత్రమే సౌండ్ సిస్టమ్ వాడుకోవాలన్నారు. లేదంటే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటారన్నారు. అనంతరం సీపీ ప్రతి డీజే యాజమానికి నోటీసులు ఇచ్చారు.

రోడ్డు కిందకు దూసుకెళ్లిన ఆర్టీసీ బస్సు

దోమకొండ: కామారెడ్డి నుంచి ముత్యంపేట మీదుగా దోమకొండ వైపు వస్తున్న ఆర్టీసీ బస్సు శుక్రవారం సాయంత్రం ముత్యంపేట శివారులో అదుపుతప్పి రోడ్డు కిందికి దూసుకుపోయింది. ఈ ఘటనలో ప్రయాణికులకు ప్రమాదం కాలేదు. బస్సు కమాన్‌పట్టి విరగడంతో ఈ ఘటన జరిగినట్లు తెలిసింది. డ్రైవర్ చాకచక్యంగా బస్సును ఆపారు. ప్రయాణికులను వేరే బస్సులో ముత్యంపేట, దోమకొండకు పంపించారు.త్రుటిలో ప్రమాదం తప్పినట్లయింది.

భోజన ఏజెన్సీల సమస్యలు పరిష్కరించాలి



డీఈవో కార్యాలయం ఎదుట కార్మికుల ధర్నా

నిజామాబాద్ నాగారం(నిజామాబాద్ అర్బన్): మధ్యాహ్నా భోజన ఏజెన్సీ నిర్వాహకుల సమస్యలు పరిష్కరించాలని ఏజెన్సీల కార్మిక సంఘం ఆధ్వర్యంలో నిరసనను శుక్రవారం చేపట్టారు. జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయం ఎదుట కార్మికులు బైటాయించి రెండు గంటలపాటు నిరసన తెలిపారు. అనంతరం వినతిపత్రం సమర్పించారు. అనంతరం వారు మాట్లాడారు. జిల్లాలో వేలాది మంది ఏజెన్సీల నిర్వాహకులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారు. ఒక పక్క బిల్లులు సకాలంలో అందక కార్మికులు అప్పులు చేసి పథకాన్ని నిర్వస్తున్నామన్నారు. అనేక ఆర్థిక, మానసిక క్షోభకు గురౌతున్నట్లు తెలిపారు. కార్మికులు సమస్యలు పరిష్కరించకుండా పథకం సక్రమంగా నడపలేక పోతున్నామన్నారు. రిలే దీక్షలు సైతం చేశామన్నారు. ధరలకు అనుగుణంగా ఒక విద్యార్థికి రూ. 12 స్లాబ్ రేట్ ఇవ్వాలన్నారు. కోడి గుడ్లను ప్రభుత్వమే సరఫరా చేయాలన్నారు. సమస్యలు పరిష్కరించకుంటే పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తామన్నారు. సంఘం జిల్లా అధ్యక్షురాలు భారతి, కార్యదర్శి చక్రపాణి, నాయకులు వెంకటేష్, గంగాధర్, రమేశ్ బాబు, రాజనర్సు, పర్వవ్వ, కార్మికులు ఉన్నారు.

నీటి గుంతలో పడి చిన్నారి మృతి

–గర్గుల్‌లో విషాదం



సౌమ్య మృతదేహాన్ని తీస్తున్న స్థానికులు

కామారెడ్డి క్రైం: ఇంటికి కొద్ది దూరంలో పనిచేస్తున్న తల్లి వద్దకు వెళ్లాలని ప్రయత్నించిన ఓ చిన్నారి నీటి గుంతలో పడి మృతిచెందిన సంఘటన మండలంలోని గర్గుల్‌లో జరిగింది. స్థానికుల, పోలీసుల ప్రకారం గ్రామానికి చెందిన దండ్ల లక్ష్మణ్ రెండేళ్ల క్రితం దుబాయ్‌కి వెళ్లాడు. అతని భార్య రోజా, తల్లి నర్సవ్వ గర్గుల్‌లోనే ఉంటున్నారు. వారు ఒడ్డెర పనిచేస్తూ జీవనం సాగిస్తున్నారు. లక్ష్మణ్, రోజాలకు 20 నెలల చిన్నారి సౌమ్య ఉంది. గురువారం తల్లిరోజాతో కలిసి సౌమ్య ఇంటికి సమీపంలో రాళ్లు కొట్టేందుకు వెళ్లింది. మధ్యాహ్నం 2 గంటలకు సౌమ్య నానమ్మ నర్సవ్వ చిన్నారితో ఇంటికి వచ్చింది. చిన్నారికి అన్నం తినిపించి ఇంటి వద్దే వదిలింది. తోటి పిల్లలతో కలిసి ఆడుకుంటున్న చిన్నారి తల్లి పనిచేసే స్థలం దగ్గరల్లో ఉండడంతో అక్కడికి వెళ్లేందుకు ప్రయత్నించింది. కొద్దిసేపట్లోనే ఇంటి బయటకు వచ్చిన నర్సవ్వ చిన్నారి కనిపించకపోవడంతో చుట్టుపక్కల వెతికింది. కుటుంబ సభ్యులు, గ్రామస్తులందరు కలిసి వెతికినా ఎక్కడా కనిపించలేదు. శుక్రవారం ఉదయం స్థానికులు దగ్గర్లోని నీటి గుంతలో సౌమ్య మృతదేహాన్ని గుర్తించారు. దీంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నారు. దేవునిపల్లి ఎస్ఐ సంతోష్‌కుమార్ సంఘటన స్థలాన్ని పరిశీలించి వివరాలు తెలుసుకున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

మైనర్లకు కౌన్సెలింగ్



కౌన్సెలింగ్ నిర్వహిస్తున్న శ్రీధర్‌కుమార్

కామారెడ్డి క్రైం: జిల్లా కేంద్రంలోని ప్రధాన కూడళ్ల వద్ద పట్టణ పోలీసులు శుక్రవారం వాహన తనిఖీలను విస్తృతంగా నిర్వహించారు. మైనర్ డ్రైవింగ్‌లపై దృష్టి పెట్టారు. ఈ సందర్భంగా పది మంది మైనర్లు వాహనాలు నడుపుతుండగా వారిని అదుపులోకి తీసుకున్నారు. వారిని పట్టణ పోలీస్‌స్టేషన్‌కు తరలించి వారి తల్లిదండ్రుల సమక్షంలో ఎస్‌హెచ్‌వో శ్రీధర్‌కుమార్ కౌన్సెలింగ్ ఇచ్చారు. 18 ఏళ్లు నిండి లైసెన్సులు పొందినవారు మాత్రమే డ్రైవింగ్ చేయాలన్నారు. మరోసారి మైనర్‌లు డ్రైవింగ్ చేస్తూ పట్టుబడితే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు.

బెదిరించి దోచుకున్న ఇద్దరి పట్టివేత

- ఆటోడ్రైవర్, హమాలీ అరెస్టు
- బంగారు చైన్, సెల్, ఆటో స్వాధీనం



నిందితుల అరెస్టును చూపుతున్న రూరల్ సీఐ బుచ్చయ్య

నిజామాబాద్ క్రైం(నిజామాబాద్ అర్బన్): ప్రయాణికుడిని బెదిరించి దోచుకున్న ఆటోడ్రైవర్‌తోపాటు ఓ హమాలీని అరెస్టు చేసినట్లు శుక్రవారం రూరల్ సీఐ బుచ్చయ్య తెలిపారు. శుక్రవారం నాగారంలోని రూరల్ సర్కిల్ కార్యాలయంలో సీఐ బుచ్చయ్య విలేకరులకు వెల్లడించారు. ఆర్మూర్‌కు చెందిన బొడ్డు రాహుల్ ఈనెల 4న హైదరాబాద్ నుంచి నిజామాబాద్‌కు రైలులో రాత్రి 10.30 గంటలకు వచ్చాడు. ఆర్మూర్‌కు వెళ్లేందుకు స్టేషన్ బయటకు వచ్చాడు. నగరంలోని నాందేవ్‌వాడకు చెందిన టీఎస్ 16యూఏ 3098 నంబరు గల ఆటోడ్రైవర్ సాల్వే అజయ్, అతడి స్నేహితుడు నాందేడ్ జిల్లా నయాగాంవ్‌కు చెందిన నర్బాగే సంజీవ్ రైల్వేస్టేషన్‌కు వచ్చారు. ఆటో ఆర్మూర్‌కు వెళ్తున్నట్లు చెప్పడంతో రాహుల్ ఆటో ఎక్కాడు. అతడు ఒక్కడే ఉండడంతో అతడి మెడలో ఉన్న తులం బంగారు చైన్, చేతిలో ఖరీదైన సోని సెల్‌ను దోపిడీ చేసేందుకు నిర్ణయించుకున్నారు. నిజామాబాద్–ఆర్మూర్ ప్రధాన రహదారిపై ఎప్పుడూ వాహనాలు తిరుగుతుండడంతో ప్రయాణికుడిని దోచుకునే వీలు కాలేదు. గుత్ప గ్రామం వైపు ఎవరు రారని ఆటోను అటువైపు మళ్లించారు. ప్రధాన రహదారికి కొద్ది దూరం వెళ్లాక రాహుల్‌ను కిందకు దింపి బెదిరించి పైన పేర్కొన్న వస్తువులను, రూ.1200 నగదును దోచుకుని పరారయ్యారు. రాహుల్ అక్కడి నుంచి ఏదో విధంగా ఆర్మూర్‌కు వెళ్లాడు. మరుసటి రోజు 5న మాక్లూర్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. దీంతో ఐడీపార్టీ పోలీసులు రంగంలోకి దిగారు. దుండుగుల కోసం రైల్వేస్టేషన్ వద్ద నిఘా పెట్టారు. గురువారం వారిద్దరు కనిపించటంతో వారిని పోలీసులు అరెస్టు చేశారు. దోపిడీ చేసినవాటిని స్వాధీనం చేసుకుని, ఆటోను సీజ్ చేసినట్లు రూరల్ సీఐ తెలిపారు. శుక్రవారం కేసు నమోదు చేసి కోర్టులో ప్రవేశపెట్టగా వారికి రిమాండ్ విధించినట్లు సీఐ తెలిపారు. ఆటోడ్రైవర్ల విషయంలో జాగ్రత్తగా ఉండాలన్నారు.

కరెంట్ షాక్‌తో మహిళా రైతు మృతి

సదాశివనగర్(ఎల్లారెడ్డి): మండలంలోని ధర్మారావ్‌పేట్ గ్రామ శివారులో గల వ్యవసాయ పొలం వద్ద శుక్రవారం కరెంట్ షాక్‌తో ఓ మహిళ రైతు మృతి చెందింది. గ్రామస్తుల వివరాల ప్రకారం ధర్మారావ్‌పేట్‌కు చెందిన కందడి లక్ష్మి(45) అనే మహిళ రైతు సాయంత్రం వ్యవసాయ పనులు ముగించుకొని ఇంటికి తిరిగి వచ్చే ప్రయత్నంలో వారి పొలంలోకి అడవి పందులు రాకుండా వైర్లకు విద్యుత్ కంచె ఏర్పాటు చేశారు. ఆ వైర్ కాలికి తగలడంతో కరంట్ షాక్‌కు గురైంది. దీంతో అక్కడికక్కడే మృతి చెందింది. మృతురాలికి భర్త గంగారెడ్డి, కుమార్తె, కుమారుడు చంద్రారెడ్డి ఉన్నారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

సంగెంలో యువకుడి ఆత్మహత్య

బీర్కూర్: నస్రుల్లాబాద్ మండలంలోని సంగెం గ్రామానికి చెందిన బదావత్ రవి(30) అనే యువకుడు క్రిమి సంహారక మందు సేవించి ఆత్మహత్య చేసుకున్నాడు. గ్రామస్తులు తెలిపిన ప్రకారం బదావత్ రవికి కొంత కాలంగా అనారోగ్యంతో పాటు మతిస్థిమితం లేదని దీంతో జీవితంపై విరక్తి చెంది గురువారం సాయంత్రం పురుగుల మందు తాగాడన్నారు. చికిత్స నిమిత్తం రవిని బాన్సువాడ ఏరియా ఆస్పత్రికి తరలించారు. అక్కడి నుంచి మెరుగైన వైద్యం కోసం నిజామాబాద్ తరలించగా అక్కడ చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందాడు. మృతుడికి ఇద్దరు భార్యలు, ఇద్దరు పిల్లలు ఉన్నారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు నస్రుల్లాబాద్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

మైనర్‌ని మోసం చేసిన యువకుడి అరెస్ట్



మాచారెడ్డి: అభం, శుభం తెలియని ఓ బాలికను పెళ్లి చేసుకుంటానని మోసం చేసిన ఓ యువకుడిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు కామారెడ్డి రూరల్ ఇన్‌చార్జి సీఐ కోటేశ్వర్‌రావు తెలిపారు. ఆయన మాచారెడ్డి పోలీస్‌తాణాలో విలేకరులతో వివరాలు వెల్లడించారు. రాజన్న, సిరిసిల్లా జిల్లా గంభీరావుపేట మండలం సముద్ర లింగాపూర్‌కు చెందిన బానోత్ రాజు అనే యువకుడు మండలంలోని ఘన్‌పూర్(ఎం) తండాకు చెందిన ఓ బాలికను పెళ్లి చేసుకుంటానని మోసగించాడు. బాలిక తల్లిదండ్రులు ఫిర్యాదు చేయగా సదరు యువకుడిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు సీఐ తెలిపారు. ఎస్ఐ నరేష్, పోలీసు సిబ్బంది ఉన్నారు.

ఆగని ట్రాన్స్‌ఫార్మర్ చోరీలు

ఇందల్‌వాయి(నిజామాబాద్ రూరల్): మండలంలో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లను దుండగులు రోజు ఏదో ఒక చోట చోరీలకు పాల్పడుతున్నారు. బుధవారం సిర్నాపల్లిలో ట్రన్స్‌ఫార్మర్ నుంచి విలువైన కాపర్ కాయిల్స్, ఆయిల్‌ను ఎత్తుకెల్లిన దుండగులు గురువారం రాత్రి ఇందల్వాయి గ్రామంలో అదే తరహాలో ట్రాన్స్‌ఫార్మర్ నుంచి కాయిల్స్‌ను ఎత్తుకెల్లినట్లు ఎస్ఐ రాజశేఖర్ తెలిపారు. వరుస చోరీల నేపథ్యంలో పోలీసులు ఈ విషయాన్ని సీరియస్‌గా తీసుకుని గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. శుక్రవారం ఎస్ఐ గన్నారం, తిర్మన్‌పల్లి, చంద్రయాన్‌పల్లిల్లో రైతులకు ట్రన్స్‌ఫార్మర్‌లు చోరీ కాకుండా పలు సూచనలు చేశారు.

రేషన్ బియ్యం పట్టివేత

సిరికొండ(నిజామాబాద్ రూరల్): మండల కేంద్రం నుంచి కొండూర్ మధ్యలో అక్రమంగా రేషన్ బియ్యాన్ని తరలిస్తున్న ఆటోను గురువారం రాత్రి పట్టుకున్నట్లు ఎన్‌ఫోర్స్‌మెంట్ డీటీ వసంత్‌రావు శుక్రవారం తెలిపారు. మండల కేంద్రంలోని తహసీల్ కార్యాలయంలో ఆయన వివరాలను శుక్రవారం వెల్లడించారు. సిరికొండకు చెందిన ఫారూఖ్ ఆటోలో రేషన్ బియ్యాన్ని అక్రమంగా తరలిస్తున్నాడనే సమాచారం మేరకు కాపుకాసి పట్టుకున్నట్లు తెలిపారు. 10.35 క్వింటాళ్ల బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నామన్నారు. నిందితుడిపై కేసు నమోదు చేసినట్లు డీటీ తెలిపారు. డీటీలు ఆనంద్, శంకర్, ఆర్ఐ రవి, మోహీస్, శ్రీనివాస్ ఉన్నారు.

చేప పిల్లలు వేసినవారిపై చర్యలు తీసుకోవాలి

కామారెడ్డి అర్బన్: గాంధారి మండలం పోతంగల్ కలాన్ మత్స్య పారిశ్రామిక సహకార సంఘం పరిధిలోని చెరువుల్లో ముదిరాజ్‌లు అనధికారికంగా చేప పిల్లలను వేస్తున్నారని వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ శుక్రవారం జిల్లా మత్స్యశాఖ అధికారిణి పూర్ణిమకు సంఘం సభ్యులు వినతిపత్రం అందజేశారు. చెరువుల్లో ప్రైవేట్ ఫారాల నుంచి ఏకట్ల, రావూ, మేరిగ్ చేప పిల్లల విత్తనాలు కొనుగోలు చేసి పోసుకోగా ఈనెల 16న సంఘంలో సభ్యత్వం లేని ముదిరాజ్‌లు చేప పిల్లల విత్తనాలను వదిలినట్లు పేర్కొన్నారు. సంఘం అధ్యక్షుడు ప్రశాంత్, కార్యదర్శి హరీష్, సభ్యులు పోచయ్య, సంగయ్య, మోహన్, సాయిలు, లక్ష్మీనారాయణ, గురుప్రసాద్, యాదగిరి, బాలయ్య, ఎల్లయ్య, శంకర్, కాశీరాం, సాయిరాం, సుధాకర్, రమేశ్ పాల్గొన్నారు.

వాతావరణం

రానున్న 24 గంటల్లో మహారాష్ట్ర, తెలంగాణ, పశ్చిమ తీరప్రాంతాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. కర్ణాటక, ఒడిశా ఛతీస్‌గఢ్, కేరళ, మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాల్లో చిరుజల్లుల నుంచి ఓ మోస్తరు వర్షాలు కురవోచ్చు. గుజరాత్, రాజస్తాన్, పంజాబ్, హరియాణాల్లో పొడి వాతావరణం ఉంటుంది.

నిజామాబాద్ వాతావరణం

గరిష్టం కనిష్టం
28.0°/24.8°

జాతీయం

నగరం	గరిష్ట	కనిష్ట
ఢిల్లీ	37.8	29.0
కోల్‌కతా	31.8	29.0
బెంగళూరు	28.9	20.4
ముంబై	31.5	26.0
చెన్నై	34.1	22.2

పట్టణ వాతావరణం

పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట	పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట
చిత్తూరు	34.2/24.5	తాడేపల్లిగూడెం	29.4/24.7
తిరుపతి	34.2/24.5	విశాఖపట్నం	28.6/25.8
కడప	33.3/24.5	ఖమ్మం	28.1/19.6
నెల్లూరు	33.2/26.6	కాకినాడ	28.0/26.0
అనంతపురం	32.3/25.1	గుంటూరు	28.0/24.8
నల్లగొండ	31.2/25.6	మెదక్	27.8/21.8
ఒంగోలు	31.1/25.8	విజయవాడ	27.7/25.4
కర్నూలు	30.9/25.9	వరంగల్	27.6/24.5
మహబూబ్‌నగర్	29.7/24.5	ఆదిలాబాద్	27.0/22.6
శ్రీకాకుళం	29.5/25.5	కరీంనగర్	26.6/24.4
విజయనగరం	29.5/25.5	నిజామాబాద్	26.3/24.4
ఏలూరు	29.4/24.7	హైదరాబాద్	26.1/23.9
రాజమండ్రి	29.4/24.7	రంగారెడ్డి	26.1/23.9

బుల్లితెర

www.sakshi.com

సాక్షి SAKSHI TV


ఉ. 07.00 గంటల నుండి ప్రతి గంటకు సాక్షి న్యూస్ బులెటిన్

ఉ.06.30 నిరీక్షణ
ఉ.07.00 న్యూస్ 360
ఉ.07.30 కేఎస్‌ఆర్ లైవ్ షో
ఉ.09.00 రీజనల్ న్యూస్
ఉ.09.30 మ్యాగజీన్ స్టోరీ
ఉ.10.00 సాక్షి న్యూస్
ఉ.10.30 ఈట్ అవుట్
ఉ.11.30 పొలిటికల్ కారిడార్
మ.02.30 డాక్టర్స్ టైమ్
సా.04.30 మార్గం
సా.05.00 స్పీడ్ న్యూస్
సా.05.30 ఉర్దూ న్యూస్
రా.07.30 సరదాగా కాసేపు
రా.08.30 బతుకు చిత్రం
రా.09.00 న్యూస్ 360
రా.09.30 జ్యూక్ బాక్స్
రా.10.30 మూవీ మ్యాటర్స్


టీవీలో ఈరోజు సినిమాలు




జెమిని మూవీస్
ఉ.09.30 రాముడు భీముడు
మ.12.00 హరే రామ్
మ.03.00 సుబ్బు
సా.06.00 మురారి
రా.09.00 నేరస్థుడు



మూవీస్ నౌ
ఉ.07.00 అండర్ సీజ్ 2
ఉ.10.55 అండర్‌డాగ్
మ.02.45 మోడరన్ టైమ్స్
సా.04.30 ఫస్ట్ బ్లడ్
రా.09.00 శాన్ ఆండ్రియాస్



హెచ్‌బీవో
ఉ.06.00 టార్క్
మ.01.28 10,000 బి.సి.
మ.03.27 ఆర్మర్ ఆఫ్ గాడ్
రా.07.12 ద టక్సెడో
రా.09.00 ద అకౌంటెంట్



స్టార్ మూవీస్
ఉ.07.37 మెన్ ఇన్ బ్లాక్ 2
మ.12.18 ద అవెంజర్స్
మ.03.09 ఐరన్ మ్యాన్ 3
సా.05.51 కెప్టెన్ అమెరికా
రా.09.00 అవతార్



మా మూవీస్
ఉ.07.00 జ్యోతిలక్ష్మి
ఉ.09.00 ఆవారా
మ.12.00 ఎదురులేని మనిషి
మ.03.00 తూనీగ తూనీగ
సా.05.00 రఘువరన్ బీటెక్



జీ సినిమా
ఉ.08.03 ఘాతక్: ద డెస్ట్రాయర్
ఉ.09.55 యోధ నం.1
ఉ.10.59 చోరీ చోరీ చుప్‌కే చుప్‌కే
మ.02.30 మర్ద్
రా.11.30 డేరింగ్‌బాజ్ 2

రైలు రాకపోకల వివరాలు



నిజామాబాద్ - కరీంనగర్ వేళలు

స్టేషన్		చేరు సమయం(గం)	స్టేషన్		చేరు సమయం(గం)
నిజామాబాద్ - కరీంనగర్			**కరీంనగర్ - నిజామాబాద్**		
మంగళ, గురు, శుక్ర, ఆది, సోమ			సోమ, బుధ, గురు, శని, ఆది		
నిజామాబాద్	ఉదయం	04.45	కరీంనగర్	మధ్యాహ్నం	14.35
మామిడిపల్లి		05.01	కొత్తపల్లి		14.50
ఆర్మూర్		05.15	గంగాధర		15.19
అంక్సాపూర్		05.23	పూడూరు		15.40
మోర్తాడ్		05.35	మల్యాల		16.00
మెట్‌పల్లి		06.03	లింగంపేట్ జగిత్యాల్		16.30
కోరుట్ల		06.16	మేడిపల్లి	సాయంత్రం	16.49
మేడిపల్లి		06.30	కోరుట్ల		17.10
లింగంపేట్ జగిత్యాల్		06.46	మెట్‌పల్లి		17.27
మల్యాల		06.57	మోర్తాడ్		18.10
పూడూరు		07.10	అంక్సాపూర్		18.25
గంగాధర		07.20	ఆర్మూర్		18.40
కొత్తపల్లి		07.30	మామిడిపల్లి		18.50
కరీంనగర్		07.50	నిజామాబాద్	రాత్రి	19.30

వైద్యశాలలు

	ఫోన్ నంబర్లు
జిల్లా కేంద్ర ప్రభుత్వ ఆస్పత్రి	231111
శశాంక్ ఆస్పత్రి	250513
ప్రగతి ఆస్పత్రి	221398
వాసవి ఆయుర్వేదిక్	9000686300
అమృతలక్ష్మి	9849453055
వైష్ణవి ఆస్పత్రి	9014509954
పీబీ కృష్ణమూర్తి భారతి క్లినిక్	221934
పాజిటివ్ హోమియోపతి	657721
ఆశీర్వాద్, సరస్వతీ నగర్	220322
హైటెక్ హోమియోకేర్	235419
మ్యాక్స్‌క్యూర్ నిహారిక ఆస్పత్రి	8008158181
పట్టణ ఆరోగ్య కేంద్రం, ఇంద్రాపూర్	9346645161
పట్టణ ఆరోగ్య కేంద్రం, దుబ్బ	9396445789
పట్టణ ఆరోగ్య కేంద్రం, వినాయక్‌నగర్	9396424462
పట్టణ ఆరోగ్య కేంద్రం, మాలపల్లి	9848282993

మెడికల్ షాపులు

అరుణ్ ఫార్మసీ, ఖలీల్‌వాడి	08462-255255
అపోలో ఫార్మసీ, ఖలీల్‌వాడి	08462-221011
హెటిరో ఫార్మసీ, నిజామాబాద్	9247009705
హెటిరో ఫార్మసీ, కామారెడ్డి	08462-223333
లక్ష్మి మెడికల్, బడాబజార్ నిజామాబాద్	08462-232827
అపోలో ఫార్మసీ, బడాబజార్, నిజామాబాద్	251178
మెట్రో, ఖలీల్‌వాడి, నిజామాబాద్	9297009705
అపోలో మెడికల్, ఖలీల్‌వాడి నిజామాబాద్	9177333848
మెడ్‌ప్లస్	236913
మమత మెడికల్స్, ఆర్మూర్	223595
శ్రీదేవి మెడికల్, ఆర్మూర్	225369

వేములవాడ సమాచారం



వేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామి వారి సన్నిధిలో శుక్రవారం భక్తుల రద్దీ కొనసాగింది. సాయింత్రం 6 గంటలకు అందిన సమాచారం మేరకు...

కాంప్లెక్స్ పేరు	ఖాళీల సంఖ్య	అద్దె రూ.
అమ్మవారి కాంప్లెక్స్	02	1,000
నందీశ్వర కాంప్లెక్స్ ఏసీ	31	750
నందీశ్వర సాధారణ	41	350
రాజేశ్వరపురం ఏసీ	04	750
రాజేశ్వరపురం సాధారాణ	02	350
లక్ష్మీగణపతి	34	250
పార్వతీపురం స్పెషల్	35	500
పార్వతీపురం సాధారణ	40	200
శివపురం	30	150
శంకరపురం	20	50

పులిహోరా, లడ్డూ ప్రసాదం, లడ్డూ భోగం అందుబాటులో ఉన్నాయి.

– వేములవాడ

'మార్పు' హెల్ప్‌లైన్ నంబర్లు

మార్పు కార్యక్రమంలో భాగంగా జిల్లాలో ఐదు హైరిస్క్ కేంద్రాలు ఏర్పాటు చేశారు. ఇక్కడ గర్భిణుల కోసం 24 గంటలు సేవలు అందుబాటులో ఉంటాయి.

ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి	8187028111
బోధన్ ఏరియా ఆస్పత్రి	8187028222
ఆర్మూర్ ఆస్పత్రి	8187028333
కామారెడ్డి ఆస్పత్రి	8187028444
బాన్సువాడ ఆస్పత్రి	8187028555

రక్తనిధి (బ్లడ్ బ్యాంకులు)

జిల్లా ఆస్పత్రి బ్లడ్ బ్యాంక్, నిజామాబాద్	08462-251251
రెడ్‌క్రాస్ సొసైటీ, నిజామాబాద్	08462-222002
ఎస్‌బీ వాలంటరీ బ్లడ్ బ్యాంక్, ఖలీల్‌వాడి	9490170727
రెడ్‌క్రాస్ సొసైటీ, కామారెడ్డి	08468-221096

తిరుమల సమాచారం

తిరుమలలో శుక్రవారం భక్తుల రద్దీ ఎక్కువగా ఉంది. దర్శనం కోసం భక్తులు వేచి ఉండే వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో 31 కంపార్టుమెంట్లు నిండాయి.

సాయింత్రం 6 గంటలకు అందిన సమాచారం :

గదుల వివరాలు:

ఉచిత గదులు – ఖాళీ లేవు
రూ.50 గదులు – ఖాళీ లేవు
రూ.100 గదులు – ఖాళీ లేవు
రూ.500 గదులు – ఖాళీ లేవు

సేవలు

సహస్రదీపాలంకరణ సేవ – ఖాళీ లేవు
వసంతోత్సవం – ఖాళీ లేవు
ఆర్జిత బ్రహ్మోత్సవం – ఖాళీ లేవు



బాసర ఆలయ సమాచారం

బాసర : అన్నదానం రోజు 12.30 గంటలకు ప్రారంభం

శ్రీసరస్వతీ అమ్మవారి ఆలయంలో నిత్యపూజలు..

దర్శన వేళలు

ఉదయం : 04.00 దేవాలయం తెరుచుట, 07.30 గం॥ వరకు శ్రీ అమ్మవారి అభిషేకం, అలంకరణ, హారతి, ప్రసాదాల వితరణ 07.30–12.30గం వరకు సర్వదర్శనం

మధ్యాహ్నం: 12గం॥–12,30 గ॥ వరకు నివేదన హారతి, 12.30 నుండి 2 వరకు ద్వారబంధనం, 2 గంటల నుంచి 6 గంటల వరకు సర్వదర్శన, ఇతర పూజలు


సాయంత్రం : 6.30నుంచి ప్రదోషపూజ, 10.30 గంటలకు మహా– హారతి తీర్థప్రసాదం, ద్వారబంధనం, ఇతర పూజలు

అమ్మవారి ఆలయంలో ముఖ్య పండుగలు

శ్రీవ్యాసపౌర్ణమి–దసరా నవరాత్రోత్సవాలు
శ్రీ వసంత పంచమి – మహాశివరాత్రి

ఫోన్ నంబర్లు ....

గదుల కొరకు	08752–255503
ఈవో కార్యాలయం	255550
కార్యనిర్వహణాధికారి	255903
రైల్వేస్టేషన్	255504
పోలీస్ స్టేషన్	255120
వైశ్యసత్రం	255521
బ్రాహ్మణ సత్రం	255522



భవిష్యం

మేషం: కొత్త విషయాలు తెలుసుకుంటారు. ప్రతిభ వెలుగులోకి వస్తుంది. ఉద్యోగలాభం. కార్యసిద్ధి. ఇంటాబయటా అనుకూలం. వ్యాపారాలలో లాభాలు. ఉద్యోగులకు నూతనోత్సాహం.

వృషభం: కొన్ని కార్యక్రమాలను వాయిదా వేస్తారు. ఆకస్మిక ప్రయాణాలు. కుటుంబ సమస్యలు. అనారోగ్యం. దైవదర్శనాలు. వృత్తి, వ్యాపారాలలో కొద్దిపాటి గందరగోళం.



మిథునం: చిన్ననాటి మిత్రుల కలయిక. విందువినోదాలు. కార్యసిద్ధి. పలుకుబడి కలిగిన వారితో పరిచయాలు. వ్యాపారాలు మరింత పుంజుకుంటాయి. ఉద్యోగులకు హోదాలు.

కర్కాటకం: పనుల్లో జాప్యం. ఆర్థిక లావాదేవీలలో నిరుత్సాహం. పుణ్యక్షేత్రాలు సందర్శిస్తారు. బంధువులతో మాటపట్టింపులు. వ్యాపార, ఉద్యోగాలలో ఒడిదుడుకులు.

సింహం: కొత్త వ్యక్తుల పరిచయం. శుభవార్తలు. ఆర్థికాభివృద్ధి. కుటుంబంలో శుభకార్యాలు. ఆకస్మిక ధనలాభం. వ్యాపారాలు లాభసాటిగా ఉంటాయి. ఉద్యోగులకు పదోన్నతి సూచనలు.

కన్య: ఉద్యోగ ప్రయత్నాలు అనుకూలిస్తాయి. ఆలయాలు సందర్శిస్తారు. సంఘంలో ఆదరణ. వ్యవహారాలలో పురోగతి. వ్యాపార, ఉద్యోగాలలో అనుకూల పరిస్థితి.

తుల: ఆదాయానికి మించిన ఖర్చులు. బంధువులతో విభేదాలు. శ్రమాధిక్యం. పనుల్లో అవాంతరాలు. ఆలయాలు సందర్శిస్తారు. వృత్తి, వ్యాపారాలు సామాన్యంగా ఉంటాయి.

వృశ్చికం: ప్రయాణాలు రద్దు. ఆర్థిక ఇబ్బందులు. అనారోగ్యం. కుటుంబసమస్యలు. ఇంటాబయటా ఒత్తిడులు. వ్యాపారాలు, ఉద్యోగాలలో నిరుత్సాహం.

ధనుస్సు: నూతన పరిచయాలు. సభలు, సమావేశాలలో పాల్గొంటారు. బాకీలు వసూలవుతాయి. దైవదర్శనాలు. విందు వినోదాలు. వ్యాపార, ఉద్యోగాలలో గందరగోళం తొలగుతుంది.

మకరం: సోదరులు,సోదరీలతో సఖ్యత. విందువినోదాలు. యత్నకార్యసిద్ధి. చిన్ననాటి మిత్రుల కలయిక. కార్యసిద్ధి. వ్యాపారాలు లాభిస్తాయి. ఉద్యోగులకు ఇంక్రిమెంట్లు.

కుంభం: పనుల్లో ఆటంకాలు. రాబడికి మించి ఖర్చులు. ఆకస్మిక ప్రయాణాలు. ఆలయాలు సందర్శిస్తారు. బంధువుల నుంచి ఒత్తిడులు. వ్యాపార, ఉద్యోగాలు మందగిస్తాయి.

మీనం: ఎంతగా కష్టపడ్డా ఆశించిన ఫలితం కనిపించదు. ఆస్తి వివాదాలు. ఆర్థిక లావాదేవీల్లో ఒడిదుడుకులు. సోదరులతో విభేదాలు. వ్యాపార, ఉద్యోగాలలో సమస్యలు.

– సింహంభట్ల సుబ్బారావు



మీజిల్స్, రూబెల్లాపై ప్రచారం హర్షణీయం






బెలూన్‌ను ఆవిష్కరిస్తున్న కలెక్టర్ సత్యనారాయణ, మాచారెడ్డి: పాల్వంచలో వ్యాక్సిన్ వేస్తున్న సిబ్బంది, దోమకొండలో ఏఎన్‌ఎంలు, భిక్కనూరు: బస్వాపూర్‌లో..

కామారెడ్డి అర్బన్: మీజిల్స్ రూబెల్లా వ్యాధి నిరోధక టీకా ప్రచారం కోసం కామారెడ్డి లయన్స్ క్లబ్, వివేకానంద క్లబ్ సంయుక్తంగా లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ 320డి ద్వారా కామారెడ్డి నిజాంసాగర్ రోడ్డులో బ్రిల్లియంట్ స్కూల్‌పై బెలూన్‌ను కలెక్టర్ డాక్టర్ సత్యనారాయణ శుక్రవారం ఆవిష్కరించారు. లయన్స్ క్లబ్ మీజిల్స్ రూబెల్లాపై పెద్ద ఎత్తున ప్రచారం చేయడం హర్షణీయమని కలెక్టర్ అన్నారు. జేసీ సత్తయ్య, డీఎంహెచ్‌వో డాక్టర్ మధుశ్రీ, లయన్స్ క్లబ్ అధ్యక్షుడు ప్రతిభారమేశ్, కార్యదర్శి నిమ్మదామోదర్‌రెడ్డి, కోశాధికారి గంగాధర్, వివేకానంద క్లబ్ అధ్యక్షుడు సంతోష్‌కుమార్, కార్యదర్శి రాజు, రీజినల్ చైర్మన్ మోతె సతీష్‌గౌడ్, జోన్ చైర్మన్ ప్రవీణ్, జిల్లా ప్రతినిధులు ఎం.రాజన్న, కే.శ్యామ్‌గోపాల్‌రావు, ఎం.శ్రీనివాస్, మహేశ్‌గుప్తా, సునీల్‌కుమార్, రమేశ్, రాంరెడ్డి, అశోక్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, చాట్ల రాజేశ్వర్, మచ్చ గంగాధర్, బ్రిల్లియంట్ పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

వ్యాక్సిన్‌పై తల్లిదండ్రులకు అవగాహన..

భిక్కనూరు: మండల కేంద్రంతో పాటు పెద్దమల్లారెడ్డి, మల్లుపల్లిల్లోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో, అంగన్‌వాడీ కేంద్రాల్లోని చిన్నారులకు, విద్యార్థులకు రూబెల్లా వ్యాక్సిన్ టీకాలను వైద్య సిబ్బంది శుక్రవారం వేశారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు వైద్య సిబ్బంది విద్యార్థులకు టీకాలు వేసి రూబెల్లా వ్యాక్సిన్‌తో మేలు గురించి తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. 2,043 మందికి వ్యాక్సిన్ వేసినట్లు ఎంపీహెచ్‌వో రమేశ్ తెలిపారు. వైద్యుడు సంజీవరావు, వైద్యురాలు రేణుక, ఉపాధ్యాయులు సిద్దరాంరెడ్డి, హెచ్‌ఎంలు, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

రెండు మండల కేంద్రాల్లో..

దోమకొండ: మండల కేంద్రంతో పాటు బీబీపేట మండలంలోని ఇస్సానగర్, ఉప్పర్‌పల్లి, మల్కాపూర్, రాంరెడ్డిపల్లి గ్రామాల్లో శుక్రవారం మీజిల్స్ రూబెల్లా టీకాలను వేశారు. గ్రామాల్లోని అంగన్‌వాడీ కేంద్రాలు, ప్రభుత్వ ప్రైవేట్ పాఠశాలల్లో టీకాలను వేశారు. టీకాలు వేయించుకోవాలని మండల వైద్యాధికారి ప్రవీన్‌కుమార్ సూచించారు. వ్యాక్సినేషన్ అధికారి నాగరాజు, గ్రామ సర్పంచ్‌లు శంకర్‌గౌడ్, రమణాగౌడ్, చెలికల శోభారాణి, సూపర్‌వైజర్‌లు మణిమాల, వైద్య సిబ్బంది ప్రవీన్‌కుమార్, ఏఎన్‌ఎంలు పాల్గొన్నారు.

వ్యాక్సిన్‌తో తట్టు వ్యాధి దూరం

మాచారెడ్డి: తల్లిదండ్రులు, చిన్నారులకు తప్పనిసరిగా ఎంఆర్ వ్యాక్సిన్ వేయించాలని దీంతో తట్టువ్యాధి నిర్మూలించబడుతుందని వైద్యాధికారి రాజుగౌడ్ సూచించారు. శుక్రవారం మండలంలోని పాల్వంచ, చుక్కాపూర్, యెల్పుగొండ, కొత్తపల్లె, లక్ష్మీరావులపల్లిల్లో వైద్య సిబ్బంది 9 నెలల నుంచి 15ఏళ్లలోపు చిన్నారులకు ఎంఆర్ వ్యాక్సిన్ వేశారు. 1610 మంది చిన్నారులకు 1450 మందికి వ్యాక్సిన్ వేసినట్లు వైద్యాధికారి వెల్లడించారు.

కామారెడ్డి అర్బన్: పట్టణంలోని ప్రభుత్వ ఏరియా ఆస్పత్రిలో మూన్నెళ్ల క్రితం పురుషులు, మహిళల కోసం వేర్వేరుగా మరుగుదొడ్లు, మూత్రశాలలు నిర్మించారు. అయితే వాటిని ప్రారంభించలేదు. ఆస్పత్రిలో రోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. త్వరగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నెంబర్ : 94942 60200

న్యూస్ బాక్స్

నేడు ఫొట్రో, వీడియోగ్రాఫర్లకు సన్మానం



మాట్లాడుతున్న సంఘం జిల్లా నాయకులు

కామారెడ్డి అర్బన్: ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా శనివారం పట్టణంలో బైక్ ర్యాలీ, సమావేశం, సీనియర్ ఫొటోగ్రాఫర్లకు సన్మానం చేయనున్నట్లు జిల్లా ఫొటో, వీడియోగ్రాఫర్ల సంఘం అధ్యక్షుడు గౌరిశెట్టి చంద్రశేఖర్ తెలిపారు. శుక్రవారం ఆయన ఓ సమావేశంలో ఆయన మాట్లాడారు. పట్టణంలో ఇదివరకెప్పుడు ఫొటోగ్రఫీ దినోత్సవం జరుపలేదని జిల్లా కేంద్రమైన పిదప తొలిసారిగా నిర్వహిస్తున్నామన్నారు. జిల్లాలోని ఆయా డివిజన్ కేంద్రాలు, మండలాల్లోనూ ఫొటోగ్రఫీ దినోత్సవం నిర్వహించాలని నిర్ణయించినట్లు చెప్పారు. అయ్యప్ప మండపంలో జరిగే సభకు కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొంటారన్నారు. సమావేశంలో జిల్లా కార్యదర్శి గంగాధర్, ఉపాధ్యక్షుడు రవికుమార్, సహాయ కార్యదర్శి కే.శ్రీనివాస్, కోశాధికారి డి.శ్రీనివాస్, కార్యనిర్వాహక కార్యదర్శి జి.రాజ్‌కుమార్, పీఆర్‌వో సంతోష్, కామారెడ్డి మండల అధ్యక్షుడు శ్రీనివాస్ పాల్గొన్నారు.

ప్రభుత్వ విప్ దిష్టిబొమ్మ దహనం



కామారెడ్డి క్రైం: విద్యార్థి సంఘాల నాయకులపై దాడి చేసిన టీఆర్‌ఎస్ నాయకులను అరెస్ట్ చేసినవారిని పోలీసులు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ విద్యార్థి నాయకులు శుక్రవారం ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్ దిష్టిబొమ్మను దహనం చేశారు. జిల్లా కేం ద్రంలోని డిగ్రీ కళాశాల ఆవరణలో ఆందోళన చేశారు. పీడీఎస్‌యూ ఉమ్మడి జిల్లాల అధ్యక్షుడు ఎల్‌ఎన్ ఆజాద్ మాట్లాడుతూ జేఏసీ, విద్యార్థి సంఘాల నాయకులపై దాడి చేసిన టీఆర్‌ఎస్ నాయకులను వెంటనే అరెస్ట్ చేయాలన్నారు. ప్రభుత్వం విద్యార్థి సంఘాల ఉద్యమాలను అణచివేసేందుకు కుట్రలు పన్నుతుందన్నారు. నాయకులు సురేష్, విఠల్, ప్రకాశ్‌నాయక్, మోహన్‌నాయక్, ప్రేంసింగ్, రమేశ్, మోహన్, ప్రేమ్ ఉన్నారు.

మరిన్ని జోన్ వార్తలు 12వ పేజీలో

ఎన్‌ఐవోఎస్ సమన్వయకర్తలకు పరీక్ష సామగ్రి పంపిణీ

దోమకొండ: మండలంలోని సాక్షర భారత్ గ్రామ కోఆర్డినేటర్‌లకు శుక్రవారం ఎన్‌ఐవోఏస్ పరీక్ష సామగ్రిని జిల్లా క్షేత్ర ఇన్‌చార్జి వెంకటస్వామి అందజేశారు. మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో వచ్చే ఆదివారం జరుగనున్న ఎన్‌ఐవోఏస్(జాతీయ సార్వత్రిక పాఠశాల విద్యాపరీక్ష)కు సంబంధించిన మెటీరియల్‌ను అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడారు. జిల్లాలోని అన్ని మండలాల్లో పరీక్షలు నిర్వహించనున్నామని తెలిపారు. నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా చేసేందుకు దీన్ని ప్రభుత్వం నిర్వహిస్తుందన్నారు. దీనికి ప్రతి గ్రామంలో సాక్షర భారత్ కేంద్రాల్లో చదువుకుంటున్న వారు రావాలని కోరారు. మండల పరిషత్ కార్యాలయం సూపరింటెండెంట్ యుగేందర్, జూనియర్ అసిస్టెంట్ నర్సింలు, గ్రామకోఆర్డినేటర్లు లత, శంకర్ ఉన్నారు.



సామగ్రిని అందిస్తున్న జిల్లా క్షేత్ర ఇన్‌చార్జి వెంకటస్వామి

మరుగుదొడ్లు నిర్మించుకోవాలి

మాచారెడ్డి: ప్రతి ఒక్కరూ మరుగుదొడ్లు నిర్మించుకోవాలని ఎంపీడీవో కొండా లక్ష్మణ్ సూచించారు. శుక్రవారం మండలంలోని ఫరీదుపేట, బండారామేశ్వర్‌పల్లిల్లో మరుగుదొడ్ల నిర్మాణ పనులను ప్రారంభించారు. ఆయన మాట్లాడుతు మరుగుదొడ్డి నిర్మించుకుని స్వచ్ఛ గ్రామాలుగా తీర్చిదిద్దుకోవాలన్నారు. విధిగా ఇంకుడు గుంతలు నిర్మించుకుని నీటిని వృథాను అరికట్టాలన్నారు. రెండు గ్రామాల్లోని అంగన్‌వాడీ, ప్రాథమిక పాఠశాలలను ఆయన పరిశీలించారు. మధ్యాహ్న భోజన ఏజెన్సీ నిర్వాహకులు, పిల్లలకు మంచి భోజనం పెట్టాలన్నారు.

బస్సులు నడపాలని విద్యార్థుల ఆందోళన

దోమకొండ: బీబీపేట మండలంలోని జనగామ గ్రామంలో శుక్రవారం బస్సుల కోసం విద్యార్థులు ఆందోళనకు దిగారు. కొంతకాలంగా కామారెడ్డి నుంచి ఉదయం, సాయంత్రం వేళల్లో ప్రత్యేకంగా జనగామ వరకు ఆర్టీసీ బస్సు నడిచింది. అయితే వారం నుంచి దానిని రద్దు చేశారని విద్యార్థులు తెలిపారు. దీంతో బీబీపేట నుంచి కామారెడ్డి వెళ్లే బస్సులు జనగామలో ఆపకుండా వెళ్లిపోతున్నారన్నారు. ఉదయం పాఠశాలలు, కళాశాలలకు వెళ్లడానికి వీలుగా ఉన్న బస్సును నిలిపివేశారు. తమ గ్రామం నుంచి కామారెడ్డి వైపు వేళ్లే బస్సుల్లో నిండుగా విద్యార్థులు, ప్రయాణికులు ఉన్నారని పేర్కొంటూ బస్సులు ఆపకుండా వెళ్తున్నాయని ఆవేదన వ్యక్తంచేశారు. దీంతో కళాశాల కమిటీ డైరెక్టర్ మట్ట శ్రీనివాస్ వెంటనే ఆర్టీసీ డీఎంతో ఫోన్‌లో మాట్లాడారు. తిరిగి జనగామకు ఆర్టీసీ బస్సును నడిచేలా చూస్తానని డీఎం హామీ ఇచ్చారన్నారు. దీంతో విద్యార్థులు ఆందోళన విరమించారు.

నర్సింహుడికి పంచామృత అభిషేకం



మాచారెడ్డి: మండలంలోని చుక్కాపూర్ లక్ష్మీనర్సింహ స్వామికి శ్రావణమాస చివరి శుక్రవారం సందర్భంగా పంచామృత అభిషేకం చేశారు. ఈ సందర్భంగా స్వామివారికి ముందుగా పాలాభిషేకం అనంతరం పంచామృత అభిషేకంతో పూజలు చేశారు. అనంతరం సత్యనారాయణ వ్రతాలు, వాహనపూజలు, ఓడిబియ్యం, మొదలగు శుభకార్యాలను నిర్వహించారు. ఆలయ ఈవో ప్రభు, అర్చకులు శ్రీనివాసచార్యులు, నర్సింహాచార్యులు, పరందామచార్యులు, సంజీవచార్యులు, సిబ్బంది సంతోష్, లక్ష్మణ్ ఉన్నారు.

లోకల్ వాయిస్

పథకాలు అమలు చేయాలి



కామారెడ్డి అర్బన్: ఫొటో వీడియోగ్రాఫర్ల కోసం ప్రభుత్వం ఎలాంటి సంక్షేమ కార్యక్రమాలు అమలు చేయడం లేదు. జిల్లాలో దాదాపు వెయ్యి మంది ఫొటో, వీడియోగ్రాఫర్లు ఉన్నారు. వీరి సంక్షేమం కోసం పథకాలు అమలు చేయాలని ప్రభుత్వానికి విన్నవించాం. పోలీస్‌శాఖ ద్వారా గుర్తింపు కార్డులు ఇవ్వాలని ఎస్పికి విజ్ఞప్తి చేశాం. ఫొటో, వీడియోగ్రాఫర్లను వృత్తిదారుల జాబితాలో చేర్చాలి.

– గౌరిశెట్టి చంద్రశేఖర్, కామారెడ్డి.

శనివారం । ఆగస్టు । 19 । 2017 సాక్షి

నేడు ఇందూరుకు కేంద్ర మంత్రి దత్తాత్రేయ రాక

ఇందూరు(నిజామాబాద్ అర్బన్): కేంద్ర కార్మిక శాఖ మంత్రి బండారు దత్తాత్రేయ శనివారం నిజామాబాద్ జిల్లాకు రానున్నారు. ఉదయం 10:30 గంటలకు జిల్లాకు చేరుకుని పార్టీ కార్యక్రమాల్లో పాల్గొంటారు. మధ్యాహ్నం 3 గంటలకు కలెక్టర్ కార్యాలయంలోని ప్రగతిభవన్‌లో అధికారులతో పథకాలపై సమీక్షిస్తారు. అనంతరం విలేకరులతో మాట్లాడతారని అధికారులు తెలిపారు.

బాల కార్మికుడి విముక్తి

వర్ని (బాన్సువాడ): లక్ష్మాపూర్ పంచాయతీ పరిధిలోని కారేగాంలో తండాలో శుక్రవారం వెంకటేశ్(13) అనే బాలకార్మికుడిని గుర్తించామని సీఆర్పీ సాయిలు తెలిపారు. అతడి తల్లిదండ్రులకు కౌన్సెలింగ్ ఇచ్చి విద్య ఆవశ్యకతను వివరించామన్నారు. దీంతో బాలుడిని బడిలో చేర్పించడానికి అంగీకరించారన్నారు. వెంకటేశ్‌ను గ్రామంలోని పాఠశాలలో చేర్పించామని తెలిపారు.

'24లోగా ధ్రువీకరణ పత్రాలు అందించాలి'

కామారెడ్డి అర్బన్(కామారెడ్డి) : డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీలో డిగ్రీ మొదటి సంవత్సరంలో ప్రవేశాల కోసం 24వ తేదీలోగా సర్టిఫికెట్లను అందించాలని వర్సిటీ కామారెడ్డి అధ్యాయన కేంద్రం సమన్వయకర్త కరుణాకర్‌రావు ఒక ప్రకటనలో తెలిపారు. ఇంటర్మీడియట్, ఐటీఐ, డీఈడీ, డిప్లొమా చదువుతున్న వారు, అంబేద్కర్ యూనివర్సిటీ ప్రవేశపరీక్ష వ్రాసిన వారు అర్హులని పేర్కొన్నారు. డిగ్రీ రెండో, మూడో సంవత్సరం ప్రవేశ రుసుము చెల్లించడానికి కూడా ఈనెల 24 చివరి తేదీ అని తెలిపారు.

తెలుగు అధ్యయన శాఖ అధిపతిగా త్రివేణి

- నియామక ఉత్తర్వులు అందించిన వీసీ
- అందరికీ సమన్యాయం చేస్తామని హామీ



త్రివేణికి నియామక ఉత్తర్వును అందిస్తున్న వీసీ

తెయూ(డిచ్‌పల్లి): తెలుగు అధ్యయన శాఖ అధిపతిగా అసిస్టెంట్ ప్రొఫెసర్ త్రివేణిని నియమించారు. ఆమె శుక్రవారం వీసీ సాంబయ్యనుంచి ఉత్తర్వులు అందుకున్నారు. ప్రొఫెసర్, అసోసియేట్ ప్రొఫెసర్లు ఉన్న విభాగాల్లో చాలా కాలంగా అసిస్టెంట్ ప్రొఫెసర్లకు హెడ్, బీవోఎస్ బాధ్యతలు అప్పగించాలన్న డిమాండ్ ఉంది. ఈ డిమాండ్ ప్రస్తుతం నెరవేరింది. అధ్యాపకులందరూ సమానమే.. రొటేషన్ పద్ధతిలో సీనియారిటీ ప్రకారం అకడమిక్ పదవుల్లో అందరికీ అవకాశం కల్పిస్తామని వీసీ సాంబయ్య తెలిపారు. అధ్యాపకుల ర్యాంక్ ఏదైనా సమ న్యాయం, సీనియారిటీ ప్రాతిపదికగా తాను నిర్ణయాలు తీసుకుంటానన్నారు. యూనివర్సిటీ స్థాపించిన పదేళ్లలో ఒక్క పీహెచ్‌డీ కూడా అవార్డు కాకపోవడం దురదృష్టకరమన్నారు. పరిశోధనలో నాణ్యత ప్రమాణాలు పెంచాలని సూచించారు. అఫిలియేషన్ కళాశాలల గవర్నింగ్ బాడీలలో కూడా అసిస్టెంట్ ప్రొఫెసర్లను నియమిస్తామన్నారు. యూనివర్సిటీ ప్రక్షాళనలో భాగంగా కఠినంగా వ్యవహరిస్తానని, ప్రస్తుత ఉత్తర్వులను పరిశీలించి నిర్ణయాలు తీసుకుంటానని పేర్కొన్నారు. సమయ పాలన, నాణ్యత, అంకితభావం అంశాలలో రాజీ ఉండదన్నారు. కార్యక్రమంలో వీసీ సాంబయ్య, రిజిస్ట్రార్ విద్యావర్ధినిలను అసిస్టెంట్ ప్రొఫెసర్లు సన్మానించారు. ఇది తెయూ చరిత్రలో నిలిచిపోయే రోజన్నారు. కార్యక్రమంలో అధ్యాపకులు జమీల్, త్రివేణి, రాజారాం, జాన్సన్ రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

డీన్ సీడీసీగా ప్రొఫెసర్ నసీం

ఆంగ్ల విభాగం బీవోఎస్‌గా రమణాచారి



నసీం



రమణాచారి



వర్సిటీ సమాచారం

తెయూ(డిచ్‌పల్లి) : తెలంగాణ యూనివర్సిటీ కాలేజ్ డెవలప్‌మెంట్ కౌన్సిల్ డీన్‌గా ప్రొఫెసర్ నసీం నియమితులయ్యారు. ఈ పదవిలో ఆమె రెండేళ్లు కొనసాగనున్నారు. కళాశాలల ప్రారంభం అనుమతులు, తనిఖీలు, కాలేజ్ డెవలప్‌మెంట్ కౌన్సిల్ విధులు నిర్వర్తిస్తారు.

వర్సిటీ ఆంగ్ల విభాగం బోర్డ్ ఆఫ్ స్టడీస్ చైర్మన్‌గా డాక్టర్ కేవీ రమణాచారి నియమితులయ్యారు. శుక్రవారం వర్సిటీ రిజిస్ట్రార్ విద్యావర్ధిని నుంచి నియామక ఉత్తర్వులు అందుకున్నారు. ఈ పదవిలో రమణాచారి రెండేళ్లు కొనసాగుతారు. తమకు బాధ్యతలు అప్పగించిన వీసీకి నసీం, రమణాచారి కృతజ్ఞతలు తెలిపారు.

అదనపు బాధ్యతలు

మోహన్‌రెడ్డికి ఎస్సీ కార్పొరేషన్ ఇన్‌చార్జి బాధ్యతలు

ఇందూరు(నిజామాబాద్ అర్బన్) : జిల్లా ఎస్సీ కార్పొరేషన్ ఈడీ బాధ్యతలను ఎస్సీ సంక్షేమ శాఖ డీడీ మోహన్ రెడ్డికి అప్పగించారు. ఈ మేరకు శుక్రవారం ఇన్‌చార్జి కలెక్టర్ రవీందర్ రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. రెండు రోజుల క్రితం వరకు ఎస్సీ కార్పొరేషన్‌కు రెగ్యులర్ అధికారిగా పని చేసిన రమేశ్ దీర్ఘ కాలిక సెలవులో వెళ్లిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో మోహన్‌రెడ్డికి పూర్తి అదనపు బాధ్యతలు అప్పగిస్తూ ఇన్‌చార్జి కలెక్టర్ రవీందర్‌రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు.

ఇన్‌చార్జి డీఆర్వోగా వినోద్‌కుమార్

ఇందూరు(నిజామాబాద్ అర్బన్) : నిజామాబాద్ ఆర్డీవో వినోద్ కుమార్‌కు జిల్లా రెవెన్యూ అధికారి (డీఆర్వో) ఇన్‌చార్జి బాధ్యతలను అప్పగించారు. ఈ మేరకు ఇన్‌చార్జి కలెక్టర్ రవీందర్ రెడ్డి శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. మొన్నటి వరకు ఇన్‌చార్జి డీఆర్వోగా ఉన్న ఎస్సీ కార్పొరేషన్ ఈడీ రమేశ్ దీర్ఘ కాలిక సెలవులో వెళ్లారు. ఈ నేపథ్యంలో నిజామాబాద్ ఆర్డీవో వినోద్ కుమార్‌కు ఇన్‌చార్జి డీఆర్వో బాధ్యతలు అప్పగించారు.

'గోవధను నియంత్రించాలి'



సబ్‌కలెక్టర్ సిక్తా పట్నాయక్‌కు వినతి పత్రం అందిస్తున గోసేవ సమితి ప్రతినిధులు

బోధన్: గోవధను, గోవుల అక్రమ రవాణాను నియంత్రించాలని గోసేవ, గోసంరక్షణ సమితి ప్రతినిధులు, బీజేపీ కౌన్సెలర్లు బోధన్ సబ్‌కలెక్టర్ సిక్తా పట్నాయక్‌ను కోరారు. ఈ విషయమై శుక్రవారం పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా నుంచి సబ్ కలెక్టర్ కార్యాలయం వరకు ర్యాలీ తీశారు. అనంతరం సబ్‌కలెక్టర్‌కు వినతిపత్రం ఇచ్చారు. వచ్చేనెలలో ఓ వర్గం వారి పండు గ ఉందని, ఈ సందర్భంగా గోవులను అక్రమ మార్గాల్లో తరలించకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో సమితి ప్రతినిధులు సురేశ్ ఇనానీ, ప్రదీప్ గుప్తా, బీజేపీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ రామరాజు, కౌన్సిలర్ ధర్మపురి, కోఆప్షన్ సభ్యుడు ప్రభాకర్ చారి, బజరంగ్‌దళ్ ప్రతినిధి హరికృష్ణ పాల్గొన్నారు.

గోవులను కాపాడాలి..

నిజామాబాద్‌కల్చరల్(నిజామాబాద్‌అర్బన్): గోవుల వధను అడ్డుకోవాలని గోసేవ –గోసంరక్షణ సమితి విభాగ్ ప్రముఖ్ మాశెట్టి రాజేశ్వర్ గుప్తా నిజామాబాద్ పోలీస్ కమిషనర్ కార్తికేయను కోరారు. శుక్రవారం సమితి ప్రతినిధులు పోలీస్ కమిషనర్‌ను కలిసి వినతిపత్రం ఇచ్చారు. గోసంతతిపై జరుగుతున్న చట్టవిరుద్ధ దాడులను అడ్డుకోవాలని, గోవులను కాపాడాలని కోరారు. కార్యక్రమంలో వీహెచ్‌పీ ప్రతినిధులు పిట్ల స్వామి, లక్ష్మణ్, నాని, చంద్రశేఖర్, శ్రీహరి, శంకర్, బీజేపీ నాయకులు స్వామియాదవ్, అంతిరెడ్డిదేవి, గౌతంరాజు, భారత్ స్వాభిమాన్ ట్రస్ట్ ప్రతినిధి మురళీధర్ ఆర్య, పతంజలి యోగా సమితి అధ్యక్షుడు రాజ్ ప్రకాశ్ ఆర్య తదితరులు పాల్గొన్నారు.

వినతులు

సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలి

- కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల డిమాండ్
- కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా



ర్యాలీగా కలెక్టరేట్‌కు వస్తున్న కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు

కామారెడ్డి క్రైం(కామారెడ్డి) : సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలన్న సుప్రీంకోర్టు తీర్పును ప్రభుత్వం గౌరవించాలని సర్వశిక్షా అభియాన్‌లో పనిచేస్తున్న కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు డిమాండ్ చేశారు. ఈ డిమాండ్‌తో శుక్రవారం కామారెడ్డి కొత్త బస్టాండ్‌నుంచి కలెక్టరేట్ వరకు ర్యాలీ తీశారు. కలెక్టరేట్ వద్ద ధర్నా చేశారు. ఈ సందర్భంగా కాంట్రాక్టు ఉద్యోగుల జేఏసీ అధ్యక్షుడు కే.దామోదర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ద్వారా ఉద్యోగులకు ఇచ్చే హెల్త్‌కార్డులు, పీఎఫ్ సౌకర్యాన్ని కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు కల్పించాలన్నారు. మహిళా ఉద్యోగులకు వేతనంతో కూడిన ఆరు నెలల ప్రసూతి సెలవులు ఇవ్వాలన్నారు. ధర్నాకు ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షుడు కొంగల వెంకటి, పీఆర్టీయూ జిల్లా అధ్యక్షుడు దామోదర్‌రెడ్డి సంఘీభావం తెలిపారు. అనంతరం ఉద్యోగులు కలెక్టర్ సత్యనారాయణ, డీఈవో మదన్‌మోహన్‌లను కలిసి వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో కాంట్రాక్ట్ ఉద్యోగుల జేఏసీ కార్యదర్శి ప్రకాశ్, మహిళా విభాగం అధ్యక్షురాలు శైలజ, ఎంఐఎస్ కోఆర్డినేటర్లు, కంప్యూటర్ ఆపరేటర్లు, సీఆర్పీలు, కేజీబీవీ సిబ్బంది పాల్గొన్నారు.

మరుగుదొడ్ల నిర్మాణం వేగవంతం చేయాలి

జిల్లా జాయింట్ కలెక్టర్ సత్తయ్య

దోమకొండ: మరుగుదొడ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ సత్తయ్య అన్నారు. మండల కేంద్రంతో పాటు బీబీపేట, తుజాల్‌పూర్ గ్రామాల్లో శుక్రవారం ఆయన పర్యటించారు. ఆయా గ్రామాల్లో నూతనంగా మరుగుదొడ్లు నిర్మించుకుంటున్న లబ్ధిదారులకు ఆయన రూ. 6 వేల చొప్పున నగదును అందజేశారు. త్వరగా నిర్మాణాలను పూర్తి చేయాలని వారికి సూచించారు. దోమకొండ ఉమ్మడి మండలంలో మొత్తం 17 గ్రామ పంచాయతీలకు గాను 13 పంచాయతీల్లో వందశాతం నిర్మాణాలు పూర్తయినట్లు వివరించారు. మిగతా నాలుగు గ్రామాలైన దోమకొండ, బీబీపేట, అంబారిపేట, తుజాల్‌పూర్ గ్రామాల్లో సెప్టెంబర్ 5వ తేదీ వరకు నిర్మాణాలు పూర్తి చేయాలని ఆయన కోరారు. జిల్లాలోని 22 మండలాల్లో వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణం వేగంగా సాగుతుందన్నారు. ప్రభుత్వ అందిస్తున్న అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రతి ఇంటికి మరుగుదొడ్డి నిర్మించుకోవాలన్నారు. మహిళల ఆత్మగౌరవాన్ని కాపాడాలని ఆయన సూచించారు. గ్రామాల్లో మహిళా సంఘాల ప్రతినిధులు, ప్రజాప్రతినిధులు వంద శాతం నిర్మాణాలు జరిగేలా చూడాలన్నారు. మూడు గ్రామాల్లో శుక్రవారం ఒక్కరోజే దాదాపు 300 మరుగుదొడ్ల నిర్మాణం ప్రారంభమైందని వివరించారు. సెప్టెంబర్ 5వ తేదీలోపు ఓడీఎఫ్ మండలంగా దోమకొండ ఉండాలన్నారు. ఆయన వెంట జిల్లా పంచాయతీ అధికారి రాములు, డీఆర్‌డీవో చంద్రమోహన్‌రెడ్డి, ఎంపీడీవో శ్రీనివాస్‌గౌడ్, తహసీల్దార్లు సాయిభుజంగ్‌రావే, బాబా షరీపుద్దీన్, గ్రామ సర్పంచ్‌లు దీకొండ శారద, గాడి లింగం, చెల్లాపురం వెంకట్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.


దోమకొండలో లబ్ధిదారులతో మాట్లాడుతున్న కామారెడ్డి జేసీ సత్తయ్య

బీసీ కమిషన్ చైర్మన్‌ను కలిసిన ఓడ్ కులస్తులు


బీసీ కమిషన్ చైర్మన్‌కు వినతిపత్రం అందజేస్తున్న ఓడ్ కులస్తులు

నవీపేట(బోధన్): తెలంగాణ రాష్ట్ర బీసీ కమిషన్ చైర్మన్ బీఎన్ రాములును ఓడ్ కులస్తులు శుక్రవారం హైదరాబాద్‌లో కలిసి తమ సమస్యలను వివరించారు. స్వాతంత్ర్యానికి పూర్వం నుంచి సంచార జీవితం గడుపుతున్న ఓడ్ కులస్తులకు నేటి వరకు గుర్తింపు లేదని ఆవేదన వ్యక్తం చేశారు. తమకుంటూ ప్రత్యేక గుర్తింపు లేకపోవడంతో దుర్భర జీవితం గడుపుతున్నామని పేర్కొన్నారు. తమకు గుర్తింపు ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో ఓడ్ కుల సంఘం రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు పవార్ కైలాస్, శరత్ జాదవ్ తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల సంక్షేమం కోసం ప్రభుత్వం కృషి

నిజామాబాద్ రూరల్: రాష్ట్రంలో ఉన్న కార్మిక వర్గాల సంక్షేమం కోసం ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని టీఆర్ఎస్ కార్మిక విభాగం రాష్ట్ర అధ్యక్షుడు రాంబాబు అన్నారు. మండలంలోని సుజిత్ స్టార్చ్ పరిశ్రమను టీఆర్ఎస్ కార్మిక విభాగం బృందం శుక్రవారం సందర్శించారు. అనంతరం కార్మికుల సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు యాజమాన్యంతో సంప్రదించి కార్మికులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను యాజమాన్య దృష్టికి తీసుకొచ్చారు. ఆయన వెంట టీఆర్ఎస్ కార్మిక విభాగం జిల్లా అధ్యక్షురాలు విజయ తదితరులున్నారు.

రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి


సభ్యత్వ నమోదును ప్రారంభిస్తున్న నాగర్తి చంద్రారెడ్డి

భిక్కనూరు(కామారెడ్డి): రెడ్డిల సంక్షేమం కోసం ప్రభుత్వం ప్రత్యేక కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయాలని రెడ్డి ఐక్య వేదిక జిల్లా కన్వీనర్ నాగర్తి చంద్రారెడ్డి డిమాండ్ చేశారు. శుక్రవారం భిక్కనూరు మండలం అంతంపల్లిలో రెడ్డి ఐక్య వేదిక సభ్యత్వ నమోదును ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా చంద్రారెడ్డి మాట్లాడుతూ రెడ్డిలలో 90 శాతం మంది వ్యవసాయం చేస్తూ జీవిస్తున్నారని, అందులో 70 శాతం నిరుపేదలుగా ఉన్నారన్నారు. అగ్రవర్ణాల జాబితాలో రెడ్డి కులం ఉండడం వల్ల నిరుపేదలైన రెడ్డిలకు రిజర్వేషన్లు అందడం లేదన్నారు. రెడ్డి కులస్తుల్లో చాలామంది విద్యార్థులు ప్రతిభావంతులైనప్పటికీ రిజర్వేషన్ల వల్ల వారికి విద్య, ఉద్యోగాల రంగాల్లో అవకాశాలు రాక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నిరుద్యోగులైన రెడ్డి కులస్తులకు రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. 50 సంవత్సరాలు నిండిన రైతులకు జీవనభృతి ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో రెడ్డి ఐక్య వేదిక జిల్లా నాయకులు కుంట చిన్నమల్లారెడ్డి, అంతంపల్లి అధ్యక్షుడు బాల్‌రెడ్డి, ప్రతినిధులు చిట్టెడి భగవంత్‌రెడ్డి, ధర్మారెడ్డి, రాజిరెడ్డి, గంగారెడ్డి, సురేందర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, సంజీవరెడ్డి, రాజేశ్వర్‌రెడ్డి, మహిపాల్‌రెడ్డి, సిద్ధరాంరెడ్డి పాల్గొన్నారు.

24లోగా అంబేద్కర్ డిగ్రీ, పీజీలో చేరండి

నిజామాబాద్‌నాగారం(నిజామాబాద్ అర్బన్): డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీలో డిగ్రీ, పీజీలో అడ్మిషన్ తీసుకోవడానికి ఈ నెల 24 చివరి తేదీ అని ప్రాంతీయ సమన్వయ కేంద్ర సంచాలకులు డాక్టర్ డి.సమ్మయ్య శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. అభ్యర్థులు టీఎస్, ఏపీ ఆన్‌లైన్ ద్వారా పొందాలన్నారు. ఇతర వివరాలకు 7382929612 నంబర్‌ను సంప్రదించాలన్నారు.

గడీకోట ట్రస్టు ద్వారా మహిళలకు ఉపాధి

రిటైర్డ్ ఐఏఎస్ అధికారి ఉమాపతిరావు

దోమకొండ: గడీకోట ట్రస్టు ద్వారా దోమకొండలో మహిళలకు స్వయం ఉపాధి కల్పిస్తున్నామని రిటైర్డ్ ఐఏఎస్ అధికారి ఉమాపతిరావు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ట్రస్టు ద్వారా నిర్వహిస్తున్న ఉమాబాగ్‌లో మహిళలకు ఉచిత టైలరింగ్ శిక్షణ సెంటర్‌ను ఆయన సందర్శించి మాట్లాడారు. గ్రామానికి చెందిన చాలా మంది మహిళలకు ఉచితంగా టైలరింగ్‌లో శిక్షణ ఇస్తున్నామని పేర్కొన్నారు. వారు శిక్షణ పూర్తి చేసి ప్రస్తుతం సొంతంగా బట్టలు కుట్టి వాటిని అమ్మడానికి కూడా మార్కెట్ చేసే స్థాయికి వచ్చారన్నారు. దీంతో పాటు గ్రామానికి చెందిన పలువురు నిరుద్యోగులకు అపోలో ఆస్పత్రి ద్వారా ల్యాబ్ టెక్నీషియన్‌తో పాటు మెడికల్ శిక్షణ ఇస్తున్నామని పేర్కొన్నారు. ఉమాబాగ్‌లో నిరుద్యోగ యువకులు ఉచితంగా కంప్యూటర్ శిక్షణ, కానిస్టేబుల్ శిక్షణ, గ్రూప్‌కు సంబంధించిన శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. ఆయన వెంట గడీకోట ట్రస్టు మేనేజర్ బాబ్జీ, తదితరులున్నారు.


మాట్లాడుతున్న రిటైర్డు ఐఏఎస్ ఉమాపతిరావు

ఆర్మూర్ సబ్ కోర్టును రెగ్యులర్ చేయాలి

హైకోర్టు జడ్జికి విన్నవించిన ఆర్మూర్ బార్ అసోసియేషన్ ప్రతినిధులు

ఆర్మూర్: ఆర్మూర్‌లోని సబ్‌కోర్టును రెగ్యులర్ చేయాలని కోరుతూ హైకోర్టు న్యాయమూర్తి రామ సుబ్రమణ్యన్‌కు ఆర్మూర్ బార్ అసోసియేషన్ ప్రతినిధులు శుక్రవారం వినతిపత్రం అందజేశారు. మెండోరా మండలం పోచంపాడ్‌కు వచ్చిన ఆయనను ఆర్మూర్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఆర్‌కే సురేష్ ఆధ్వర్యంలో న్యాయవాదులు మర్యాదపూర్వకంగా కలిశారు. వినతిపత్రం సమర్పించిన అనంతరం శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో ఆర్మూర్ బార్ అసోసియేషన్ కోశాధికారి కొండి పవన్, జాయింట్ సెక్రెటరీ అయినారి అశోక్, న్యాయవాదులు జక్కుల శ్రీధర్, కృష్ణంరాజు, జగన్, కోనేరు, గోపి సాయన్న, శివరాం తదితరులు పాల్గొన్నారు.


హైకోర్టు జడ్జిని సన్మానిస్తున్న ప్రతినిధులు

బస్సులు నడపాలని విద్యార్థుల రాస్తారోకో

వర్ని(బాన్సువాడ): మండలంలోని బడాపహాడ్, సిద్ధాపూర్, పైడిమల్ గ్రామాలకు అదనపు బస్సులు నడపాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో విద్యార్థులు రాస్తారోకో చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఒక్క బస్సు మాత్రమే నడుస్తుండడంతో కళాశాల, పాఠశాలలకు రావడానికి తీవ్రఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. వీరి ఆందోళనకు అఖిలపక్షం నాయకులు మద్దతు ప్రకటించారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని విద్యార్థి నాయకులను అదుపులోకి తీసుకుని పోలీస్‌స్టేషన్ తరలించారు. కార్యక్రమంలో పీడీఎస్‌యూ డివిజన్ నాయకుడు కార్తీక్, టీడీపీ మండల కార్యదర్శి బి.విఠల్, సీపీఎం కార్యదర్శి నన్నేసాబ్, బాన్సువాడ సెగ్మెంట్ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యాక్షుడు బానోత్ రమేశ్, మైనారిటీ సెల్ జిల్లా కార్యదర్శి మహ్మద్ భారీ, ముజీబ్ పాల్గొన్నారు.


వర్నిలో రాస్తారోకో చేస్తున్న నాయకులు, విద్యార్థులు

సిద్ధివినాయ

• తుది మెరుగులు దిద్దుతున్న కళాకారులు • జోరుగా విగ్రహా



నగరంలో విక్రయానికి సిద్ధంగా ఉన్న గణనాథులు



నిజామాబాద్‌కల్చరల్(నిజామాబాద్అర్బన్): వినాయక చవితి వేడుకలకు గణనాథులు సిద్ధమవుతున్నాయి. పండుగకు మరో పదిరోజులు మాత్రమే ఉండడంతో విగ్రహాలకు కళాకారులు తుది మెరుగులు దిద్దుతున్నారు. పండుగ దగ్గర పడడంతో వినాయక విగ్రహాల అమ్మకాలు జోరుగా సాగుతున్నాయి. వినాయకచవితి సందర్భంగా 25న జిల్లాలో సుమారు పదివేల భారీ గణనాథులు కొలువతీరేందుకు సిద్ధమవుతున్నాయి. జిల్లా కేంద్రంలోని మూడు వేలకు పైగానే గణనాథులను ప్రతిష్టించనున్నారు. ఈ సారి వినాయకచవితి గణనాథుల అమ్మకాలపై వర్షాభావ పరిస్థితులు, దీనికి తోడు ఇటీవల కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన జీఎస్టీ ప్రభావం తీవ్ర ప్రభావాన్ని చూపుతోందని వినాయకుల తయారీదారులు వాపోతున్నారు. వినాయకులను తయారుచేసే ముడిసరుకులు పీవోపీ, ఇతర రంగుల ధరలు కిలోకు 130 ఉండగా ఈ ఏడు 180కి పెరిగాయని పేర్కొన్నారు. దీంతో వినాయక విగ్రహాల తయారీపై అదనపు భారం పడిందని చెబుతున్నారు. ఈ ఏడాది మహారాజ, శివలింగం, ఓంకారం, గోమాత, నంది, హంస వాహనం, ఎలుకపై వినాయకుడు తదితర కొత్తకొత్త రంగులతో గణనాథున్ని తీర్చిదిద్దుతున్నారు. ఇప్పటి వరకు 80శాతం అమ్మకాలు పూర్తయ్యాయని తయారీదారులు తెలిపారు.

కోల్‌కతా, రాజస్థాన్ కళాకారులు

జిల్లా కేంద్రంలోని రెండున్నర దశాబ్దాలుగా కోల్‌కతా, రాజస్థాన్ రాష్ట్రాలకు చెందిన కళాకారులు గణనాథుడి విగ్రహాలను తయారు చేసి అమ్మకాలు జరుపుతున్నారు. ఈ నెల 25న వినాయక చవితి పండుగ రానున్నందున నగరంలోని కంఠేశ్వర్, కంఠేశ్వర్ బైపాస్ రోడ్డు, వినాయక్‌నగర్ ఆర్యనగర్ లలో గుడారాలు వేసుకొని మూడు నెలల నుంచే విగ్రహాలను తయారీ చేస్తున్నారు.



గణనాథులకు తుదిమెరుగులు

వినాయకచవితి పండుగ రోజున వినాయకులు ప్రతిష్ఠించేందుకు వేలాది గణనాథుడి విగ్రహాలు తుది మెరుగులు దిద్దుకుంటున్నాయి. జిల్లా కేంద్రంలోని పలు తయారీదారులు ఇప్పటి వరకు 3 నుంచి 5 వేల వరకు వినాయకుని విగ్రహాలను తయారీ చేసి అమ్మకాలు జరుపుతున్నారు. 12 ఫీట్లు, 8 ఫీట్లు మొదలుకొని మూడున్నర ఫీట్లు చిన్న విగ్రహాల తయారీ జోరుగా కొనసాగుతోంది. ఇప్పటి వరకు 80 శాతం అమ్మకాలు జరిగినట్లు వ్యాపారులు తెలిపారు.

తయారీదారుల జీవన స్థితిగతులు

వినాయకుల విగ్రహాలను తయారు చేసేవారు కోల్‌కతా, రాజస్థాన్‌కు చెందిన కళాకారులు ఎక్కువగా ఉన్నారు. వీరు అక్కడ వినాయకుడు, నవ దుర్గా, సరస్వతి విగ్రహాల తయారీలో నైపుణ్యం గల వారు. పాతికేళ్ల నుంచి వినాయక చవితి పండుగకు మూ... కలిసి ఇ... వస్తుంటా... మూడు ... తయారు ... రీదారుల ఇ... డని పరిస్థి...



దేవుడిచ్చిన వరం



మద్నూర్(జుక్కల్): వినాయకుని విగ్రహాలను తయారు చేయడం దేవుడు ఇచ్చిన వరం. అందుకే ఈ వృత్తిని 18 సంవత్సరాలుగా కొనసాగిస్తున్నాను. వినాయకుడి విగ్రహం తయారు చేయడం ఎంతో కష్టంతో కూడిన పని, అయితే శ్రమకు తగిన ఫలితం ఉంది.

– రాజు, గణపతి శిల్పి

పదేళ్లుగా కొనుగోలు



మేము పదేళ్ల నుంచి ఇక్కడే వినాయకుడి విగ్రహాలను కొనుగోలు చేస్తున్నాం. ఈ ప్రాంతంలోని గణేశ్ మండళ్ల నిర్వాహకులు ఇక్కడే వినాయకుడి కోసం అడ్వాన్స్ బుకింగ్‌లు చేసుకుంటారు. అందరికి అందుబాటులో ఉండే విధంగా గణేశ్‌లు లభిస్తున్నాయి. ధరలు కూడా బాగానే ఉన్నాయి.

– సంజు, మద్నూర్


తుది మెరుగులు దిద్దుకుంటున్న మట్టి గణపతి

రకరకాల ఆకృతుల్లో..



అందరికి నచ్చే విధంగా రకరకాల ఆకృతుల్లో గణేశ్ విగ్రహాలు లభిస్తున్నాయి. వె య్యి నుంచి రూ. 30 వేల వరకు ప్రతి సై జులో వెరైటీగా గణపతులు లభిస్తున్నాయి. మేము ఎనిమిదేళ్లుగా గణ పతిని ఇక్కడి నుంచే తీసుకెళ్తున్నాం.

– సంతోష్, అప్పా

గిరాకీ బాగుంటుంది



గణనాథుల విగ్రహాలకు గిరాకీ బాగుంటుంది. నేను పాఠశాలకు వెళ్లి వచ్చిన తర్వాత గణనాథుల తయారీలో మునిగిపోతా. గణపయ్యలకు రంగులు వేయడంలో చాలా ఆనందం కలుగుతుంది. గణనాథులను తయారుచేయడంతో ఆదాయం వస్తుంది.

– లక్ష్మి, కళాకారిణి

మట్టి వినాయకులకు పెరుగుతున్న ఆదరణ

ఏటా మట్టి వినాయక విగ్రహాల తయారీ పెరుగుతోంది. ఈ విగ్రహాలను ప్రతిష్ఠించేందుకు గణే శ్ మండళ్ల నిర్వాహకులు ఆసక్తి కనబరుస్తున్నారు. దీంతో నగరంలోని కంఠేశ్వర్ బైపాస్ రోడ్డు, రోకడ్ హనుమాన్ తదితర ప్రాంతాల్లో మట్టి వినాయక విగ్రహాల తయారీ చివరి దశకు చేరుకుంది. ఇప్పటికే తయారవుతున్న వాటికి ఆర్డర్లు కూడా వచ్చేశాయని, తుది రంగులు దిద్దుతున్నామని గణనాథుని తయారీదారులు తెలిపారు. గతేడాదికంటే ఈ సారి 8 ఫీట్ల విగ్రహానికి రూ. 8 వేల నుంచి రూ. 12 వేల వరకు అమ్మకాలు చేస్తున్నామని, రంగుల ధరలు పెరగడంతో ధర పెంచినప్పటికీ అనుకున్న ధరలు మాత్రం రావడం లేదని పలువురు వ్యాపారులు వాపోతున్నారు.


కామారెడ్డిలో గణపతి కిరీటానికి రంగులు వేస్తున్న కళాకారుడు

ఇద్దరం కలిసి విగ్రహాలు తయారు చేస్తున్నాం..



నిజామాబాద్ కల్చరల్(నిజామాబాద్ అర్బన్): నేను ఇరవై ఐదేళ్ల నుంచి నిజామాబాద్ నగరంలో విగ్రహాలను తయారు చేస్తున్నాను. మూడేళ్ల నుంచి నాతో పాటు నా భార్య కలిసి వినాయకుల విగ్రహాలను తయారు చేస్తున్నాం. మూడు నెలల నుంచి ఈ పనిచేస్తున్నాం. మాకు నెలకు రూ. 8 వేల మొదలుకొని రూ. 10 వేల వరకు వేతనం పడుతుంది.

– నరేందర్, తయారీదారుడు

మూడేళ్లుగా మట్టి వినాయకుల తయారీ



నేను మూడేళ్ల నుంచి నగరంలో మట్టి వినాయక విగ్రహాలను తయారు చేస్తున్నాను. గతేడాది హైదరాబాద్ రోడ్డులో, ప్రస్తుతం కంఠేశ్వర్ రోకడ్ హనుమాన్ వద్ద మట్టి విగ్రహాలను తయారు చేస్తున్నాను. ఇప్పటి వరకు 90 శాతం విగ్రహాల తయారీ, రంగులు అద్దడం పూర్తయ్యింది. 78 విగ్రహాలను తయారు చేశాం. వీటన్నింటికి ఆర్డర్లు కూడా వచ్చాయి.

– సుకుమార్‌దాస్, తయారీదారుడు

చిరుప్రాయం నుంచే తయారీ

నేను ఐదో ఏటా నుంచి మ... వినాయక విగ్రహాలను తయా... నేర్చుకున్నాను. రాజస్థాన్ రాష్ట్ర... ఈ సంవత్సరం నిజామాబాద్... ఇక్కడ వినాయకుడి విగ్రహా... డిమాండ్ ఉంది. నాకు మూడు న... పని ఉంది. దసరాకు నవదు... తయారు చేస్తాను.

– రాజు, ...

...కుడు సిద్ధం

...ల అమ్మకాలు ● మట్టి వినాయకులకు పెరుగుతున్న ఆదరణ


కామారెడ్డిలో విక్రయానికి సిద్ధంగా ఉన్న గణపతులు


నిజామాబాద్ నగరంలో తుది మెరుగులు దిద్దుకుంటున్న మట్టి గణపతి

...డునెలల ముందే కుటుంబసభ్యులతో ...క్కడికి వినాయకులను


కామారెడ్డిలో విక్రయానికి సిద్ధంగా ఉన్న గణనాథులు

... తయారు చేసేందుకు ...రు. నెలసరి వేతనంపై పండుగకు ... నెలల ముందుకువచ్చి విగ్రహాలు ... చేస్తున్నారు. వినాయకుల తయా... ...జీవన పరిస్థితులు రెక్కాడితేగాని డొక్కా... ...తి నెలకొంది.



మద్నూర్(జుక్కల్): వినాయక చవితి పండుగకు కొలువుదీరేందుకు గణనాథులు ముస్తాబవుతున్నాయి. గణపతి విగ్రహాల తయారీ, అమ్మకాలు ముమ్మరంగా సాగుతున్నాయి. పలురకాల సైజుల్లో, ఆకర్షణీయమైన రంగుల్లో, వివిధ రూపాల్లో వినాయక విగ్రహాలు అమ్మకానికి కొలువుదీరాయి. మద్నూర్ మండలానికి సరిహద్దులోని దెగ్లూర్‌లో వినాయక విగ్రహాలు తయారు చేస్తున్నారు.

18 ఏళ్లుగా తయారు చేస్తూ..

కళాకారుడు రాజు కుటుంబం విగ్రహాల తయారీలో నిమగ్నమైంది. వీరు 1999 నుంచి వినాయక విగ్రహాలను తయారు చేయడమే వృత్తిగా జీవిస్తున్నారు. రాజు భార్య, పిల్లలు, తమ్ముళ్లు గణపతి, దుర్గామాత విగ్రహాలను తయారు చేస్తున్నారు. రాజు తల్లిదండ్రులు కుమ్మరి పని చేసేవారు. ఆధునిక యుగంలో కుమ్మరులకు పని లేకపోవడంతో రాజు కుటుంబం దిక్కు తోచని స్థితిలో పడ్డారు. అదే సమయంలో వినాయక చవితి ఉత్సవాలు ప్రారంభమయ్యాయని రాజు తెలిపాడు. దీంతో ఇక నుంచి గణనాథుడి విగ్రహాలు తయారు చేయాలని ప్లాన్ రావడంతో అప్పటి నుంచి చిన్నచిన్న విగ్రహాలు తయారు చేస్తూ రంగులు వేసి విక్రయించే వారమన్నారు. రోజురోజుకు గణపతి విగ్రహాలకు ఆదరణ పెరిగిపోతుండడంతో విగ్రహాల తయారీనే వృత్తిగా మలుచుకున్నానని రాజు 'సాక్షి'తో పేర్కొన్నాడు.



ఈ విగ్రహాల తయారీని జనవరి నుంచే ప్రారంభించామని కళాకారుడు రాజు తెలిపారు. ఏడాదిలో సుమారు వెయ్యి విగ్రహాలను తయారు చేస్తామని ఆయన పేర్కొన్నారు. తయారీ సమయంలో వర్షాలు రాకపోతే మంచి లాభం ఉంటుందని తెలిపారు. ఈ విగ్రహాల తయారీని 18 ఏళ్లుగా వృత్తిగా చేస్తున్నామని చెప్పారు. అలాగే దుర్గామాతల విగ్రహాలను కూడా తయారు చేస్తామని ఆయన పేర్కొన్నారు. ఇక్కడి నుంచి బాన్సువాడ, జుక్కల్, మద్నూర్, బిచ్కుంద, పిట్లం మండలాలు, గ్రామాలకు చెందిన వారు అధిక సంఖ్యలో విగ్రహాలు కొనుగోలు చేస్తారు. వివిధ ఆకృతులు, రంగుల్లో విగ్రహాలను అమ్మకానికి సిద్ధం చేశారు.



మొదలైన చవితి సందడి

జిల్లాలో ఎక్కడ చూసినా వినాయక చవితి సందడి మొదలైంది. గణపతి విగ్రహాల తయారీ, అమ్మకాలు ముమ్మరంగా సాగుతున్నాయి. వినాయక చవితి పందిళ్లలో గణపతి విగ్రహాల ప్రతిష్ఠపనకు ఏర్పాట్లు చేసుకుంటున్న వివిధ గణేశ్ మండళ్లు, గ్రామీణ ప్రాంతాల్లోని యువజన సంఘాలు, ఆధ్యాత్మిక, స్వచ్ఛంద సంస్థలు విగ్రహాల తయారీదారులకు అడ్వాన్సులు చెల్లిస్తున్నారు. ఐదడుగుల నుంచి 20 అడుగుల విగ్రహాల వరకు గ్రామాల్లో ప్రతిష్ఠాపనకు సిద్ధమవుతున్నాయి. మార్కెట్‌లో నంది వినాయకుడు, రాజపీఠం, మూషిక వాహన వినాయకుడు, శంఖు గణపతి, పార్వతీపుత్ర గణపతి, ఆదివిష్ణు గణపతి, శివుడి, బాహుబలి ఆకతుల్లో ఉండే గణనాథుడు, నెమలి, ఆవు, సాయిబాబా గణేశ్ పలురకాల గణనాథులు విక్రయానికి సిద్ధంగా ఉన్నాయి.




మద్నూర్: గణనాథులకు రంగులు వేస్తున్న కళాకారిణి



...ా తండ్రితో ...ారు చేయడం ...ానికి చెందిన నేను ...్ నగరానికి వచ్చాను. ...ల తయారీకి మంచి ...ెలల నుంచి చేతినిండా ...ర్గ విగ్రహాలను కూడా

... రాజస్థాన్ కళాకారుడు



ఇరవై ఏళ్లుగా విక్రయిస్తున్నా..

నేను నగర వాసినే. వినాయకచవితి పండుగకు మూడు నెలల ముందే రాజస్థాన్, కోల్‌కతా నుంచి కళాకారులను తీసుకువచ్చి వినాయకుడి విగ్రహాలను తయారు చేసి అమ్ముతున్నాను. కంఠేశ్వర్, కంఠేశ్వర్ బైపాస్ రోడ్డు వద్ద వినాయకుడి విగ్రహాలు విక్రయిస్తున్నాను. ఈ సారి గణనాథుల అమ్మకాలపై వర్షాభావ పరిస్థితులు తీవ్రంగా పడ్డాయి.

– షేక్‌అహ్మద్, అమ్మకందారుడు



చిన్నప్పటి నుంచి రంగులు వేస్తున్నా

మద్నూర్(జుక్కల్): నాకు ఉహ తెలిసినప్పటి నుంచి గణనాథుల విగ్రహాలకు రంగులు వేస్తున్నా. మా అన్న రాజు భారీ గణపతులను తయారు చేస్తాడు. రాజు అన్న విగ్రహాలకు రంగులు దిద్దుతుంటే చూసి మెల్లిమెల్లిగా పని నేర్చుకున్నా. మొత్తం గణపతులకు రంగులు నేనే దిద్దుతాను. గణనాథుడే మాకు కుడుపు నిండా అన్నం పెడుతున్నాడు.

– గణేశ్, కళాకారుడు

అంకాపూర్‌ను సందర్శించిన యూపీ ఏఎంసీ డైరెక్టర్లు



నీటి నిలువ తొట్టెలను పరిశీలిస్తున్న యూపీ ఏఎంసీ డైరెక్టర్లు

పెర్కిట్(ఆర్మూర్): ఆర్మూర్ మండలం అంకాపూర్ గ్రామాన్ని నిజామాబాద్ మార్కెట్ కమిటీ సందర్శనలో ఉత్తర ప్రదేశ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా వారు గ్రామంలో సాగవుతున్న పంటలను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. అంకాపూర్ రైతులు అనుసరిస్తున్న సాగు విధానాలను ప్రత్యక్షంగా అడిగి తెలుసుకున్నారు. గ్రామంలోని పాలి హౌస్, సీడ్ ప్రాసెసింగ్ ప్లాంట్లు, నీటి నిలువ తొట్టెలు, డ్రిప్ ఇరిగేషన్ పద్ధతులను పరిశీలించారు. అలాగే గ్రామాభివృద్ధిలో వీడీసీ పాత్ర, గ్రామ ప్రజల ఐక్యత గురించి గురడి రెడ్డి కాపు సంఘం కార్యదర్శి కేకే భాజన్నను అడిగి తెలుసుకున్నారు. సందర్శించిన వారిలో నిజామాబాద్ ఏఎంసీ వైస్ చైర్మన్ చంద్ర శేఖర్ రెడ్డి, యూపీ ఏఎంసీ డైరెక్టర్లు జితేంద్ర ప్రతాప్ సింగ్, నరేంద్ర కుమార్ మాలిక్, సత్యేంద్ర కుమార్ తివారి, కార్యదర్శి సంజయ్ కుమార్ సింగ్ తదితరులున్నారు.

వరిపైర్లకు తెగుళ్ల బెడద

నిజాంసాగర్(జుక్కల్): ఖరీఫ్ సీజన్‌లో సాగు చేస్తున్న వరిపైర్లపై తెగుళ్ల బెడద అధికమైందని మండల వ్యవసాయ విస్తీర్ణాధికారి రవీందర్ సూచించారు. శుక్రవారం మండలంలోని తున్కిపల్లి, బూర్గుల్, గున్కుల్ గ్రామాల్లో సాగు చేస్తున్న పైర్లపైన మొగిపురుగు, ఉల్లికోడు ఉధృతంగా ఉందన్నారు. ఆయా ప్రాంతాల్లో పైర్లకు ఆశించిన తెగుళ్ల, వాటిని నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను, నివారణ చర్యలను రైతులకు ఆయన సూచించారు.

వాతావరణ పరిస్థితుల వల్లే..

వాతావరణ పరిస్థితుల కారణంగా వరిపైర్లపైన తెగుళ్ల బెడద ఉందన్నారు. పంటలపై ఆశించిన తెగుళ్ల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను రైతులకు ఆయన వివరించారు.

ఉల్లికోడు నివారణ చర్యలు..

వరి నాటు వేసిన 15 నుంచి 20 రోజుల మధ్య ఉన్న పంటలకు ఉల్లికోడు పురుగు బారిన పడే అవకాశముందన్నారు. దీని నివారణకు ఎకరానికి కార్టప్ హైడ్రోక్లోరైడ్ 3 జి. గుళికల మందును 8 కిలోలు ఇసుకలో కలిపి చల్లాలన్నారు. లేదా పోరేట్ 10 జి. మందు 5 కిలోలు ఇసుకలో కలిపి చల్లాలని ఆయన సూచించారు.

మొగిపురుగు నివారణ చర్యలు

వరిపైర్లపైన ఆశించిన మొగిపురుగు నివారణకు మందులను పిచికారి చేయాలన్నారు. నాటి న 15 నుంచి 20 రోజుల మధ్యన పంటకు కార్టప్ హైడ్రోక్లోరైడ్ 4 గుళికలు ఎకరానికి 8 కిలోల మందును ఇసుకలో కలిపి చల్లాలన్నారు. లేదా క్లోరోపైరిపాస్ 50 ఇసీ. 250 ఎమ్.ఎల్ మందును ఎకరానికి పిచికారి చేయాలని ఆయన రైతులకు సూచించారు.

నిరాశాజనకంగా ఎస్సారెస్పీ నీటి మట్టం



నీరు లేక వెలవెలబోతున్న ఎస్సారెస్పీ ప్రాజెక్ట్

బాల్కొండ: ఉత్తర తెలంగాణ జిల్లాల వర ప్రదాయిని శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్‌లోకి ఎగువ ప్రాంతాల నుంచి చుక్క నీరు రాకపోవడంతో ప్రాజెక్ట్ నీటి మట్టం నిరాశాజనకంగా ఉంది. ప్రస్తుత సీజన్‌లో ఇప్పటి వరకు 1.62 టీఎంసీల వరద నీరు మాత్రమే వచ్చి చేరింది. ప్రాజెక్ట్ నుంచి కాకతీయ కాలువ ద్వారా 50 క్యూసెక్కుల నీరు వదలుతున్నారు. ప్రాజెక్ట్ పూర్తి స్థాయి నీటి మట్టం 1091(90 టీఎంసీలు) అడుగులు కాగా శుక్రవారం సాయంత్రానికి ప్రాజెక్ట్‌లో 1054.90(9.21 టీఎంసీలు) అడుగుల నీరు నిల్వ ఉందని ప్రాజెక్ట్ అధికారులు పేర్కొన్నారు. గతేడాది ఇదే రోజున ప్రాజెక్ట్‌లో 1075.20(40.20 టీఎంసీలు) అడుగుల నీరు నిల్వ ఉంది.

‘మూడు’ వరుసల్లో పసుపు సాగు

- రెండు వరుసలలో తక్కువ మొక్కలు
- బెడ్ విధానంలో సాగుతో తెగుళ్ల నివారణ



బెడ్‌లో మూడు వరుసలతో సాగు చేసిన పసుపు

బాల్కొండ: బాల్కొండ మండలంలోని జలాల్‌పూర్ గ్రామంలో రైతులు వినూత్న పద్ధతిలో పంటలను సాగు చేస్తు అధిక దిగుబడి సాధిస్తున్నారు.గత కొంత కాలంగా రైతులు పసుపు పంట బెడ్ విధానంలో సాగు చేయడం వలన తెగుళ్ల భారీ నుంచి కాపాడుకుంటున్నారు. సాధారణంగా మూడు పీట్ల వెడల్పుతో బెడ్‌ను తయారు చేసి అందులో రెండు సాళ్లలో పసుపు పంటను సాగు చేస్తారు. ఇలా సాగు చేస్తే ఎకరం భూమిలో 28 వేల పసుపు మొక్కలు వేయవచ్చు. ఈవిధంగా చేస్తే మొక్కల సంఖ్య తగ్గుతుందని గ్రహించిన రైతులు బెడ్ విధానానికి మారారు. 4 పీట్ల వెడల్పుతో బెడ్‌ను తయారు చేసి బెడ్‌లో మూడు సాళ్లలో పసుపు పంటను సాగు చేశారు. దీంతో ఎకరం భూమిలో సుమారు 45 వేల మొక్కలు వచ్చాయని రైతులు అంటున్నారు. పీటు పెరిగిన బెడ్ సైజ్‌లో మూడో వరుసగా మొక్కల సంఖ్య పెరుగుతుంది. మూడు పీట్ల బెడ్‌లో 28 వేలు వస్తే నాలుగు పీట్ల బెడ్‌లో 45 వేల మొక్కలు వస్తున్నాయంటున్నారు. దీంతో దిగుబడి పెరుగుతుందన్నారు. పసుపు పంటలో దుంప కూడ మంచి దిగుబడి అవుతుంది. మార్కెట్‌లో దుంపకు కూడ మంచి ధర ఉంటుంది. దీంతో రైతులు పసుపు పంట సాగుల్లో వినూత్న పద్ధతులను ఎంచుకుంటున్నారు. గ్రామంలో సుమారు వెయ్యి ఎకరాల్లో పసుపు పంటను అధిక శాతం 4 పీట్ల బెడ్ విధానంలోనే సాగు చేస్తున్నారు.

బెడ్ విధానం మంచిది..

బెడ్ విధానంలో పసుపు పంట సాగుచేయడం మంచిది అంటున్నారు గ్రామ రైతులు. ఇలా పంటను సాగు చేయడం వలన పసుపుకు ప్రధానంగా సోకే దుంపకుళ్ల రాదంటున్నారు. అంతే కాకుండ బెడ్ విధానంలో డ్రిప్ ద్వారా నీటిని అందించడం జరుగుతుంది. దీంతో పంటకు కావల్సిన నీరే అందుతుంది. బెడ్ విధానంలో నీరు కిందికి జారిపోవడం వలన దుంపకు ఎక్కువ నీరు పట్టే అవకాశం లేదు. దిగుబడిపై బెంగా ఉండదని రైతులు అంటున్నారు.

రెండేళ్లుగా సాగు చేస్తున్నాం



గత రెండేళ్లుగా నాలుగు పీట్ల బెడ్ విధానంలో సాగు చేస్తున్నా. ఈవిధానంలో ఎక్కువ మొక్కలు వస్తున్నాయి. సాధారణ బెడ్ కంటే పీటు మాత్రమే ఎక్కువ భూమి అవుతుంది. మొక్కలు మాత్రం 45 వేలు వస్తున్నాయి.

– మోహన్‌రెడ్డి, రైతు

బెడ్ విధానంలోనే సాగు చేస్తాం



జలాల్‌పూర్‌లో అధికంగా బెడ్ విధానంలోనే పసుపు పంటను సాగు చేస్తున్నాం. బెడ్ విధానం మార్చి సాగు చేస్తుండటంతో ఎక్కువ మొక్కలు వస్తున్నాయి. పంట దిగుబడి పెరుగుతుంది. బెడ్ మేకర్‌తోనే బెడ్ వేస్తాం. దీంతో బెడ్ తయారీలో పెద్ద శ్రమ ఉండటం లేదు.

– నర్సారెడ్డి, రైతు

ఆరుతడి పంటల యాజమాన్యం

కీలక దశల్లో నీరు అందిస్తేనే పంటలకు లాభం

జగిత్యాలఅగ్రికల్చర్: వర్షాభావ పరిస్థితుల్లో ఆ రుతడి పంటలు వేయాలని ప్రభుత్వం సూచిస్తోంది. మొక్కజొన్న, పొద్దుతిరుగుడు, ఆముదం, నువ్వులు, కుసు మ, వేరుశెనగ, పెసర, మినుము, శనగ వంటి పంటలు లాభదాయకమని చెబుతోంది.ఏ పంటకైనా అవసరాన్నిబట్టి నీరందించడం త ప్పనిసరి. ఆరుతడి పంటల్లో కీలక దశలు, ఏ సమయంలో నీరందించాలనే విషయాన్ని పొలాస వ్యవసాయ కళాశాల ప్రొఫెసర్ వివరించారు.

వేరుశెనగ

వేరుశెనగ మొక్క వేర్లు భూమి పైపొరలో 30- 35 సెంటీమీటర్ల వ్యాసంలో వ్యాపించి ఉంటాయి. విత్తుకునే ముందు, విత్తుకున్న తరువాత తేలికపాటి నీటితడులు అందిస్తే మొలక బాగా వస్తుంది. ఆ తరువాత 20రోజుల వరకు పంటను బెట్టకు గురిచేసి పూతదశలో మరో నీటితడిని అందించాలి. ఈ పంటలో పూత, ఊడలు దిగే దశ, కాయ ఊరే దశ చాలా సు న్నితమైనవి. ఈ దశలలో పంట బెట్టకు గురైతే దిగుబడులు చాలా వరకు తగ్గుతాయి. నీటివసతి ఉన్నప్పుడు 10- 12 రోజులకోసారి లేదంటే నీటి ఎద్దడి ఉన్నప్పుడు అందిస్తే దిగుబడులు పొందవచ్చు.

పొద్దు తిరుగుడు పంట

ఈమొక్కవేర్లు 3 మిల్లీమీటర్ల వరకు చొచ్చుకుపోతాయి. ఇది కొంతమేర నీటి ఎద్దడిని తట్టుకుంటుంది. కానీ నీటి ముంపును తట్టుకోదు. ఈ పంటలో మొ గ్గ దశ, పువ్వు విచ్చుకునే దశ, గింజ కట్టు దశలు సు న్నితమైనవి. పూతదశ నుంచి గింజకట్టే వరకు బెట్టకుగురైతేతాలుగింజలు ఏర్పడి దిగుబడి తగ్గుతుంది.

ఆముదం

ఇది బెట్టను తట్టుకుని బాగా దిగుబడి వచ్చే పంట. ఈ పంటకు భౌతికంగా బెట్టను తట్టుకునే గుణం ఉన్నప్పటికీ పూతదశలో బెట్టకు గురయితే మగపూలు ఎక్కువగా వచ్చి దిగుబడి తగ్గుతుంది. కాబట్టి వి త్తిన వెంటనే మొదటి గెల (30- 35 రోజుల మధ్యలో), రెండో గెల (50- 55 రోజుల మధ్యలో), మూడో గెల(80- 85 రోజుల మధ్యలో) వేసే సమయంలో నీటి తడిని ఇచ్చి దిగుబడి పొందవచ్చు.

మొక్కజొన్న

ఈ పంటకు అతి బెట్టకానీ, అతితేమ కానీ పనికిరా దు. నాలుగు ఆకుల దశ, మోకాలు ఎత్తు దశ, పూతదశ, నుంచి గింజకట్టే దశలు సున్నితమైనవి. మొద టి రెండు దశల్లో మొక్కనీటి ఎద్దడికి గురైతే పూతకు రావడానికి 3 నుంచి 8 రోజుల ఆలస్యమవుతుంది. ఒకవేళ మొక్కలు పూతదశలో రెండు రోజులు నీటిఎద్దడికి గురైతే 20 శాతం దిగుబడులు తగ్గుతాయి.

జొన్న

దీని వేరువ్యవస్థ 15 సెం.మీ లోతు వరకు వ్యాపించి ఉంటుంది. బెట్ట పరిస్థితుల్లో 100 నుంచి140 సెం. మీ లోతు పెరుగుతుంది. బెట్టను తట్టుకున్నప్పటికీ, చిరు పొట్ట దశ, పూత దశ నుంచి గింజ పాలు పోసుకునే వరకు భూమిలో తగినంత తేమ ఉండాలి.

పప్పుదినుసులు

పెసర, మినుము పంటల్లో పూత దశ, కాయ అభివృద్ధి చెందే దశల్లో నీటి తడులు ఇస్తే అధిక దిగుబడులు పొందవచ్చు. కంది పంటలో రెండు లేదా మూ డు నీటి తడులు ఇస్తే అధిక దిగుబడులు పొందవ చ్చు. కొమ్మలు వృద్ధి చెందే దశ, పూత, కాయ వృద్ధి చెందే దశలో తేలికపాటి నీటి తడులు ఇస్తే అధిక దిగుబడులు వస్తాయి.

నువ్వులు

ఈ పంటకు తేలికపాటి తడులు అవసరం. ముం పును తట్టుకోలేదు. విత్తిన వెంటనే తేలికపాటి తడి ఇవ్వాలి. తరువాత పూత, కాయ అభివృద్ధి, గింజ గట్టిపడే దశల్లో తప్పక ఇవ్వాలి.

చిగురిస్తున్న ఆశలు

వరి నాట్లు వేసుకుంటున్న రైతులు



బాల్కొండ: వరుణుడు కరుణించక పోతాడ అంటు అన్నదాతలు ఎంతో ఆశతో వరి నాట్లు ఇంకా వేస్తున్నారు. జూలై చివరి వరకే వరినాట్లు వేయడానికి అనువైన సమయం. ఆలస్యంగానైన ఆగస్టు 15 వరకు వరి నాట్లు వేసుకోవచ్చని వ్యవసాయ శాస్త్ర వేత్తలు తెలుపుతున్నారు. గత నాలుగు రోజుల నుంచి ఆకాశం కారు మబ్బులు కమ్ముతు.. చిరు జల్లులు కురుస్తుండటంతో వరుణుడు కరుణిస్తాడని ఆశతో వరి నాట్లు వేస్తున్నారు. బాల్కొండ , ముప్కాల్, మెండోరా మండలాల పరిధిలో ప్రధానంగా శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్ నుంచి నీటి సరఫరా జరిగితే పంటలకు నీరందుతుంది. బోరు బావులు తక్కువగా ఉంటాయి. లక్ష్మి ఎత్తి పోతల పనులు పూర్తి కావడంతో లిఫ్ట్ ద్వార నీటిని సరఫరా చేస్తారని రైతులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. శుక్రవారం ఉదయం నుంచి ముసురు పట్టినట్లుగా ఉండి చిరు జల్లులకు కురిసాయి.

వరి నాట్లు వేయాకూడదనుకున్న రైతులు వరి నాట్లు సాగు చేస్తున్నారు. వర్షాలు కురువాలని పంటలు పండాలని ఆశిద్దాం.



పిట్ట.. ఆకలి తీరింది ఇట్టా..



సొరంగ ప్రయాణం కాదు.. బ్రిడ్జి కింద సైకిల్ సవారి



ఆడవే మయూరి : నీ నటనను గని నవ కవిత వెలయగా..

అందమైన జ్ఞాపకం

- చెరగని స్వప్నం.. 'ఛాయాచిత్రం'
- క్షణకాల దృశ్యం.. చిరకాల రూపం
- నేడు ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం

ఒక చిత్రం.. కోటి భావాలకు రూపం.. మధురమైన జ్ఞాపకాలను రెప్పపాటు కాలంలో బంధించి.. జీవితకాలం పాటు జ్ఞాపకంగా ఉంచేది ఛాయా చిత్రం. మనిషి జీవితంలో జరిగిన ఎన్నో సంఘటలను బంధించి సజీవ దృశ్యంగా నిలిపేవే ఫోటోలు. అందుకే ఫొటోలు గత చరిత్రకు సజీవ సాక్షాలు అంటారు. నేడు ఫొటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా ప్రత్యేక ఛాయాచిత్రాలు..

– సాక్షి ఫొటోగ్రాఫర్, నిజామాబాద్/కామారెడ్డి



నోటితో నాగలిని ఎత్తి..



గంగమ్మ చెంతన గమ్మత్తుగా..




బావి నీళ్లు చేది.. దాహం తీర్చుకుందాం..



నీలాకాశం.. నిజాంసాగరం సోయగం



పచ్చని చెట్ల నడుమ.. పల్లె సీమ



పచ్చందనమే.. పచ్చదనమే..



ఎంతందంగా ఉన్నానో..



ఉషోదయాన.. యశోద నేనై..



వాన నిలిచే.. ఆట మొదలాయే..



కల్మశమెరుగని చిరు దరహాసం



బాన్సువాడ టౌన్(బాన్సువాడ): తన చేతుల్లో ఎప్పుడూ కెమెరానే ఉంటుంది. చూసినవాళ్లు చేతిలో ఎప్పుడు ఇదేనా, మరో ప్రపంచం లేదా అంటుంటారు. కానీ అతడికి ఫొటోగ్రఫీ ఒక వృత్తి కాదు ప్యాషన్.. అందుకే సిగ్మా ఫొటోగ్రఫీతో పాటు మరో మూడు అవార్డులను అందుకుని అందరి అభినందనలు పొందుతున్నాడు బాన్సువాడ మండలం దేశాయిపేట్‌కు చెందిన కుర్మ గంగాధర్ యాదవ్.. ఆయన తీసిన చిత్రాలు..



నేనే రాజు నేనే మంత్రి
ప్రియా 70ఎంఎం(కామారెడ్డి)
11.15, 2.15, 6.15, 9.15

ఫిదా
ప్రియాఏసియన్ (కామారెడ్డి)
11.15, 2.15, 6.15, 9.15

జయ జానకి నాయక
దర్శన్ డీలక్స్ (కామారెడ్డి)
11.15, 2.15, 6.15, 9.15

లై
శాంతి (కామారెడ్డి)
11.15, 2.15, 6.15, 9.15

'రాజ్యాధికారం కోసం పోరాడారు'

–జేసీ సురభి సత్తయ్య

కామారెడ్డి అర్బన్: పోరాట స్ఫూర్తి దళిత బహుజన అణగారిన వర్గాలకు రాజ్యాధికారం కోసం ఆకాంక్షించి గోల్కొండ కోటను జయించిన సర్వాయి పాపన్నను ఆదర్శంగా తీసుకోవాలని జేసీ సురభి సత్తయ్య అన్నారు. సర్వాయి పాపన్న జయంతి సందర్భంగా శుక్రవారం కామారెడ్డి గీత పారిశ్రామిక సంఘం, తెలంగాణ గౌడ సంఘం, శ్రీ రేణుక యువసేన సంఘం ఆధ్వర్యంలో సిరిసిల్లా రోడ్‌లోని రేణుక ఎల్లమ్మ దేవాలయం వద్ద సర్వాయి పాపన్న విగ్రహానికి జేసీ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా గౌడ సంఘం నాయకులు మాట్లాడుతూ ఖిలా షాపురం నుంచి గోల్కొండకోట వరకు సైన్యాన్ని నడిపించి జయించిన సర్దార్ సర్వాయి పాపన్న ఉత్సవాలను ప్రభుత్వపరంగా నిర్వహించాలని కోరారు. ఆయన జీవిత విశేషాలను పాఠ్యాంశాలుగా బోధించాలన్నారు. సర్వాయి పాపన్న జయంతి రోజును గౌడ ఆత్మగౌరవ దినంగా జరుపుకోవాలన్నారు. ఎక్సైజ్ సూపరింటెండెంట్ శ్రీనివాస్‌రెడ్డి, సీఐ ఫణిందర్‌రెడ్డి, కామారెడ్డి గీతా పారిశ్రామిక సంఘం అధ్యక్షుడు ఉప్పల్‌వాయి వేణుగోపాల్‌గౌడ్, మాజీ అధ్యక్షుడు ఎం.బాల్‌రాజ్‌గౌడ్, హరికిషన్‌గౌడ్, ఎం.గంగాధర్‌గౌడ్, బి.చంద్రాగౌడ్, సభ్యులు కే.నర్సాగౌడ్, ఎ.రమేశ్‌గౌడ్, ఎం.ప్రసాద్‌గౌడ్, వై.రవీందర్‌గౌడ్, వెంకటిగౌడ్, కిషన్‌గౌడ్, ఎంజీ వేణుగోపాల్‌గౌడ్, వెంకటేశ్వర్‌గౌడ్, తెలంగాణ గౌడ సంఘం కామారెడ్డి నియోజకవర్గ ఇన్‌ఛార్జి గైని శ్రీనివాస్‌గౌడ్, శ్రీ రేణుక యువసేన అధ్యక్షుడు మోత్కూరి రవికుమార్‌గౌడ్, కార్యదర్శి సీహెచ్.వెంకటేశ్వర్‌గౌడ్ నివాళులర్పించారు.

పాపన్నగౌడ్ చిత్రపటానికి నివాళులు..

దోమకొండ: మండల కేంద్రంలోని పెద్దమ్మ ఆలయంలో శుక్రవారం సర్దార్ పాపన్నగౌడ్ జయంతిని నిర్వహించారు. గౌడ సంఘం ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. సంఘం ప్రతినిధులు సుదర్శన్‌గౌడ్, బీమాగౌడ్, తిర్మల్‌గౌడ్, సిద్దాగౌడ్, వెంకట్‌గౌడ్, యాదగిరిగౌడ్, రంజిత్‌గౌడ్, నర్సాగౌడ్, రామస్వామిగౌడ్, నారాగౌడ్, రామాగౌడ్, పాల్గొన్నారు. బీబీపేట మండల కేంద్రంలో పాపన్నగౌడ్ జయంతిని జరుపుకున్నారు. బస్టాండ్ ప్రాంతంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. గౌడ సంఘం ప్రతినిధులు భూమాగౌడ్, గణేష్‌గౌడ్, రామాగౌడ్, వెంకట్‌గౌడ్, పరశురాంగౌడ్, నారాగౌడ్, లింగాగౌడ్ పాల్గొన్నారు.



పాపన్న విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న జేసీ

మండలంలో ఘనంగా జయంతి..

రాజంపేట(భిక్కనూరు): రాజంపేట మండల కేంద్రంలో సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ 367వ జయంతిని శుక్రవారం ఘనంగా జరిపారు. పాపన్నగౌడ్ చిత్రపటానికి గౌడ సంఘం ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళులర్పించారు. రాజంపేట గౌడ సంఘం మండల అధ్యక్షుడు ఈశ్వర్‌గౌడ్, పట్టణ అధ్యక్షుడు తిరుపతిగౌడ్, ఉపాధ్యక్షుడు భాస్కర్‌గౌడ్‌తో పాటు గౌడ సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు. మండలంలోని జంగంపల్లిలో పాపన్న జయంతిని గౌడ సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం జరిపారు. పాపన్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. గౌడ సంఘం ప్రతినిధులు మహేశ్‌గౌడ్, రమేశ్‌గౌడ్, ప్రవీణ్‌గౌడ్, నరేష్‌గౌడ్, కృష్ణ, రాజేశ్వర్‌గౌడ్, గణేష్‌గౌడ్, సిద్ధాగౌడ్, గంగాగౌడ్, నర్సింలుగౌడ్ పాల్గొన్నారు.



రాజంపేటలో..



బీబీపేటలో పాపన్నగౌడ్ జయంతిని జరుపుకుంటున్న దృశ్యం

Zone Guide

నేడు నాలుగు గ్రామాల్లో ఎమ్మార్ వ్యాక్సిన్

దోమకొండ: మండలంలోని అంబారిపేట, ముత్యంపేట, సంఘమేశ్వర్, అంచనూరు గ్రామాల్లో శనివారం వ్యాక్సినేషన్ టీకాలను వేయనున్నట్లు మండల వైద్యాధికారి ప్రవీన్‌కుమార్ తెలిపారు. బీబీపేట మండలంలోని యాడారం, షేర్ బీబీపేట, శివారు రాంరెడ్డిపల్లిల్లో శనివారం వ్యాక్సిన్ వేస్తామన్నారు. 15 ఏళ్లలోపు పిల్లలకు కచ్చితంగా టీకాలను వేయించుకోవాలని కోరారు. గ్రామాల్లో అంగన్‌వాడీ కేంద్రాలు, ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, సబ్ సెంటర్లలలో వీటిని వేసేందుకు ఏర్పాట్లు చేసినట్లు ఆయన వివరించారు.

మండలంలో ఆరు గ్రామాల్లో..

భిక్కనూరు: మండలంలోని ఆరు గ్రామాల్లో ఎంఆర్ వ్యాక్సిన్ టీకాలు వేస్తున్నట్లు ఎంపీహెచ్‌వో రమేశ్ శుక్రవారం తెలిపారు. మండలంలోని కాచాపూర్, ర్యాగట్లపల్లి, గుర్జకుంట, రామేశ్వర్‌పల్లి, ఇసన్నపల్లి, భాగీర్తిపల్లి గ్రామాల్లో శనివారం ఎంఆర్ వ్యాక్సిన్‌ను అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో, అంగన్‌వాడీ కేంద్రాల్లో వేస్తున్నామన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

నాలుగు గ్రామాల్లో..

మాచారెడ్డి: మండలంలో శనివారం భవానీపేట్, పాల్వంచ మర్రి, వాడి, ఫరీదుపేట గ్రామాల్లో ఎంఆర్ వ్యాక్సిన్ వేయనున్నట్లు ఆయన తెలిపారు.

సందడిగా సిద్ధరామేశ్వరాలయం



భిక్కనూరు: శ్రావణమాసం చివరి శుక్రవారం సందర్భంగా శ్రీ సిద్ధరామేశ్వరాలయం భక్తులతో కిటకిటలాడింది. వేకువజాము నుంచి ఆలయానికి భక్తులు అధిక సంఖ్యలో వచ్చి స్వామి వారిని దర్శించుకున్నారు. ఆలయంలోని మాతా భువనేశ్వరి ఆలయంలో కుంకుమ పూజలు చేశారు. పలువురు భక్తులు సత్యనారాయణ వ్రతాలు చేశారు. వేదబ్రాహ్మణులు సిద్దగిరిశర్మ, రామగిరిశర్మ, రాజేశ్వరశర్మ, నగేష్‌శర్మ ఆధ్వర్యంలో స్వామి వారికి ప్రత్యేక అభిషేకాలు, రుద్రాభిషేకం ఘనంగా నిర్వహించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు.

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ప్లేట్ల పంపిణీ



భిక్కనూరు: మండల కేంద్రంలోని దళితవాడలో గల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న 82 మంది విద్యార్థులకు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో శుక్రవారం పంపిణీ చేశారు. అనంతరం క్లబ్ అధ్యక్షుడు మద్దిచంద్రకాంత్‌రెడ్డి మాట్లాడారు. విద్యార్థులకు అవసరమైన స్టీల్ ప్లేట్లను, స్టేషనరీ అందించేందుకు క్లబ్ సిద్ధంగా ఉందన్నారు. లయన్స్ క్లబ్ ప్రధాన కార్యదర్శి బూర్ల రేణుకుమార్, డీసీసీబీ మాజీ చైర్మన్ రాజిరెడ్డి, హెచ్‌ఎం బాపురెడ్డి, రాజమౌళి, సత్యనారాయణ, బాపురెడ్డి, సంజీవరెడ్డి, రాజు పాల్గొన్నారు.

మరుగుదొడ్లు లేనివారికి సంక్షేమ పథకాలు రద్దు

– డీఆర్‌డీవో చంద్రమోహన్‌రెడ్డి

భిక్కనూరు:

ప్రతి కుటుంబానికి తప్పనిసరిగా మరుగుదొడ్లు ఉండాలని ఎవరైనా వాటిని నిర్మించుకోకపోతే ఆ కుటుంబానికి ప్రభుత్వం నుంచి అందించే సంక్షేమ పథకాలను రద్దు చేస్తామని డీఆర్‌డీవో చంద్రమోహన్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోలోని రజకవాడలో పర్యటించారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అధికారులు ప్రజాప్రతినిధులు ఎన్నిసార్లు అవగాహన కల్పించిన మరుగుదొడ్ల నిర్మాణాన్ని చేపట్టకపోవడం శోచనీయమన్నారు. అలాంటివారికి ప్రభుత్వం నుంచి అందించే రేషన్ సరుకులు, పెన్షన్, సబ్సిడీ గ్యాస్‌లను తొలగిస్తామన్నారు. ఈనెలాఖరులోగా ప్రతి కుటుంబం మరుగుదొడ్లను నిర్మించుకోవాలన్నారు. భిక్కనూరులో 24న స్వచ్ఛ భారత్ కింద మండల కేంద్రంలోని అన్ని వీధుల్లో శుభ్రం చేస్తామన్నారు. ఆయన వెంట ఎంపీడీవో గోపాల్‌రావు, ఏపీఎం రాజయ్య, ఏపీవో సత్యనారాయణగౌడ్, సర్పంచ్ నర్సింహారెడ్డి ఉన్నారు.



నిర్మాణాలకు మార్కవుట్ వేయిస్తున్న డీఆర్‌డీవో చంద్రమోహన్‌రెడ్డి

'సులభ్' నిర్మాణానికి భూమిపూజ

భిక్కనూరు: దక్షిణకాశీగా పేరొందిన శ్రీసిద్ధ రామేశ్వరాలయానికి వచ్చే భక్తుల సౌకర్యార్థం ఆలయం సమీపంలో సులభ్ కాంప్లెక్స్ నిర్మాణ పనులను చేపట్టినట్లు సర్పంచ్ నర్సింహారెడ్డి శుక్రవారం తెలిపారు. కాంప్లెక్స్ నిర్మాణ పనులకు భూమిపూజ చేశారు. ఆయన మాట్లాడుతూ భక్తులకు ఇబ్బందులు రాకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నామన్నారు. జెడ్పీటీసీ నంద రమేశ్, ఫౌండర్ ట్రస్టీ ప్రభులింగంప్ప, ఈవో శ్రీధర్, మార్కెట్ కమిటీ చైర్మన్ అమృత్‌రెడ్డి, విండో చైర్మన్ మద్దూరి నర్సింలు, మాజీ సర్పంచ్ నాగభూషణంగౌడ్, మాజీ ఉపసర్పంచ్ దయాకర్‌రెడ్డి, మోహన్‌రెడ్డి, భక్త కమిటీ ప్రతినిధులు మహిపాల్‌రెడ్డి, లింబాద్రి, సుదర్శన్, జనార్ధన్‌రెడ్డి, మహేందర్‌రెడ్డి, యాదిరెడ్డి, చీకోటి నాగభూషణం, పురాం రాజమౌళి పాల్గొన్నారు.



ఇంటర్వ్యూ



జి.శ్రీనివాస్‌రెడ్డి
ఫైలేరియా నియంత్రణాధికారి,
అంశం : ఫైలేరియా

కామారెడ్డి అర్బన్:

- ఫైలేరియా వ్యాధి లక్షణాలు ఏంటి?
- ఫైలేరియా అంటే తీవ్ర చలిజ్వరం, కాళ్లు వాపు రావడం, ఎరుపుదనం ఎక్కడం, చర్మం వేడిగా ఉండడం, గజాల్లో గగ్గొళ్లు రావడం వంటివి ప్రాథమిక లక్షణాలు. ఇది మురికి నీళ్లలో ఉండే క్యూలెక్స్ అనే ఆడదోమ ద్వారా వ్యాపిస్తుంది.
- ఫైలేరియా నివారణకు ఎలాంటి పరీక్షలు చేస్తున్నారు?
- ప్రభుత్వ ఏరియా ఆస్పత్రిలోని ఫైలేరియా కేంద్రంలో ప్రతి గురువారం రాత్రి 7నుంచి 10 గంటల వరకు ఫైలేరియా రక్త పరీక్షలు చేసి వ్యాధి నిర్ధారణ చేస్తాం. ప్రతి గురువారం రాత్రి ఐదారుగురు రోగులు పరీక్షల కోసం వస్తున్నారు. అన్ని కేసుల్లోనూ ప్రాథమికంగానే నివారణ అవుతుంది. ఏ ప్రాంతం వారైనా పరీక్షలు ఉచితంగా నిర్వహిస్తాం.
- జిల్లాలో ఎంత మంది ఫైలేరియా రోగులు ఉన్నారు?
- జిల్లాలో 1500 మంది రోగులు ఉన్నారు. కొత్తగా ఎలాంటి కేసులు నమోదు కాలేదు. ముదిరితే బీపీ, షుగర్‌లాగే ఫైలేరియా నివారణకు మాత్రలు వాడాలి. ఉచితంగా అందిస్తాం.
- దోమల నివారణకు ఏ చర్యలు తీసుకుంటున్నారు?
- జిల్లాలో ఒకే ఆస్పత్రి 1954లో ప్రారంభమైంది. ఆరుగురు సిబ్బంది ద్వారా థెమోపాస్ మందు పిచికారి చేసి దోమల నివారణకు కృషి చేస్తున్నాం. జనాభా పెరిగినందున తమ సిబ్బంది ఎక్కడా సరిపోవడం లేదు.

సాక్షి
శనివారం | ఆగస్టు | 19 | 2017
Portal Updates:
www.sakshieducation.com
➔ TSPSC Forest Officers Material, Previous Papers & Practice Tests
➔ Admission Details: Diploma in Radiological Physics at BARC
➔ Download TSPSC: Deputy Surveyor in Survey 2017 Exam Hall Ticket
విద్య
శ్రద్ధావాన్ లభతే జ్ఞానం

Sakshi Vidya Online Edition www.sakshieducation.com/Vidya.aspx
Send your Feedback to..sakshieducation@gmail.com

సీబీఎఫ్‌సీ నూతన చైర్మన్‌గా నియమితులైందెవరు?



ఎన్. విజయేందర్‌రెడ్డి
సబ్జెక్టు నిపుణులు,
హైదరాబాద్.

మాదిరి ప్రశ్నలు

1. ఐక్యరాజ్య సమితి సాధారణ సభ నూతన అధ్యక్షుడిగా ఎవరు ఎన్నికయ్యారు? (ఆయన 2017 సెప్టెంబర్‌లో బాధ్యతలు చేపట్టనున్నారు)
1) మిరోస్లావ్ లాజ్ కాక్ (స్లొవేకియా)
2) జాన్ కానన్ (చెక్ రిపబ్లిక్)
3) హారీ హోల్కేరీ (ఫిన్లాండ్)
4) రజాలీ ఇస్మాయిల్ (మలేసియా)

2. 2017 ఆగస్టు 11న సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిల్మ్ సర్టిఫికేషన్ (సీబీఎఫ్‌సీ) నూతన చైర్మన్‌గా ఎవరు నియమితులయ్యారు?
1) నరేంద్ర కోహ్లీ 2) ప్రసూన్ జోషి
3) శ్యాం బెనగల్ 4) వివేక్ అగ్నిహోత్రి

3. 2017 జూన్‌లో ప్రసార భారతి చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ (సీఈవో)గా ఎవరు నియమితులయ్యారు?
1) రాజీవ్ సింగ్ 2) సునీల్ అలఘ్
3) శశిశేఖర్ వెంపటి
4) అశోక్ కుమార్ టాండన్

4. 2017 జూన్ 2న నిర్వహించిన సెయింట్ పీటర్స్‌బర్గ్ ఇంటర్నేషనల్ ఎకనమిక్ ఫోరమ్‌కు అతిథి దేశంగా కింది వాటిలో దేన్ని ఆహ్వానించారు?
1) అమెరికా 2) జపాన్
3) భారత్ 4) సింగపూర్

5. 2017 జూలై 1న టెడ్రోస్ అధనోమ్ గెబ్రేసస్ ప్రపంచ ఆరోగ్య సంస్థ డెరెక్టర్ జనరల్‌గా బాధ్యతలు చేపట్టారు. ఆయన ఏ దేశానికి చెందినవారు?
1) నైజీరియా 2) ఇథియోపియా
3) ఈజిప్ట్ 4) అల్జీరియా

6. 2017 మేలో ఫోర్బ్స్ మేగజైన్ విడుదల చేసిన టాప్ టెన్ గ్లోబల్ కన్జ్యూమర్ ఫైనాన్షియల్ సర్వీసెస్ కంపెనీల జాబితాలో స్థానం దక్కించుకున్న ఏకైక భారతీయ కంపెనీ ఏది?
1) రిలయన్స్ కేపిటల్
2) ఇండియా బుల్స్ 3) హెచ్‌డీఎఫ్‌సీ
4) బజాజ్ కేపిటల్

7. ఫోర్బ్స్ టాప్‌టెన్ గ్లోబల్ కన్జ్యూమర్ ఫైనాన్షియల్ సర్వీసెస్ కంపెనీల జాబితాలో అగ్రస్థానం దక్కించుకున్న కంపెనీ?
1) అమెరికన్ ఎక్స్‌ప్రెస్
2) వీసా 3) మాస్టర్ కార్డ్
4) కేపిటల్ వన్ ఫైనాన్షియల్

8. భారత్‌లో అత్యంత పొడవైన ధోలా-సాదియా వంతెనను (9.15 కి.మీ.) ఏ నదిపై నిర్మించారు?
1) గంగ 2) గోదావరి
3) నర్మద 4) బ్రహ్మపుత్ర

9. ఏటా ఏప్రిల్ 24వ తేదీని ఏ దినంగా నిర్వహిస్తారు?
1) జాతీయ బాలికా శిశు దినోత్సవం
2) సివిల్ సర్వీసెస్ దినోత్సవం
3) జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం
4) జాతీయ సాంకేతిక దినోత్సవం

10. 2017 మేలో 'డేన్ డేవిడ్ పురస్కారం' ఏ భారతీయ శాస్త్రవేత్తకు లభించింది?
1) శ్రీనివాస్ కులకర్ణి
2) సందీప్ చక్రబర్తి
3) సోమ్‌నాథ్ భరద్వాజ్
4) తను పద్మనాభన్

11. 2017 మేలో ఇరాన్ అధ్యక్షుడిగా రెండోసారి ఎవరు ఎన్నికయ్యారు?
1) ఇబ్రహీం రైసీ 2) అహ్మదీ నెజాద్
3) హసన్ రౌహానీ 4) అబ్దుల్ హమీద్

12. ఐక్యరాజ్యసమితి 2011-2020 దశాబ్దాన్ని ఏ విధంగా గుర్తించింది?
1) అక్షరాస్యత దశాబ్ది
2) జీవ వైవిధ్య దశాబ్ది
3) పేదరిక నిర్మూలన దశాబ్ది
4) నిరాయుధీకరణ దశాబ్ది

13. కేవలం ఐదు రోజుల వ్యవధిలో ప్రపంచంలోనే ఎత్తైన ఎవరెస్ట్ శిఖరాన్ని రెండుసార్లు అధిరోహించిన తొలి మహిళగా చరిత్ర సృష్టించిన పర్వతారోహకురాలు ఎవరు?
1) అరుణిమా సిన్హా 2) బచేంద్రి పాల్
3) సంతోష్ యాదవ్ 4) అన్షు జంసేన్‌పా

14. 2017 మేలో కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ (కాగ్) వెల్లడించిన గణాంకాల ప్రకారం ఆదాయ వృద్ధిరేటులో అగ్రస్థానంలో నిలిచిన రాష్ట్రం?
1) గుజరాత్ 2) పశ్చిమబెంగాల్
3) ఆంధ్రప్రదేశ్ 4) తెలంగాణ

15. 44వ జీ 7 సదస్సును 2018లో ఏ దేశంలో నిర్వహిస్తారు?
1) ఫ్రాన్స్ 2) జర్మనీ
3) కెనడా 4) జపాన్





16. సూపర్ కాప్‌గా పేరొందిన కేపీఎస్ గిల్ ఇటీవల మరణించారు. ఆయన ఏ రాష్ట్ర మాజీ డీజీపీ?
1) రాజస్థాన్ 2) జమ్ము-కశ్మీర్
3) హరియాణా 4) పంజాబ్

17. అమెరికాలో అప్పీళ్ల కోర్టు న్యాయమూర్తిగా ఇటీవల నియమితుడైన భారతీయ అమెరికన్ ఎవరు?
1) రో ఖన్నా 2) రాజా కృష్ణమూర్తి
3) అమూల్ థాపర్
4) వివేక్ మూర్తి

18. హిందూ మహాసముద్రంలో చాగోస్ దీవులపై ఏ రెండు దేశాల మధ్య దీర్ఘకాలికంగా ఆధిపత్య పోరు కొనసాగుతోంది?
1) చైనా, జపాన్
2) మాల్దీవులు, ఫ్రాన్స్
3) శ్రీలంక, ఫ్రాన్స్ 4) మారిషస్, యూకే

19. 2017 మార్చి 31తో ముగిసిన ఆర్థిక సంవత్సరంలో భారత్‌లో అత్యంత లాభదాయక ప్రభుత్వ రంగ సంస్థ ఏది?
1) ఐఓసీ 2) ఓఎన్‌జీసీ
3) హెచ్‌పీసీఎల్ 4) బీపీసీఎల్

20. 2016-17లో ప్రైవేట్ రంగ కంపెనీల్లో అత్యధిక లాభదాయక కంపెనీ ఏది?
1) టీసీఎస్ 2) రిలయన్స్ ఇండస్ట్రీస్
3) విప్రో 4) ఇన్ఫోసిస్

21. జామియా మిలియా ఇస్లామియా విశ్వవిద్యాలయం తొలి మహిళా చాన్స్‌లర్‌గా ఇటీవల ఎవరు నియమితులయ్యారు?
1) సునయన సింగ్ 2) మీరా కుమార్
3) నజ్మా హెప్తుల్లా 4) మీనాక్షి లేఖి

22. జాతీయ షెడ్యూల్డ్ కులాల కమిషన్ చైర్మన్‌గా ఇటీవల ఎవరు నియమితులయ్యారు?
1) రాంశంకర్ కథేరియా
2) ఎల్. మురుగన్ 3) కె. రాములు
4) యోగేంద్ర పాశ్వాన్

23. మరియానో రజోయ్ ఏ దేశ ప్రధాని?
1) ఫ్రాన్స్ 2) ఇటలీ
3) స్పెయిన్ 4) ఇజ్రాయెల్

24. గోవును జాతీయ జంతువుగా ప్రకటించాలని ఏ హైకోర్టు సూచించింది?
1) కేరళ హైకోర్టు
2) అలహాబాద్ హైకోర్టు
3) గుజరాత్ హైకోర్టు
4) రాజస్థాన్ హైకోర్టు

25. 70వ కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో ప్రతిష్టాత్మక 'పామ్ డీ ఓర్' పురస్కారాన్ని 'ది స్క్వేర్' చిత్రం గెలుచుకుంది. ఈ సినిమా ఏ దేశానికి చెందింది?
1) ఇరాన్ 2) దక్షిణ కొరియా
3) స్వీడన్ 4) పోలాండ్

26. 2016-17లో స్థూల దేశీయోత్పత్తి (జీడీపీ) ఎంత శాతంగా నమోదైంది?
1) 7.1 2) 7.5
3) 8.1 4) 8.2

27. 2017 జూన్ 1న పారిస్ వాతావరణ ఒప్పందం నుంచి వైదొలగుతున్నట్లు ప్రకటించిన దేశం ఏది?
1) చైనా 2) అమెరికా
3) జర్మనీ 4) మెక్సికో

28. తమిళనాడులో కుడంకుళం అణు విద్యుత్ ఉత్పత్తి కేంద్రంలోని 5, 6 యూనిట్ల నిర్మాణానికి ఇటీవల ఏ దేశం అంగీకరించింది?
1) ఫ్రాన్స్ 2) యూకే
3) జపాన్ 4) రష్యా

29. ఏ దేశ ప్రధాని అధికార నివాస భవనాన్ని 'మంకోలా ప్యాలెస్' అని పిలుస్తారు?
1) కెనడా 2) అర్జెంటీనా
3) ఐస్‌లాండ్ 4) స్పెయిన్

30. 2017 జూన్ 1న 18వ భారత్ - రష్యా వార్షిక సదస్సును రష్యాలోని ఏ నగరంలో నిర్వహించారు?
1) మాస్కో 2) వ్లాదివోస్తాక్
3) సెయింట్ పీటర్స్‌బర్గ్
4) ఎకాతెరిన్‌బర్గ్

31. 2018 డిసెంబర్‌లో ఐక్యరాజ్య సమితి వాతావరణ మార్పు సదస్సును ఏ దేశంలో నిర్వహిస్తారు?
1) పోలాండ్ 2) దక్షిణాఫ్రికా
3) కొలంబియా 4) పెరూ

32. అమెరికాలో నిర్వహించిన 2017 స్క్రిప్స్ నేషనల్ స్పెల్లింగ్‌బీ పోటీల్లో విజేతగా నిలిచిన భారత సంతతికి చెందిన బాలిక?
1) శ్రీనిధి గోపాల్ 2) అనన్య వినయ్
3) కావ్య శివశంకర్
4) మీరా దెథియా

33. 2017 మేలో మాస్కో గ్రాండ్ ప్రి చెస్ టోర్నమెంట్‌ను గెలుచుకున్న క్రీడాకారుడెవరు?
1) పెంటేల హరికృష్ణ (భారత్)
2) పీటర్ స్విడ్లర్ (రష్యా)
3) అనీష్ గిరి (నెదర్లాండ్స్)
4) డింగ్ లీరెన్ (చైనా)

34. 2017 ఫెడరేషన్ కప్ ఫుట్‌బాల్ టైటిల్‌ను ఏ జట్టు గెలుచుకుంది?
1) బెంగళూరు ఎఫ్‌సీ
2) మోహన్ బాగాన్
3) చర్చిల్ బ్రదర్స్ 4) చెన్నై సిటీ

35. 2017 మేలో నాలుగు దేశాల వన్డే టోర్నీలో ఏ దేశ మహిళా క్రికెట్ జట్టు విజేతగా నిలిచింది?
1) దక్షిణాఫ్రికా 2) ఇంగ్లండ్
3) భారత్ 4) ఆస్ట్రేలియా

36. 2017 సంవత్సరానికి 'సియట్ ఇంటర్నేషనల్ క్రికెట్ ఆఫ్ ది ఇయర్' అవార్డు గెలుచుకున్న భారత క్రీడాకారుడెవరు?
1) విరాట్ కోహ్లీ
2) రవిచంద్రన్ అశ్విన్
3) రవీంద్ర జడేజా 4) చెతేశ్వర్ పుజార

37. 2017 మేలో మాల్దీవుల్లో నిర్వహించిన దక్షిణాసియా బాస్కెట్‌బాల్ చాంపియన్‌షిప్‌లో విజేతగా నిలిచిన జట్టు?
1) నేపాల్ 2) భారత్
3) బంగ్లాదేశ్ 4) శ్రీలంక

38. 2017 మేలో మొనాకో గ్రాండ్ ప్రి ఫార్ములా వన్ టైటిల్‌ను ఎవరు గెలుచుకున్నారు?
1) సెబాస్టియన్ వెటెల్
2) కిమీ రైకోనెన్
3) లూయిస్ హామిల్టన్
4) నికో రోస్‌బర్గ్

39. 2017 సుదిర్మన్ కప్ బ్యాడ్మింటన్ మిక్స్‌డ్ టీమ్ చాంపియన్‌షిప్ విజేత?
1) చైనా 2) ఇండోనేసియా
3) దక్షిణ కొరియా 4) భారత్

40. స్వదేశీ పరిజ్ఞానంతో తయారు చేసిన పృథ్వీ-2 క్షిపణిని ఇటీవల భారత సైన్యం విజయవంతంగా పరీక్షించింది. ఈ క్షిపణి ఎన్ని కిలోమీటర్ల పరిధిలోని లక్ష్యాలను ఛేదించగలదు?
1) 350 కి.మీ. 2) 500 కి.మీ.
3) 700 కి.మీ. 4) 290 కి.మీ.

సమాధానాలు


1) 1	2) 2	3) 3	4) 3	5) 2
6) 3	7) 1	8) 4	9) 3	10) 1
11) 3	12) 2	13) 4	14) 4	15) 3
16) 4	17) 3	18) 4	19) 1	20) 2
21) 3	22) 1	23) 3	24) 4	25) 3
26) 1	27) 2	28) 4	29) 4	30) 3
31) 1	32) 2	33) 4	34) 1	35) 3
36) 2	37) 2	38) 1	39) 3	40) 1

స్వతంత్ర భారత తొలి మంత్రి వర్గం

ఇటీవల భారత్ 71వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని జరుపుకొంది. ఈ సందర్భంగా స్వతంత్ర భారత్‌లో తొలి కేబినెట్ మంత్రులు, వారు నిర్వహించిన శాఖలను పరిశీలిద్దాం.

1947 ఆగస్టు 15న జవహర్‌లాల్ నెహ్రూ ప్రధానిగా 14 మందితో కూడిన కేబినెట్ ఏర్పడింది.

జవహర్ లాల్ నెహ్రూ: ప్రధానమంత్రి, విదేశీ వ్యవహారాలు, కామన్వెల్త్ వ్యవహారాలు, శాస్త్రీయ పరిశోధన
సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్: ఉపప్రధాని, హోం, సమాచార ప్రసార శాఖ, రాష్ట్రాలు
రాజేంద్రప్రసాద్: ఆహారం, వ్యవసాయ శాఖ
మౌలానా అబుల్ కలాం ఆజాద్: విద్యాశాఖ
జాన్ మతాయ్: రైల్వే, రవాణా శాఖ
సర్దార్ బల్దేవ్ సింగ్: రక్షణ శాఖ
జగ్జీవన్ రామ్: కార్మిక శాఖ
సి.హెచ్. బాబా – వాణిజ్యం
రఫీ అహ్మద్ కిద్వాయ్: కమ్యూనికేషన్స్
రాజ్‌కుమారి అమృత్ కౌర్: ఆరోగ్యం
బి.ఆర్. అంబేద్కర్: న్యాయశాఖ
ఆర్.కె. షణ్ముఖం చెట్టి: ఆర్థిక శాఖ
శ్యామప్రసాద్ ముఖర్జీ: పరిశ్రమలు
ఎన్.వి. గాడ్గిల్: గనులు, ఇంధనం



The synonym of Evidence is:



K. Lalitha Bai
Subject Expert

MODEL QUESTIONS

Directions (Q.No. 1 - 5): Read each sentence to find out whether there is any grammatical mistake /error in it. The error, if any, will be in one part of the sentence, mark the number of that part with error as your answer. If there is 'No error', mark (5) as your answer.

1. The arbitrary manner in which the Radcliffe Award drew up (1)/ the border lead to confusion and chaos (2)/ in determining what would be India (3)/ and what would be Pakistan. (4)/ No error (5)

2. The Central government has asked all firms to sell (1)/ Smartphone handsets in the country to share details of the processes they follow (2)/ to ensure there is no possibility (3)/ of data thefts or leakages from their devices. (4)/ No error (5)

3. The students of Tamil Nadu feel that the recent ordinance of the State government (1)/ to exempt Tamil Nadu from NEET this year (2)/ was merely political bargaining chip (3)/ which would affect the lives and careers. (4)/ No error (5)

4. The most frightening aspect of malnutrition (1)/ is that it was likely (2)/ to cause permanent damage (3)/ to the brain. (4)/ No error (5)

5. This summary highlight (1)/ some information (2)/ already included (3)/ in the prospectus. (4)/ No error (5)

Directions (Q.No. 6-10): Rearrange the following six sentences (A), (B), (C), (D), (E) and (F) in a proper sequence to form a meaningful paragraph and then answer the questions given below.

A) Five minutes from the Golden Temple, the Town Hall now houses the memories and history of the life and times that scarred two nations as they were born.

B) In the massively disruptive event that was the splitting of India and Pakistan in 1947.

C) August 17, 2017, is when the Museum begins its formal existence, for it is 70 years to the date that the process of partition was announced in 1947, rendering millions homeless and nationless overnight.

D) A strange amnesia and loss and lack of memory appear to be partly addressed by the Partition Museum, now formally open in Amritsar.

E) The trauma has diminished in memory for newer generations of Indians and Pakistanis even as it continues to be a life changing, nightmare inducing thought for those who lived through it.

F) Eighteen million lives were disrupted, people died, women were raped, plundered, displaced, and in many cases, dehumanized.

6. What is the FIRST sentence after rearrangement?
1) A 2) B 3) C 4) D 5) F

7. What is the THIRD sentence after rearrangement?
1) A 2) B 3) C 4) E 5) F

8. What is the FOURTH sentence after rearrangement?
1) A 2) B 3) D 4) E 5) F

9. What is the FIFTH sentence after rearrangement?
1) A 2) B 3) C 4) D 5) F

10. What is the LAST sentence after rearrangement?
1) A 2) B 3) C 4) D 5) F

Directions (Q.No 11-15): Each question below has a blank/ two blanks, each blank indicating that something has been omitted. Choose the word/ set of words from the five options for each blank that best fits the meaning of the sentence as a whole.

11. The ____ of the museum have now received ____documents.
1) curators, ample
2) caretakers, deficit
3) warden, surplus
4) steward, additional
5) guardian, extra

12. A parade of prominent Republicans and US ally Britain also ____ Trump, leaving him increasingly ____after his comments on Tuesday.
1) censure; remote
2) chided; lonely
3) scolded; inaccessible
4) reproach; secluded
5) rebuked; isolated

13. He would face ____ action for ____ in anti-party activities if he goes ahead with his protest.
1) stern, inviting
2) disciplinary; indulging
3) rigorous; propagating
4) violent; performing
5) necessary; getting

14. The Indian Medical Association has sent a three-member team to ____the BRD hospital ____and submit a report.
1) probe; irregularity
2) examine; victims
3) investigate; fatalities
4) inspect; loss
5) study; wounds

15. The speaker ____ his presentation by narrating jokes.



BANK
POs, Clerks *Special*
English Language

1) invigorated 2) vitalized
3) fatigued 4) exhausted
5) delivered

Directions (Q.No. 16 - 20) Read the following passage carefully and answer the questions given below it. Certain words have been printed in bold to help you locate them while answering some of the questions.

Given the widespread acceptance of the image of the ocean depths as **serene** and undisturbed, it is surprising that researchers initially greeted the **evidence** for powerful deep-sea storms and dynamic currents with disbelief. The earliest arguments in support of the **existence** of such powerful deep-sea currents were based on models of ocean circulation derived from hydrodynamic theory. Because the density of cold water is greater than that of warm water, cold water tends to sink. Thus, near the poles, the chilly water sinks, in theory, this sinking should create powerful, regular deep-sea currents flowing from the poles toward the warm equatorial regions.

16. The topic narrated in the passage is about ____
1) Ocean circulation
2) Corroboration
3) Deep sea currents
4) Theory of dynamics
5) Oceanography

17. Which statement is true according to the passage?
a) Deep-sea storms and dynamic currents came as a rude shock to the researchers.
b) Earlier arguments in support were ruled out.
1) Only a 2) Only b
3) Both a & b 4) Neither a nor b
5) Either a or b

18. The synonym of Evidence is:
1) Induction 2) Seduction
3) Procrastination
4) Stimulation 5) Confirmation

19. The antonym of Serene is:
1) Bustling 2) Tranquil
3) Pristine 4) Immaculate
5) Content

20. The antonym of Existence is:
1) Reality 2) Survival
3) Continuation
4) Extinction 5) Fossil

Directions: (Q.No. 21- 25) Which of the phrases (1), (2), (3), and (4) given below each sentence should replace the phrase underlined in the sentence to make it grammatically correct? If there is no error mark (5) No correction required as your answer.

21. Devotees of Salman Rushdie's maintained that his writing has all the qualities found in the highest order of Indian writers.
1) Rushdie's maintained that his writing have
2) Rushdie's maintained that his writing had
3) Rushdie maintained that his writing has
4) Rushdie maintained that his writing had
5) No correction required

22. Drinking milk enriched with vitamin D may significantly reduce the risk of rickets and also aid for sufferers of heart disease.
1) reduce risk of rickets and aid for
2) reduces the risk of rickets and also aid for
3) reduce the risk of rickets and aid
4) reduce the risk of rickets and aid for
5) No correction required

23. Many of these environmentalists proclaim to save nothing less than the planet itself.
1) to save nothing lesser than
2) that they are saving nothing lesser than
3) to save nothing less
4) that they save nothing less than
5) No correction required

24. Generally, in the fine print of insurance documents lies the clauses that make a fool out of the gullible consumer.
1) lies the clause that make a fool
2) lie the clauses that makes a fool
3) lie the clauses that make a fool
4) lies the clauses that makes fools
5) No correction required

25. The expedition did not enter the Himalayas because it believed that to do it endangers the team and might cause fatal injuries.
1) doing so would endanger
2) to do it is endangering
3) doing is endanger
4) doing it endangers
5) No correction required

Directions (Q.No. 26-35): In the following passage there are blanks, each of which has been numbered. These numbers are printed below the passage and against each, five words/ phrases are suggested, one of which fits the blank appropriately. Find out the appropriate word/ phrase in each case and mark your answer.

The Union Cabinet has ___ (26) a new policy for expanding and___ (27) metro rail services in cities across India. This is the first such policy document ____(28) by the Centre ___ (29) metro rail operations began in Delhi in 2002. The 14-page document approved on Wednesday has seven key points, of which the ___ (30) significant is the one on funding pattern. The policy gives a ___(31) boost to private players by making private participation __(32) for all the three funding options - be it a public-private partnership (PPP) model with central ___(33) under the Viability Gap Funding scheme of the Finance Ministry, a grant ___(34) the Centre under which 10% of the project cost would be given as a lump sum, or a 50:50 ___(35) sharing model between the Central and State governments.

26. 1) approved 2) accepted
3) standard 4) agreed
5) official

27. 1) adapting 2) regulating
3) flexible 4) variable
5) changing

28. 1) prepared 2) arranged
3) equipped 4) organized
5) ready

29. 1) while 2) for 3) as
4) since 5) from

30. 1) many 2) most 3) much
4) very 5) all

29. 1) robust 2) tough 3) big
4) strong 5) healthy

32. 1) binding 2) enforced
3) forced 4) compelling
5) mandatory

33. 1) assurance 2) supervision
3) prejudice 4) assistance
5) forceful


34. 1) of 2) for 3) with
4) from 5) since

35. 1) partner 2) equity
3) associate 4) pair
5) just

KEY

1) 2	2) 1	3) 3	4) 2	5) 1
6) 4	7) 2	8) 4	9) 1	10) 3
11) 1	12) 5	13) 2	14) 3	15) 1
16) 3	17) 1	18) 5	19) 1	20) 4
21) 4	22) 3	23) 4	24) 3	25) 1
26) 1	27) 2	28) 1	29) 4	30) 2
31) 3	32) 5	33) 4	34) 4	35) 2


ఈ రెండు బొమ్మల మధ్య ఉన్న 5 తేడాలను గుర్తించండి





ఇక్కడ వస్తున్న వ్యక్తి పౌండ్ నుండి బయటకు వచ్చే దారి చూపండి.

కింద ఇచ్చిన బొమ్మను రెండవ భాగం పూరించండి.



నాన్నా చెప్పవా?

శనిగ్రహపు వలయాలు ఎంత మందంగా ఉంటాయి?



మన సౌరమండలంలో భూమి తరువాత చాలా అందంగా కనిపించే గ్రహం శనిగ్రహమని కొందరు అంటుంటారు. ఈ గ్రహపు అందమంతా దీని వలయాల్లోనే ఉంది అనడంలో సందేహం లేదు. సౌరమండలంలో రెండవ అతి పెద్ద గ్రహమైన శని సూర్యుడి నుంచి సుమారు 887 కోట్ల మైళ్ల దూరంలో ఉంది. ఇది సూర్యుడి చుట్టూ ఒక పరిభ్రమణం పూర్తిచేయడానికి 291/2 సంవత్సరాల సమయం తీసుకుంటుంది. ఈ గ్రహపు వ్యాసం74,000 మైళ్లు. అది మన భూమి వ్యాసంకన్నా 9 రెట్లు ఎక్కువ. 95 భూగోళాల ద్రవ్యరాశితో ఉండే ఈ మహా గ్రహానికి సైజుకి తగినట్లుగానే 60కి పైగా ఉపగ్రహాలు కూడా ఉన్నాయి. శని గ్రహం చుట్టూ ఈ ఉపగ్రహాలేగాక ... ఓ చిన్న గులకరాయి సైజు మొదలుకొని ఓ పెద్ద ఇల్లంత సైజు దాకా ఉండే లక్షలాది శకలాలు కూడా పరిభ్రమిస్తూ ఉన్నాయి. గిర గిరా తిరుగుతూ ఉండే ఈ శకలాలన్నీ కలసి మనకు అందమైన వలయాల్లాగా కనిపిస్తుంటాయి. శని గ్రహం చుట్టూ కనిపించే ఈ వలయాల్లోని ఖగోళ శకలాలు అడ్డంగా 1,70,500 మైళ్లదాకా వ్యాపించి ఉంటే, నిలువుగా కేవలం 10 మైళ్ల మందంతో మాత్రమే ఉన్నాయి. గతంలో ఎన్నడో శని గ్రహానికి చెందిన ఉపగ్రహాల్లో రెండు గాని, లేదాఅంతకన్నా ఎక్కువగాని పరస్పరం ఢీ కొట్టుకోవడం వల్ల ఈ శకలాలు రూపొంది ఉండవచ్చని శాస్త్రజ్ఞులు భావిస్తున్నారు.

మీకు తెలుసా?



ఢాకా నగరంలో చదరపు కిలోమీటర్‌కు 44,500 జనసాంద్రత ఉంటుంది. ఈ భూమిపై అత్యంత రద్దీగా ఉండే నగరం ఢాకా



ఈజిప్టుకన్నా సూడాన్‌లో ఎక్కువ పిరమిడ్‌లు ఉన్నాయి



ఆస్తిని కాపాడుకోవడంకోసం ఎవరినైనా చంపడానికి టెక్సాస్‌లో చట్టం అనుమతిస్తుంది

గుర్తించండి

కింద ఇచ్చిన బొమ్మల పేర్లు పక్కన ఇచ్చిన గళ్లలో ఎక్కడ ఉన్నాయో గుర్తించండి.


root	k	r	l	i	z	a	r	d	z
hike	r	n	e	k	c	i	h	c	g
nail	e	d	q	a	h	i	z	z	n
lizard	k	a	x	e	s	z	k	d	o
donkey	c	x	m	e	c	t	n	o	y
crayon	a	s	s	k	a	o	a	n	a
chicken	r	r	u	i	n	o	i	k	r
cracker	c	e	w	h	w	r	l	e	c
	k	f	o	r	x	q	u	y	d

దారి చూపండి

క్యారట్ లోపలి నుంచి గేటు బయటికి రావడానికి అక్కడ ఉన్న మూడు దారుల్లో నుండి ఏ దారిలో రావాలో దారి చూపండి.



అంకెలు కలపండి.. రంగులు వేయండి



ఆధునిక పరిజ్ఞానంతో వేగంగా సేవలు

- ఇన్‌చార్జి కలెక్టర్ రవీందర్‌రెడ్డి
- అధికారులకు ఈ–లర్నింగ్ శిక్షణ ప్రారంభం



కార్యక్రమంలో మాట్లాడుతున్న కలెక్టర్ రవీందర్‌రెడ్డి

డిచ్‌పల్లి(నిజామాబాద్ రూరల్): ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ప్రజల సమస్యలను పరిష్కరించం, వారికి అవసరమైన సేవలను పారదర్శకంగా మరింత వేగంగా అందించే అవకాశం ఉంటుందని ఇన్‌చార్జి కలెక్టర్ రవీందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం తెలంగాణ యూనివర్సిటీలోని కంప్యూటర్ సైన్స్ కళాశాలలో జిల్లా, డివిజన్, మండల, క్షేత్రస్థాయి అధికారులకు సమగ్ర ఆన్‌లైన్ ఆధునిక మాడ్యూల్స్ ఆరంభ శిక్షణ(కమ్మిట్)లో భాగంగా చివరి అంచు కార్యక్రమ నిర్వాహకుల ఈ–లర్నింగ్ ట్రెనింగ్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. 15 మాడ్యూల్స్‌లో ఈ శిక్షణను మూడు రోజులపాటు నిర్వహిస్తారన్నారు. శిక్షణలో నిపుణులు తెలిపే అంశాలను చక్కగా అర్థం చేసుకుని నిష్ణాతులై ప్రజలకు వేగవంతమైన సేవలు అందించేలా కృషి చేయాలన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తుందన్నారు. కొత్త, కొత్త పథకాలను వినూత్నంగా అమలు చేసేందుకు నిధులను మంజూరు చేస్తున్నందున నిజమైన అర్హులైన లబ్ధిదారులకు చేరవేసేందుకు పారదర్శకంగా విధులు నిర్వహించాలన్నారు. ఉన్నతాధికారులు, సిబ్బంది ప్రజల ఆశయాలకు, కోరికలకు అనుగుణంగా పని చేయాలన్నారు. ప్రజలు తమ సమస్యలను విన్నవించినప్పుడు శ్రద్ధగా విని పరిష్కరించడంలో ముందుండాలన్నారు. ఆఫీసుకు వస్తే సమస్యలు పరిష్కారమవుతాయనే భావన ప్రజల్లో కలిగేలా పని చేయాలన్నారు. సహ చట్టంలో ఆర్జిదారుడికి అడిగిన 24 గంటల్లో సమాచారాన్ని అందించడంలో ముందుండాలని, దరఖాస్తు చేస్తే వెంటనే ఇవ్వాలా.. అనే ఇగో ఉండకూడదని సూచించారు. మనం కూడా ప్రజల్లో ఒక భాగమనే విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. ప్రజల కోసమే అధికారులు తప్ప అధికారుల కోసం ప్రజలు లేరన్నారు. సర్వీస్‌లో మనకుండే సమస్యల్లాగే ప్రజలకు ఉంటాయన్నారు. కొత్త టెక్నాలజీని ఉపయోగించుకుని ఎప్పటికప్పుడు అప్‌డేట్ కావాలన్నారు. శిక్షణలో డీఈవో నాంపల్లి రాజేశ్, సీపీవో శ్రీరాములు, డీఆర్‌డీవో వెంకటేశ్వర్లు, ఈ–డిస్ట్రిక్ట్ మేనేజర్, డీఎస్‌వో, జీఎండీఐసీ, జిల్లా, డివిజన్, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

‘అమ్మ’కు అలంకరణ



కామారెడ్డి క్రైం: పట్టణంలోని విద్యానగర్ కాలనీలో గల షిరిడీసాయి నిలయం ఆవరణలో ఉన్న సంతోషిమాత ఆలయంలో శ్రావణ మాస ఆఖరి శుక్రవారం సందర్భంగా ప్రత్యేక పూజలు చేశారు. వేకువజాము నుంచే ప్రత్యేక హారతులు, సంతోషిమాతకు గాజుల అలంకరణ, 56 రకాల నైవేద్యాలతో చప్పన్‌భోగ్ నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి సంతోషిమాతకు మొక్కులు తీర్చుకున్నారు. భక్తుల తాకిడితో ఆలయం కిటకిటలాడింది.

కాలినడకన ‘సదన్’కు కలెక్టర్


పిల్లలతో మాట్లాడుతున్న కలెక్టర్ యోగితారాణా

డిచ్‌పల్లి(నిజామాబాద్ రూరల్): బదిలీపై వెళ్తున్న కలెక్టర్ యోగితారాణా శుక్రవారం ఉదయం మండల కేంద్రంలోని మావనత సదన్‌ను సందర్శించారు. ఆ సమయంలో డిచ్‌పల్లి గ్రోమోర్ సమీపంలోని రైల్వే గేటు వేయడంతో తన వాహనం నుంచి కిందకు దిగి కాలినడకన మానవత సదన్ వరకు వెళ్లారు. దారిలో ఎదురైన సదన్ పిల్లలను ఆప్యాయంగా దగ్గరకు తీసుకుని బడికి వెళ్తున్నారా లేదా అడిగి తెలుసుకున్నారు. సదన్‌కు చేరుకోగానే చిన్నారులు మమ్మీ వచ్చినవా.. అంటూ పరుగున వచ్చి యోగితారాణాను హత్తుకుపోయారు. మీరెళ్తున్నారట కదా అంటే దిగాలు పడ్డారు. పిల్లలతో ఆప్యాయంగా మాట్లాడిన కలెక్టర్ వారికి ధైర్యాన్ని చెప్పారు. ఆందోళన అవసరం లేదని, ఆత్మ విశ్వాసంతో పట్టుదలతో చదివి ఉన్నతస్థాయికి చేరుకుని ఈ మమ్మీ పేరు నిలబెట్టాలన్నారు. తాను వచ్చి వెళ్తానని ఓదార్చారు. లైజన్ అధికారి సుధాకర్‌రావు, కేర్ టేకర్ రమేశ్‌కు పలు సూచనలు చేశారు.

‘హరితహారం’ వేగం పెంచాలి

- జిల్లాలో 99 లక్షల మొక్కలు నాటాం
- కలెక్టర్ సత్యనారాయణ


అధికారులు, గ్రామస్తులతో ప్రతిజ్ఞ చేయిస్తున్న కలెక్టర్

లింగంపేట(ఎల్లారెడ్డి): రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న మూడో విడత హరితహారంలో జిల్లాలో మొక్కలు నాటడం వేగవంత చేయాలని కలెక్టర్ సత్యనారాయణ సూచించారు. శుక్రవారం ఆయన మండలంలోని భవానిపేటలో ఏర్పాటు చేసిన హరితహారంలో మొక్కలు నాటారు. కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 1.35 కోట్ల మొక్కలు నాటాలని లక్ష్యం ఉందన్నారు. కాగా నేటికి 99 లక్షల మొక్కలు నాటామన్నారు. భవానిపేట అటవీ ప్రాంతంలో 5వేల మొక్కలు నాటాలని ప్రణాళికతో మొక్కలు నాటిస్తున్నామన్నారు. ప్రభుత్వం రాష్ట్రాన్ని కరువు రహితంగా మార్చేందుకు మొక్కల పెంపకాన్ని ప్రతిష్టాత్మకంగా చేపట్టిందన్నారు. ప్రతి ఒక్కరూ ఇందులో భాగస్వాములై మొక్కలు నాటాలన్నారు. వాటిని సంరక్షించడం కూడా ముఖ్యమేఅన్నారు. వర్షాలు పడకపోవడానికి కారణం చెట్లు లేకనే అన్నారు. రైతులు పొలం గట్లపై, ఖాళీ స్థలాల్లో, గృహాల వద్ద, అటవీ ప్రాంతాల్లో, చెరువు గట్లపై విరివిగా మొక్కలు నాటాలన్నారు. మానవ మనుగడ చెట్లపైఆధారపడిఉందన్నారు.

ప్రతి ఇంటికి మరుగుదొడ్డి తప్పనిసరి..

జిల్లాలోని అన్ని గ్రామాల్లో ప్రతి ఇంటికి మరుగుదొడ్డి నిర్మించుకోవాలని కలెక్టర్ అన్నారు. జిల్లాలోని 323 జీపీలకు 107లో 100 శాతం మరుగుదొడ్ల నిర్మాణం పూర్తయినట్లు తెలిపారు. మిగతా జీపీల్లో పనులు వేగవంతం చేయాలన్నారు. సెప్టెంబర్ 25 తేదీలోపు నిర్మాణాలు పూర్తి చేసుకోవాలన్నారు. ప్రభుత్వమే అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నప్పుడు ఎందుకు సద్వినియోగం చేసుకోరని ప్రశ్నించారు. రైతుల శ్రేయస్సు కోసం ప్రభుత్వం వచ్చేసారి నుంచి ఖాతాల్లో రూ.8వేలు జమచేయనున్నట్లు తెలిపారు. జిల్లాకు రూ. 500 కోట్లు ఖర్చు అవుతుందన్నారు. ఎంపీపీ ఆసియా, జెడ్పీటీసీ శ్రీలత, సర్పంచ్ పండరి, ఎంపీటీసీ మణెవ్వ, సంజీవులు, ఉపసర్పంచ్ సత్యనారాయణ, ఆర్డీవో దేవేందర్‌రెడ్డి, ప్రత్యేకాధికారి దేవిదాస్, ఎంపీడీవో శంకర్‌రెడ్డి, తహసీల్దార్ మోతిసింగ్, ఏపీఎం శ్రీనివాస్, ఏపీవో రజని, సాయిలు, పవన్, మహేందర్ ఉన్నారు.

పిల్లలందరికీ టీకాలు వేయించాలి

జిల్లా వైద్యాధికారి వెంకట్


వ్యాక్సిన్‌ను పరిశీలిస్తున్న డీఎంహెచ్‌వో వెంకట్

నందిపేట(ఆర్మూర్): మీజిల్స్, రూబెల్లా టీకాలను తప్పకుండా వేయించాలని జిల్లా వైద్యాధికారి వెంకట్ అన్నారు. మండలంలోని అయిలాపూర్, కంఠం, వెల్మల్ గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో శుక్రవారం టీకాల పంపిణీని పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా వచ్చే నెల 25వ తేదీ వరకు కొనసాగుతుందన్నారు. 9 నెలల నుంచి 15ఏళ్ల లోపు పిల్లలందరికీ వ్యాక్సినేషన్ ఇవ్వాలని సూచించారు. వైద్య సిబ్బంది వ్యాక్సినేషన్‌లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. మండల వైద్యాధికారి రాజ్‌కుమార్, హెచ్‌ఎం మంజుల, ఉపాధ్యాయులు, వైద్య సిబ్బంది ఉన్నారు.

పాపన్న.. గౌడ కులస్తులకు మార్గదర్శకుడు

- ప్రభుత్వం నుంచి ప్రోత్సాహం
- పాపన్నగౌడ్ జయంతి సభలో ఎమ్మెల్సీ వీజీ గౌడ్


సభలో మాట్లాడుతున్న వీజీ గౌడ్

వినాయక్‌నగర్(నిజామాబాద్ అర్బన్): కిషాలాపూర్‌లో జన్మించి వీర సైనికుడిలా ముందుకు సాగి నిజాం కోటపై దండయాత్ర చేసి తెలంగాణ వీరత్వాన్ని చాటిన సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ తమ కులస్తులకు మార్గదర్శకుడిగా నిలిచారని ఎమ్మెల్సీ వీజీ గౌడ్ అన్నారు. జిల్లా కేంద్రంలోని రాజీవ్ గాంధీ ఆడిటోరియంలో శుక్రవారం పాపన్నగౌడ్ 337వ జయంతిని ఘనంగా జరిపారు. ఉత్సవ కమిటీ జిల్లా కన్వీనర్ చెరుకు లక్ష్మణ్‌గౌడ్ అధ్యక్షతన నిర్వహించగా, ఎమ్మెల్సీ వీజీ గౌడ్ ముఖ్య అతిథిగా విచ్చేశారు. పాపన్న గౌడ్ చిత్ర పటానికి పూలమాల వేసి ఘన నివాళ్పరించారు. ఆయన మాట్లాడుతూ పాపన్నగౌడ్ ఆ రోజుల్లోనే వివక్షలను ఎదురించడంతో పాటు తెలంగాణ ప్రజల మనోభావాలను గౌరవించి నిజాం ఆరాచకాలను ఎదురించి పోరాటాలు చేశారన్నారు. తెలంగాణ కులవృత్తులకు నిలయమని, వాటిని కాపాడేందుకు సీఎం కేసీఆర్ ప్రత్యేక దృష్టి సారించి నిధులు కేటాయిస్తున్నారన్నారు. గౌడ వృత్తిని కాపాడేందుకు హరితహారం ద్వారా ఈత, కర్జూరం చెట్లను లక్షల్లో సరఫరా చేస్తున్న సీఎం కేసీఆర్‌దే అని అన్నారు. ప్రజలకు స్వచ్ఛమైన కల్లును అందించాలని, కులవృత్తికి కలంకం తేవోద్దని ఆయన చెప్పారు. టీఆర్‌ఎస్ ప్రభుత్వం హయాంలో గౌడ కులస్థులు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకుని, ఐక్యంగా ముందుకు సాగి భవిష్యత్తుకు బంగారు బాట వేసుకోవాలని ఆయన సూచించారు. గౌడ సంఘం జిల్లా ప్రతినిధులు బాబాగోని నర్సాగౌడ్, రాజాగౌడ్, నారాజుగౌడ్, దుబ్బ శేఖర్‌గౌడ్, పర్ష గౌడ్, సాయాగౌడ్, మధుసూదన్‌గౌడ్, లింబాగౌడ్, శేఖర్‌గౌడ్, భరత్‌గౌడ్, శ్రీనివాస్‌గౌడ్, రాజుగౌడ్, అన్ని మండలాల అధ్యక్ష, కార్యదర్శులు పాల్గొన్నారు.





బీర్కూర్: భారత రాజ్యాంగ నిర్మాణ బాబాసాహెబ్ అంబేద్కర్ సాక్షిగా కిష్టాపూర్ గ్రామంలో పట్టపగలు వీధి దీపాలు వెలుగుతున్నాయి. ఒకవైపు ప్రభుత్వం విద్యుత్‌ను పొదుపుగా వాడాలని సూచిస్తున్నా క్షేత్రస్థాయిలో మాత్రం విరుద్ధంగా ఉంది. నిరంతరం వీధిదీపాలు వెలుగటంతో బల్బులు తరచూ కాలిపోతున్నాయి.

వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నెంబర్ : 9951907862
9705346578

ఘనంగా 'పాపన్న' జయంతి



పాపన్న చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు

బాన్సువాడ టౌన్: తెలంగాణ తొలి పోరాట యోధుడు సర్దార్ సర్వాయి పాపన్న జయంతిని శుక్రవారం బాన్సువాడలో ఘనంగా నిర్వహించారు. స్థానిక అంబేద్కర్ చౌరస్తా వద్ద ఆయన చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు ప్రవీణ్‌గౌడ్ మాట్లాడుతూ 18వ శతాబ్దంలో రాజ కుటుంబంలో జన్మించి నిరంతం బహుజనులకే రాజ్యాధికారం ఉండాలాని మొఘల్స్‌ని వ్యతిరేకించి పోరాడిన తొలి తెలంగాణ నాయకుడు సర్దార్ సర్వాయి పాపన్న అని అన్నారు. కార్యక్రమంలో బీజేపీ మండలాధ్యక్షుడు శంకర్‌గౌడ్, శ్రీనివాస్‌గౌడ్, బండి శ్రీనివాస్‌గౌడ్, బల్‌రామ్‌గౌడ్, రాజాగౌడ్, సాయాగౌడ్, విఠల్, సాయి, ప్రవీణ్, సురేష్, హన్మాగౌడ్ పాల్గొన్నారు.

న్యూస్ బాక్స్

మరుగుదొడ్ల నిర్మాణాలను పూర్తి చేయించాలి



మాట్లాడుతున్న ఎంపీడీవో భరత్‌కుమార్

బీర్కూర్: గ్రామాల్లో అసంపూర్తిగా ఉన్న వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణాలను వచ్చేనెల 25వ తేదీలోపు వందశాతం పూర్తిచేయించాలని ఎంపీడీవో భరత్‌కుమార్ సూచించారు. శుక్రవారం ఆయన బీర్కూర్, నస్రుల్లాబాద్ మండలాలకు చెందిన అన్ని గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, ఐకేపీ సీసీ, ఉపాధిహామీ ఫీల్డ్ అసిస్టెంట్లతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. నిర్మాణాల పని నత్తనడకన సాగుతున్న బరంగెడ్గి, బొప్పాస్‌పల్లి, దామరంచ గ్రామాలకు చెందిన సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. వచ్చేనెల 25లోపు వందశాతం పూర్తిచేయించి బహిరంగ మలవిసర్జన రహిత మండలాలుగా ప్రకటించుకోవాలని సూచించారు. సమావేశంలో ఈవోఆర్డీ భోజారావు, బీర్కూర్, నస్రుల్లాబాద్ మండలాల ఐపీఎ ఏపీయంలు గంగాధర్‌యాదవ్, సత్యనారాయణ, ఏపీవో మనోహర్, ఉపాధిహామీ ఈసీ హలీం అక్మల్ పాల్గొన్నారు.

మరిన్ని జోన్ వార్తలు 12వ పేజీలో

మండపాలకు అనుమతి ఉండాలి: డీఎస్పీ



మాట్లాడుతున్న డీఎస్పీ నర్సింహరావు

బాన్సువాడ టౌన్: వినాయక మండపాలకు అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని బాన్సువాడ డీఎస్పీ నర్సింహరావు అన్నారు. శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో బాన్సువాడ డివిజన్ స్థాయిలో నిర్వహించిన శాంతికమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. మండపాల నిర్వాహకులు అనుమతి కోసం పోలీస్‌స్టేషన్‌లో దరఖాస్తు ఫారాలు అందుబాటులో ఉన్నాయని, వాటిని పూర్తి చేసి స్టేషన్‌లో అందజేయాలని సూచించారు. డీజేలకు అనుమతి లేదని, ఇతరులకు ఇబ్బంది కలుగకుండా చూడాలని అన్నారు. అనంతరం ఆర్డీవో రాజేశ్వర్ మాట్లాడుతూ మండపాల నిర్వాహకులు అధికారులకు సహకరించాలని అన్నారు. బతుకమ్మ పండగకు ప్రభుత్వం డివిజన్‌లో ఉన్న లక్షా 46 వేల మంది మహిళలకు చీరలు పంపిణీ చేస్తుందని అన్నారు. పండగలను ప్రశాంతంగా జరుపుకోవాలని సూచించారు. నిమజ్జనం చేసే సమయంలో గజ ఈతగాళ్లను అందుబాటులో ఉంచుకోవాలని, బాన్సువాడలో రెండు క్రేన్లు ఏర్పాటు చేస్తామని అన్నారు. సమావేశంలో తహసీల్దార్ గోపి, సీఐ శ్రీనివాస్‌రావు, ఎంపీడీవో నగేష్, జెట్పీ కోఆప్షన్ సభ్యులు అలీమొద్దీన్‌బాబా, గ్రామపెద్దలు ఎజాస్, అంజిరెడ్డి, సాయిరెడ్డి, ముఖీద్, శంకర్‌గౌడ్, మోహన్ నాయక్, అహ్మద్ పాల్గొన్నారు.

గిడ్డంగి నిర్మాణానికి భూమి పూజ



బీర్కూర్: నస్రుల్లాబాద్ మండలంలోని సంగెం గ్రామంలో 250 మెట్రిక్ టన్నుల గిడ్డంగి నిర్మాణానికి శుక్రవారం దుర్కి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షుడు దివిటి శ్రీనివాస్‌యాదవ్ భూమిపూజ చేశారు. వ్యవసాయశాఖ మంత్రి శ్రీనివాస్‌రెడ్డి సీడీపీ నుంచి రూ.5లక్షల నిధులు మంజూరు చేశారని అన్నారు. పనులు వెంటనే పూర్తిచేయాలని కాంట్రాక్టర్‌ను అదేశించారు. కార్యక్రమంలో సొసైటీ కార్యదర్శి గంగారాం, డైరెక్టర్లు, రైతులు పాల్గొన్నారు.

సెప్టెంబర్ 1న సామూహిక సెలవు



వినతి పత్రం అందజేస్తున్న ఉపాధ్యాయులు

బాన్సువాడ టౌన్: పాత పింఛన్ విధానం సాధించడం కోసం వచ్చేనెల 1న సీపీఎస్ ఉపాధ్యాయులు సామూహిక సెలవు పెట్టనున్నట్లు సీపీఎస్ ఉద్యోగుల మండల ఉపాధ్యక్షుడు కుమారస్వామి అన్నారు. శుక్రవారం మండలంలోని బుడ్మి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలికి వినతిపత్రం అం దజేశారు. ప్రభుత్వం సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పింఛన్‌ను అమలు చేయాలని నిరసనగా సామూహిక సెలవు పెడుతున్నామన్నారు. సీపీఎస్ ఉద్యోగులు ఉమేష్, ఖదీర్, దాసరి రవీందర్, రూప్‌సింగ్, గూడ శ్రీనివాస్ పాల్గొన్నారు.

నేడు వేంకటేశ్వరాలయానికి మంత్రి పోచారం

బీర్కూర్: స్థానిక వెంకటేశ్వరాలయానికి శనివారం మధ్యాహ్నం రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి పోచారం శ్రీనివాస్‌రెడ్డి రానున్నట్లు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పెర్కశ్రీనివాస్ తెలిపారు. పవిత్ర శ్రావణ మాస చివరి శనివారం సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహిస్తారన్నారు.

నేడు 4 గ్రామాల్లో ఎంఆర్ టీకాలు

బీర్కూర్: నస్రుల్లాబాద్ మండలంలోని నాచుపల్లి, సంగెం, కాంశెట్‌పల్లి, నస్రుల్లాబాద్ గ్రామాల్లో శనివారం మిజిల్స్, రుబెల్లా వ్యాధి నిరోధక టీకాలు వేయనున్నట్లు బీర్కూర్ పీహెచ్‌సీ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ దిలిప్‌కుమార్ తెలిపారు. అలాగే శుక్రవారం ఆయన మండలంలోని దామరంచ, చించోలి, మిర్జాపూర్, మల్లాపూర్, భైరాపూర్, బరంగెడ్గి, అంకోల్ గ్రామాల్లో నిర్వహించిన ఎం.ఆర్ టీకాల కార్యక్రమాన్ని బీర్కూర్ పీహెచ్‌సీ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ దిలిప్‌కుమార్ పర్యవేక్షించారు. ఆరోగ్య, ఆశ, అంగన్‌వాడీ కార్యకర్తల సహకారంతో వందశాతం పూర్తిచేస్తామన్నారు.

బాన్సువాడ టౌన్: పట్టణంలో శనివారం ఎంఆర్ వ్యాక్సిన్ వేయనున్నట్లు హన్మాజీపేట్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు రతన్‌సింగ్ తెలిపారు. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో కూడా వేస్తామన్నారు.

ఒంటి కాలిపై నిలబడి నిరసన

బాన్సువాడ టౌన్: ఆలిండియా గ్రామీణ డాక్ సేవక్స్ యూనియన్ ఆధ్వర్యంలో తపాలా ఉద్యోగులు చేపడుతున్న నిరవధిక సమ్మె మూడో రోజుకు చేరింది. శుక్రవారం ఉద్యోగులు భాగంగా ఒంటి కాలిపై నిలబడి నిరసన వ్యక్తం చేశారు. నాయకులు సాయినాథ్, తపాలా ఉద్యోగులు రంగారావు, రాజులు, అభిలాష్ ఉన్నారు.

12



మన జుక్కల్

సాక్షి కామారెడ్డి

శనివారం | ఆగస్టు | 19 | 2017

వెండితెర



బాన్సువాడ

ఫిదా :
మహేశ్వరి (బాన్సువాడ)
గౌతమ్ నంద: వెంకటేశ్వర
11.15, 2.15, 6.15, 9.15

జుక్కల్

ఫిదా : పరమేశ్వరి (బిచ్కుంద),
ఫిదా : వెంకటేశ్వర(పిట్లం) 11.15, 2.15, 6.15, 9.15

ఘనంగా 'పాపన్న'జయంతి



నిజాంసాగర్: పాపన్న జయంతిని నిర్వహిస్తున్న నాయకులు



పాపన్నగౌడ్ జయంతి నిర్వహిస్తున్న గౌడ్‌లు

నిజాంసాగర్: మండల కేంద్రంలోని సీడీసీ కార్యాలయం ఆవరణలో శుక్రవారం సర్వాయి పాపన్న గౌడ్ జయంతిని నిర్వహించారు. గౌడ సంఘం ఆధ్వర్యంలో గౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళులర్పించారు. గౌడ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రమేశ్‌గౌడ్, గౌడసంఘం మండ ల అధ్యక్షుడు లింగాగౌడ్, సభ్యులు సంగమేశ్వర్‌గౌడ్, సత్యాగౌడ్, ఎల్లాగౌడ్, రాజుగౌడ్, శ్రీనివాస్‌గౌడ్, రాజుగౌడ్ పాల్గొన్నారు.

పిట్లం: మండల కేంద్రంలోని పండిత్ జవహర్‌లాల్ నెహ్రూ విగ్రహం వద్ద గౌడ సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ జయంతిని నిర్వహించారు. ముందుగా పాపన్నగౌడ్ చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో గౌడ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు నర్సాగౌడ్, మండల గౌడ సంఘం అధ్యక్షుడు దస్తాగౌడ్, మాజీ ఎంపీపీ మహిపాల్ గౌడ్, సాక్షర భారత్ మండల కో ఆర్డినేటర్ రవిగౌడ్, సంగాగౌడ్, శ్రీనివాస్‌గౌడ్, రామాగౌడ్, రమణగౌడ్, శేకర్‌గౌడ్, లక్ష్మగౌడ్, సత్యంగౌడ్, రమణగౌడ్, శంకర్‌గౌడ్ పాల్గొన్నారు.

Zone Guide

విద్యార్థులకు మీజిల్స్, రూబెల్లా టీకాలు

పిట్లం: స్థానిక ప్రభుత్వం ఆస్పత్రిలో శుక్రవారం మీజిల్స్, రూబెల్లా వ్యాక్సిన్ వేశామని పిట్లం ప్రభుత్వ ఆస్పత్రి వైద్యుడు నరేందర్ తెలిపారు. 9 నెలల నుంచి 15 ఏళ్ల ఉన్న పిల్లలు ఈ వ్యాక్సిన్ తప్పకుండా వేయించాలన్నారు. కార్యక్రమంలో వైద్యులు నాగయ్య, శివకుమార్, సుస్మితారాయ్ పాల్గొన్నారు.

నిజాంసాగర్: మండలంలోని ఆరేడ్, అచ్చంపేట, బ్రహ్మణపల్లి, ఆరేపల్లి మల్లూర్, మల్లూర్ తండాల్లోని ప్రభుత్వ పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారులకు మీజిల్స్ రుబెల్లా టీకాలు వేశారు. కార్యక్రమంలో ఆరోగ్య కార్యకర్తలు పర్వానాబేగం, సునీత, సవిత, సుజాత ఉన్నారు.

'ఆదర్శ'లో సీట్ల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం

నిజాంసాగర్: మండలంలోని అచ్చంపేట ఆదర్శ పాఠశాలలో ఖాళీగా ఉన్న సీట్ల భర్తీ కోసం దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపల్ చంద్రకళ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఖాళీగా ఉన్న సీట్లకు ఆఫ్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. ఏడో తరగతిలో 3 సీట్లు, ఎనిమిదో తరగతిలో 3, తొమ్మిదిలో 8, పదో తరగతిలో 26 సీట్ల భర్తీకి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నామని తెలిపారు. అలాగే ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో ఎంపీసీ 14, బైపీసీలో 16, సీఈసీలో 15 సీట్లు ఖాళీగా ఉన్నాయన్నారు. విద్యార్థులు ఈనెల 21వ తేదీ సాయంత్రం 5 గంటలలోగా ఆదర్శ పాఠశాలలో దరఖాస్తు ఫారాలు అందజేయాలన్నారు.

'పట్టణ స్థాయి వసతులు కల్పించడమే లక్ష్యం'

జుక్కల్: మారుమూల ప్రాంతాలకు పట్టణ వసతులు కల్పించడమే రూర్బన్ పథకం ఉద్దేశమని రూర్బన్ కేంద్ర కమిటీ సభ్యుడు కరీంమాలిక్ పేర్కొన్నారు. శుక్రవారం జుక్కల్ మండలంలో రూర్బన్ పథకంలో చేపట్టిన పనులను ఆయన పరిశీలించారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న రూర్బన్ పథకంలో భాగంగా రాష్ట్రంలో నాలుగు మండలాలను ఎంపిక చేశామన్నారు. కేంద్ర ప్రభుత్వం 30 శాతం, రాష్ట్ర ప్రభుత్వం 70 శాతం నిధులతో అభివృద్ధి పనులు చేపడుతున్నామన్నారు. మొదటి విడతలో భాగంగా జుక్కల్ మండలంలో రూ.10 కోట్ల నిధులు విడుదలయ్యాయని వాటితో మండలంలో 19 ప్రయాణ ప్రాంగణాలు, 12 గ్రామాల్లో శ్మశాన వాటికల ఏర్పాటు, ప్రభుత్వ పాఠశాలలకు ప్రహరీ నిర్మాణాలు సాగుతున్నాయని అన్నారు. పరిశీలనలో రాష్ట్ర రూర్బన్ కమిటీ పరిశీలకులు నర్సింలు, డీఆర్‌డీఏ పీడీ చంద్రమోహన్ రెడ్డి, ఎంపీడీవో చందర్‌నాయక్, ఏఈ పీఆర్ రాంజీ, ఏపీఎం రాజు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న డాక్ సేవక్‌ల సమ్మె

పిట్లం: తమ సమస్యలు పరిష్కరించాలని మండల గ్రామీణ డాక్ సెవక్‌లు చేపట్టిన సమ్మె శుక్రవారం 3వ రోజుకు చేరింది. కార్యక్రమంలో కృష్ణ, చంద్రశేఖర్, సతీశ్, మహేశ్, గంగాధర్, గౌస్, కాసీం పాల్గొన్నారు.

అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన

నిజాంసాగర్: అగ్ని ప్రమాదాల సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, నివారణ చర్యలపై విద్యార్థులకు అగ్నిమాపక అధికారులు అవగాహన కల్పించారు. శుక్రవారం మండల కేంద్రంలోని కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయంలో విద్యార్థులకు అవగాహన కల్పించారు. అగ్నిప్రమాద సమయంలో మంటలను చల్లార్చే విధానం, నివారణ చర్యలను వివరించారు. ప్రమాదంలో ఉన్నప్పుడు తొందరపాటు పడవద్దన్నారు. మంటలను చల్లార్చేందు తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అంతేకాకుండా రోడ్డు ప్రమాదంతో పాటు నీటమునిగిన బాధితులపై తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. కార్యక్రమంలో కస్తూర్బా ప్రిన్సిపల్ సరోజన ఎల్లారెడ్డి అగ్నిమాపక శాఖ ఎస్‌పీవో రాజునాయక్, సిబ్బంది గంగదాస్, రామకృష్ణ, రవీందర్‌రెడ్డి, హరిబాబు, సంతోష్ టీచర్లు తదితరులున్నారు.



ప్రమాదాలపై విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న అధికారులు

వర్షాలు కురవాలని వరుణ యాగం

నిజాంసాగర్: వర్షాలు బాగా కురవాలని శుక్రవారం నిజాంసాగర్ ప్రాజెక్టు గుల్‌దస్తా వద్ద రైస్‌మిల్ అసోసియేషన్ సభ్యులు వరుణయాగం నిర్వహించారు. నిజామాబాద్, కామారెడ్డి ఉమ్మడి జిల్లాల రైస్ మిల్లర్ యజమానులు ప్రతీఏటా ప్రాజెక్టు వద్ద వరుణయాగం, ప్రత్యేక పూజలు చేస్తున్నారు. ఈ యేడాది కూడా వర్షాలు విస్తా రంగా కురువాలని వరుణయగం, యజ్ఞం చేశారు. కార్యక్రమంలో నిజామాబాద్, కామారెడ్డి జిల్లాల రైస్ మిల్స్ అసోషియేషన్ అధ్యక్షులు దాయానంద్‌గుప్త, లింగం, సభ్యులు శ్రీనివాస్, తిమ్మానగర్ కృష్ణ, దర్శన్, జక్కాని శ్రీనివాస్‌సేట్, దుబ్బ వసంత్‌కుమార్ ఉన్నారు.



వరుణయాగం నిర్వహిస్తున్న అసోసియేషన్ సభ్యులు

సరస్వతి విగ్రహ ప్రతిష్ఠాపన

జుక్కల్: స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శుక్రవారం సరస్వతి విగ్రహాన్ని ప్రతిష్ఠించారు. విగ్రహానికి నిండు కలశాలతో విగ్రహ శుద్ధి, పసుపు, కుంకుమర్చాన చేపట్టారు. జిల్లా పీఆర్టీయూ ప్రధాన కార్యదర్శి అల్లాపూర్ కుషాల్, ఏఎంసీ చైర్మన్ సా యాగౌడ్, ఎంపీపీ బస్వంత్‌రావు షెట్కార్, జెడ్పీటీసీ సభ్యుడు మాధవరాదేశాయ్, సర్పంచ్ గంగాధర్, ప్రధానోపాధ్యాయులు బస్వంత్ రావు, నీలుపటేల్, విట్టు పటేల్ పాల్గొన్నారు.

విద్యార్థులకు దుస్తుల అందజేత

పిట్లం: మండలంలోని ధర్మారం ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు నగేశ్ శుక్రవారం విద్యార్థులకు ఏకరూప దుస్తులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం విద్యార్థులకు ఉచితంగా 60 మంది విద్యార్థులకు ఇచ్చిన దుస్తులను అందజేశామన్నారు. కార్యక్రమంలో ఎస్‌ఎంసీ చైర్మన్, సభ్యులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఇంటర్వ్యూ

మనోహర్, ఏపీవో, బీర్కూర్



అంశం : ఉపాధి హామీ

బీర్కూర్:

● హరితహారం లక్ష్యం పూర్తి చేశారా..?

■ జిల్లా అధికారులు ఉమ్మడి బీర్కూర్ మండలానికి 6లక్షల 80వేల మొక్కలు నాటాలని నిర్దేశించారు. ఇప్పటి వరకు 17 పంచాయతీల పరిధిలో 5 లక్షల 24వేల మొక్కలు నాటించాం.

● ఉపాధిహామీ కూలీలకు హరితహారం డబ్బులు ఇచ్చారా..?

■ హరితహారానికి చెందిన సుమారు రూ.కోటి 15లక్షల బిల్లుల్లో రూ.39లక్షల 60వేలు చెల్లించాం.

● కొన్ని గ్రామాల్లో వ్యక్తిగత మరుగుదొడ్ల పనులు నిలిచిపోయాయి కదా..?

■ మండలంలోని దామరంచ, బరంగెడ్గి గ్రామాల్లో వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణ పనులు ఆశించిన స్థాయిలో పూర్తికాలేదు. త్వరలోనే పూర్తిచేయిస్తాం.

● గతేడాదికి సంబంధించిన ఇంకుడు గుంతల పేమెంట్ ఎప్పటిలోగా ఇస్తారు.?

■ నస్రుల్లాబాద్ గ్రామానికి చెందిన 211 గుంతల బిల్లులు చెల్లించాం. త్వరలోనే మంజూరు రాగానే బస్వాయిపల్లి, బొప్పాస్‌పల్లి గ్రామాల బిల్లులు కూడా చెల్లిస్తాం.

● ప్రస్తుతం ఎలాంటి పనులు కొనసాగుతున్నాయి..?

■ ఉపాధిహామీలో భాగంగా పాఠశాలల్లో వంటగదులు, మరుగుదొడ్లు, హరితహారం మొక్కలకు ఫెన్సింగ్, కట్టలపై మొక్కలు నాటే పనులు కొనసాగుతున్నాయి.

● సిబ్బంది కొరత ఉందా..?

■ నెమ్లి, బరంగెడ్గి గ్రామాల్లో ఫీల్డ్ అసిస్టెంట్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. బీర్కూర్‌లో ఇద్దరు ఫీల్డ్ అసిస్టెంట్ ఉండటంతో వారిలో ఒకరిని రెండు గ్రామాలకు ఇన్‌చార్జిగా నియమించి పనులు చేపడుతున్నాం.



రామారెడ్డి: మండలంలోని సింగరాయిపల్లి గ్రామంలోని నీటి తొట్ల ను శుభ్రపరుచకపోవడంతో నీటిలో పాకురు పట్టింది. దీంతో ఈ నీటిని తాగిన పశువులు రోగాలబారిన పడుతున్నాయి.

వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నెంబర్ : 9705346576

న్యూస్ బాక్స్

మిగిలిన సీట్ల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం

నాగిరెడ్డిపేట: మండలంలోని గోపాల్‌పేట మోడల్‌స్కూల్‌లోని ఆయా తరగతుల్లో మిగిలిన సీట్ల భర్తీ కోసం అర్హులైన విద్యార్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ శ్రీలత తెలిపారు. పాఠశాలలోని పదో తరగతిలో 9సీట్లు, ఇంటర్ మొదటి సంవత్సరం ఎంపీసీలో 9సీట్లు, బైపీసీలో 40, ఎంఈసీలో 37, సీఈసీలో 15సీట్లు ఖాళీగా ఉన్నాయన్నారు. ఇంటర్ సెకండీయర్‌కు ఎంపీసీలో 33, బైపీసీలో 25, ఎంఈసీలో 40, సీఈసీలో 26సీట్లు ఖాళీగా ఉన్నాయని ఆమె వివరించారు. అర్హులైన విద్యార్థుల నుంచి ఆన్‌లైన్‌లో అఫ్‌లైన్‌లో దరఖాస్తులు స్వీకరించనున్నట్లు ఆమె చెప్పారు. ఈ నెల 23వ తేదిలోగా సమర్పించాలని ఆమె సూచించారు. కాగా సెప్టెంబర్ మొదటివారంలో పాఠశాలలో చదువుతున్న 100విద్యార్థినులకు హాస్టల్‌వసతి ప్రారంభంకానుందని తెలిపారు.

తాగునీటి ట్యాంకు విరాళం

లింగంపేట: మండలంలోని నల్లమడుగు ఉన్నత పాఠశాలకు శుక్రవారం గ్రామానికి చెందిన స్వామి వివేకానంద యూత్ సభ్యులు తాగునీటి ట్యాంకును విరాళంగా అంజేశారు. కార్యక్రమంలో హెచ్ఎం వేణుగోపాలస్వామి, విజయ్‌కుమార్, యూత్ సభ్యులు అఖిల్, రాహుల్, రాజేష్, ప్రవీణ్, మహ్మద్‌అలీ, ప్రశాంత్, ఆయాజ్, సతీష్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మరుగుదొడ్ల నిర్మాణాలను పూర్తిచేయాలి..

నాగిరెడ్డిపేట: ఈ నెలాఖరులోపు వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణాలను పూర్తి చేసుకోవాలని నాగిరెడ్డిపేట తహసీల్దార్ మత్రూనాయక్ సూచించారు. నాగిరెడ్డిపేట మండలంలోని ఆత్మకూర్‌లో శుక్రవారం వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణాలపై శుక్రవారం నిర్వహించిన అవగాహన సమావేశంలో ఆయన మాట్లాడారు. గ్రామంలోని ప్రతిఇంటి వద్ద మరుగుదొడ్లను నిర్మించుకోవాలన్నారు. గ్రామంలో 170 మరుగుదొడ్లు నిర్మించాల్సి ఉండగా ప్రస్తుతానికి 109 మంజూరైనట్లు చెప్పారు. సర్పంచ్ కరుణమ్మ, ఎంపీటీసీ మనోహర్‌రెడ్డి, వీఆర్వో సంగమేశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు.

మరిన్ని జోన్ వార్తలు 12వ పేజీలో

ఘనంగా 'పాపన్న' జయంతి



నాగిరెడ్డిపేటలో వేడుక నిర్వహిస్తున్న గౌడ కులస్తులు



గాంధారిలో..



తాడ్వాయిలో..

నాగిరెడ్డిపేట:

మండలకేంద్రం గోపాల్‌పేటలో శుక్రవారం గౌడసంఘం ఆధ్వర్యంలో సర్వాయి పాపన్న జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని బస్టాండ్ సమీపంలో సర్వాయి పాపన్న చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో గౌడసంఘం మండలాధ్యక్షుడు మురళీగౌడ్, ప్రధాన కార్యదర్శి వంశీగౌడ్, నాయకులు రాజాగౌడ్, సిద్ధాగౌడ్, సిద్దాగౌడ్, బాలాగౌడ్, మధుగౌడ్, గోపాల్‌గౌడ్, వెంకట్‌గౌడ్, సాయాగౌడ్, రామస్వామిగౌడ్ పాల్గొన్నారు.

గాంధారి: మండల కేంద్రంలోని కల్లుడిపోలో శుక్రవారం సర్వాయి పాపన్న చిత్రపటానికి పూలమాలు వేసి నివాళలర్పించారు. సాయాగౌడ్, నారాగౌడ్, బాస్కర్ గౌడ్, అంజాగౌడ్, ఈశ్వర్‌గౌడ్ శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు.

లింగంపేట: మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సర్దార్ సర్వాయి పాపన్న జయంతి సందర్భంగా గౌడ కులస్తులు శుక్రవారం జిల్లా గ్రంథాలయ చైర్మన్ సంపత్‌గౌడ్‌ను సన్మానించారు. కార్యక్రమంలో గౌడ సంఘం మండలాధ్యక్షుడు శంకర్‌గౌడ్, మనోహర్ గౌడ్, లక్ష్మీనారాగౌడ్, రవిగౌడ్, బుజ్జాగౌడ్, ఈశ్వర్ గౌడ్, భూమాగౌడ్, నర్సాగౌడ్ పాల్గొన్నారు.

తాడ్వాయి: మండల కేంద్రంలో శుక్రవారం గౌడ సంఘం ఆధ్వర్యంలో సర్దార్ పాపన్నగౌడ్ చిత్ర పటానికి ని వాళులర్పించారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి కి ష్టాగౌడ్, నాయకులు బాలురాజగౌడ్, నాగరాజు గౌడ్, శంకర్‌గౌడ్, రామగౌడ్, వైస్ఎంపీపీ శ్రీనివాస్‌గౌడ్, కిట్టు, కిషన్‌గౌడ్, సాయాగౌడ్, శ్రీనివాస్ గౌడ్, పాల్గొన్నారు.

రామారెడ్డి: గౌడ జాతిలో స్ఫూర్తి నింపిన యోధుడిగా చిరకాలం అందరి హృదయాల్లో సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ నిలిపోతాడని జిల్లా గౌడ సంఘం ప్రధాన కార్యదర్శి రమేశ్‌గౌడ్ అన్నారు. మండల కేంద్రంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో గౌడ సంఘం మండలాధ్యక్షుడు రాజేందర్‌గౌడ్, తుపాలకు రాజేందర్‌గౌడ్, శ్రీధర్‌గౌడ్, బాలగంగాధర్‌గౌడ్, నారాగౌడ్ పాల్గొన్నారు.

సదాశివనగర్: మండల కేంద్రంలో శుక్రవారం సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో గౌడ సంఘం మండలాధ్యక్షుడు లింగాగౌడ్, జిల్లా బాధ్యులు నాగాగౌడ్, మండల బాధ్యులు నారాగౌడ్, సుభాష్‌గౌడ్, సాయాగౌడ్, శ్రీనివాస్ గౌడ్, నర్సాగౌడ్, మల్లాగౌడ్, మైసాగౌడ్, ముత్తాగౌడ్ పాల్గొన్నారు.



లింగంపేటలో..



రామారెడ్డిలో..



సదాశివనగర్‌లో..

ట్యాంకుల నిర్మాణం పనులు ప్రారంభం

లింగంపేట: మండలంలోని శెట్పల్లిసంగారెడ్డి గ్రామంలో రెండు తాగునీటి ట్యాంకుల నిర్మాణం పనులు శుక్రవారం ఎంపీపీ ఆసియా ప్రారంభించారు. గ్రామంలోని 1వ వార్డులో 20,000 లీటర్ల ట్యాంకు రూ.12 లక్షలతో, హనుమాన్ మందిరం వద్ద 60,000 లీటర్ల ట్యాంకు రూ.18 లక్షలతో నిర్మిస్తున్నట్లు ఆమె పేర్కొన్నారు. సర్పంచ్ బన్నిసక్క, డీఈ రాంరెడ్డి, ఉపసర్పంచి సాయిలు, ఎంపీటీసీ రామవ్వ, గోపాల్, రాజయ్య, మారుతి, కిష్టయ్య, యాదగిరి, లక్ష్మయ్య, కిషన్ పాల్గొన్నారు.



పనులు ప్రారంభిస్తున్న ఎంపీపీ ఆసియా

బాధితురాలికి చెక్కు పంపిణీ

లింగంపేట: మండలంలోని ముంబోజిపేట గ్రామ పంచాయతీ కొండాపూర్ గ్రామానికి చెందిన దేవుని మంజులకు శుక్రవారం తహసీల్దార్ చెక్కు పంపిణీ చేశారు. గతనెల 29న బాధితురాలుకు చెందిన గుడిసె కాలిపోవడంతో ప్రభుత్వం నుంచి రూ.8000 ఆర్థిక సహాయం చెక్కును అందజేసినట్లు ఆయన పేర్కొన్నారు.

లోకల్ వాయిస్

క్రాప్‌లోన్ మంజూరు చేయాలి



రామారెడ్డి: ప్రభుత్వం మాఫీ చేసిన రుణ మాఫీ మొత్తం వడ్డీకే సరిపోయింది. బ్యాంకులు కొత్త రుణం ఇవ్వడానికి రోజూ తిపుకుంటున్నారు. పంటల పెట్టుబడికి పైసలు లేవు. బ్యాంకులు వెంటనే క్రాప్‌లోన్ ఇవ్వాలి.

కుశనోళ్ల సాయిలు,
రైతు, రామారెడ్డి



ఎల్లారెడ్డి

లక్ష్మి టాకీస్: లై

11.00, 2.00, 6.00, 9.00

డీజేలకు అనుమతి లేదు

ఆర్డీవో దేవేందర్‌రెడ్డి, సీఐ సుధాకర్

ఎల్లారెడ్డి రూరల్: పండగలను శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని, గణేశ్ మండపాల వద్ద డీజేలకు అనుమతి లేదని ఎల్లారెడ్డి ఆర్డీవో దేవేందర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణంలోని బాలాగౌడ్ ఫంక్షన్ హాల్లో గణేశ్ ఉత్సవ కమిటీలతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గణేశ్ నవ రాత్రి వేడుకలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా అందరు సహకరించాలని అన్నారు. నిమజ్జనాలను సకాలంలో పూర్తి చేయాలని కోరారు. యువత ఎలాంటి మత్తు పానీయాలు సేకరించకుండా శోభాయాత్ర శాంతియుతంగా జరిగేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని అన్నారు. అనంతరం సీఐ సుధాకర్ మాట్లాడుతు ప్రతి ఒక్క గణేశ్ మండలి నిర్వాహకులు తమ మండలి వివరాలను పోలీస్ స్టేషన్‌లో నమోదు చేసుకోవాలని అన్నారు. డీజేలకు అనుమతులు లేవని అన్నారు. మైక్‌లకు అనుమతులు పొందాలని సూచించారు. విద్యుత్ సరఫరాకు డీడీలను విద్యుత్ శాఖ అధికారులకు చెల్లించాలని అన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ గంగాధర్, సర్పంచ్ వెంకటేశం, కోఆప్షన్ సభ్యుడు రఫీక్, టీఆర్ఎస్ మండలాధ్యక్షుడు విద్యాసాగర్, తహసీల్దార్ వరలక్ష్మి, ఎస్సై శ్రీధర్‌రెడ్డి, గణేశ్ ఉత్సవ కమిటీ సభ్యులు ఉన్నారు.



శాంతి కమిటీ సమావేశంలో మాట్లాడుతున్న సీఐ

నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు: ఎస్సై

రామారెడ్డి: గణేశ్ మండపాల నిర్వహణలో నిబంధనలు అతిక్రమస్తే చర్యలు తప్పవని ఎస్సై వినయ్‌కుమార్ అన్నారు. మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌లో శుక్రవారం నిర్వహించిన శాంతి కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. మండపాల దగ్గర, శోభాయాత్రలో డీజేలకు ఎలాంటి అనుమతి లేదని అన్నారు. అలాగే విద్యుత్ అధికారుల నుంచి విద్యుత్ కోసం అనుమతి పొందలన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ ప్రతాప్‌రెడ్డి, శ్రీనివాస్, ఎంపీటీసీలు యాదగిరి, లత, ఉప్పల్‌వాయి ఉప సర్పంచ్ నారాయణరెడ్డి, వీఆర్‌వో నారాయణరావు పాల్గొన్నారు.

వరి పంటలకు ఉల్లి కోడు తెగులు

ఎల్లారెడ్డి రూరల్: వరి పంటలకు ఉల్లి కోడు తెగులు సోకుతోందని ఏడీఏ రత్న అన్నారు. శుక్రవారం వరి పంటకు సోకుతున్న తెగులు గురించి ఆమె రైతులకు పలు సూచనలు, సలహాలు అందజేశారు. వాతావరణం మబ్బుగా ఉండడంతో వరి పంటలకు ఉల్లి కోడు తెగులు సోకుతుందని అన్నారు. దీని నివారణకు 3జీ గుళికలను ఎకరానికి 10 కిలోల చొప్పున వాడాలని అన్నారు.

పంట కోతలపై ఏఈవోలకు శిక్షణ..

పంటకోతల సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వ్యవసాయశాఖ ఏడీఏ రత్న ఏఈవోలకు శిక్షణా ఇచ్చారు. ఎంపీడీవో కార్యాలయంలో ఎల్లారెడ్డి, లింగంపేట, నాగిరెడ్డిపేట మండల వ్యవసాయ విస్తీర్ణాధికారులకు శిక్షణా కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆమె పంటల కోత సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు.



ఏఈవోల శిక్షణలో మాట్లాడుతున్న ఏడీఏ

ఆర్డీవోకు అవిశ్వాస తీర్మానం ప్రతి అందజేత

ఎల్లారెడ్డి:

స్థానిక ఉప సర్పంచ్ పప్పు వెంకటేశంపై వార్డు సభ్యులు ఆర్డీవో దేవేందర్‌రెడ్డికి శుక్రవారం అవిశ్వాస తీర్మానం ప్రతిని అందజేశారు. ఎల్లారెడ్డి గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు గాదె విజయలక్ష్మి, శేక్ మోహియొద్దిన్‌లతో కలిసి 11 మంది వార్డు సభ్యులు ఆర్డీవోకు ఉపసర్పంచ్‌పై అవిశ్వాసం తీర్మాణ ప్రతిని అందజేశారు. పంచాయత్ రాజ్ 1994 ఆక్ట్ ప్రకారం అవిశ్వాసం పెట్టినట్లు వార్డు సభ్యులు తెలిపారు.



ఆర్డీవోకు తీర్మానం ప్రతిని అందజేస్తున్న వార్డు సభ్యులు

గురుకులాల్లో మౌలిక సదుపాయాలు



మాట్లాడుతున్న రీజనల్ కో ఆర్డినేటర్ చంద్రశేఖర్

గాంధారి: రాష్ట్రంలోని గిరిజన గురుకుల పాఠశాలలు, కళాశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నామని గిరిజన గురుకుల పాఠశాలలు, కళాశాలల రీజనల్ కో ఆర్డినేటర్ చంద్రశేఖర్ అన్నారు. శుక్రవారం ఆయన మండల కేంద్రంలోని గిరిజన బాలుర గురుకుల పాఠశాల, జూనియర్ కళాశాలను తనిఖీ చేశారు. అనంతరం మాట్లాడుతూ విద్యార్థులకు నీటి సమస్య, మరుగుదొడ్లు, బాత్‌రూంలు తగినన్ని ఏర్పాటు చేస్తామన్నారు. ప్రభుత్వం మెనూలో మార్పులు తెచ్చిందని నెలలో నాలుగు సార్లు చికెన్, రెండు సార్లు మటన్‌తో వడ్డించాలని నిర్ణయించిందన్నారు. ఇది ఆగస్టు నుంచే అమలు చేస్తున్నామన్నారు.

గోదాం నిర్మాణానికి భూమి పూజ

గాంధారి: స్థానిక సింగిల్ విండో పరిదిలోని మాతుసంగెంలో గోదాం నిర్మాణానికి శుక్రవారం సింగిల్ విండో చైర్మన్ వజీర్ ముకుంద్‌రావు భూమిపూజ చేశారు. ఆయన మాట్లాడుతూ గోదాం నిర్మాణానికి రూ.12 లక్షలు మంజూరయ్యాయని, ఈ గోదాంలో 250 మెట్రిక్ టన్నుల సరుకులు భద్రపరచడానికి అవకాశం ఉందన్నారు. ఈ గోదాం నిర్మాణం పూర్తయితే మాతుసంగెం, పేట్‌సంగె, రాంలక్ష్మణ్‌పల్లి, గుర్జాల్ రైతులకు సౌకర్యంగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ వజీర్ యశోదాబాయి, సర్పంచ్ సుగుణ, పేట్‌సంగెం సర్పంచ్ బిక్యానాయక్, మాజీ రవీందర్, వజీర్ శివాజీరావు, బశయ్య విండో సీఈవో మోహన్‌రెడ్డి పాల్గొన్నారు.

Zone Guide

నేడు ఎంఆర్ వ్యాక్సిన్ వేసే గ్రామాలు

నాగిరెడ్డిపేట: మండలంలోని తాండూర్‌లో గల ప్రాథమిక, ఉన్నత పాఠశాలలతోపాటు ప్రైవేట్‌పాఠశాలలో చిన్నారులకు ఎంఆర్ టీకాలనువేయనున్నారు. దీంతోపాటు కిచ్చన్నపేట, వెంకంపల్లి, లింగంపల్లికలాన్, ఆత్మకూర్, బొల్లారం, చిన్నఆత్మకూర్, జప్తిజాన్కంపల్లి, జలాల్‌పూర్, రాఘవపల్లి గ్రామాల్లో ప్రభుత్వ పాఠశాలల్లో ఎంఆర్ వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు.

సదాశివనగర్: మండలంలోని భూంపల్లి, జనగాం, మోడెగాం, లింగంపల్లి, కల్వరాల్, పద్మాజివాడి, తుక్కోజివాడి, తిమ్మోజివాడి గ్రామాల్లో శనివారం రూబెల్లా వ్యాక్సిన్‌ను ఇస్తున్నట్లు వైద్యాధికారి చంద్రశేఖర్ తెలిపారు.

లింగంపేట: మండలంలోని 6 గ్రామాల్లో శనివారం ఎంఆర్ వ్యాక్సిన్ వేయనున్నట్లు పీహెచ్‌సీ వైద్యుడు సాయికుమార్ తెలిపారు. మండలంలోని పొల్కంపేట, పోతాయిపల్లి, భవానిపేట, బాణాపూర్, సజ్జన్‌పల్లి, ఎక్కపల్లి గ్రామాల్లో 9 నుంచి 15 సంవత్సరాలు నిండిన ప్రతీ ఒక్కరికి ఎంఆర్ వ్యాక్సిన్ వేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు.

గాంధారి: మండల కేంద్రంలోని ఓ ప్రైవేటు పాఠశాలతోపాటు గుర్జాల్, గుర్జాల్ తండా, వండ్రికల్ తండా, తిప్పారం, తిప్పారం తండా, చిన్న పోతంగల్ ప్రాథమిక పాఠశాలల్లో, పెద్ద పోతంగల్ జెడ్పీ ఉన్నత పాఠశాలల్లో ఎంఆర్ వ్యాక్సిన్ వేస్తామని వైద్యాధికారి వీరేందర్ తెలిపారు.

రామారెడ్డి: శనివారం మండల కేంద్రంతోపాటుగా పోసానీపేట, ఒడ్డెర కాలనీ, గిద్ద గ్రామాల్లో టీకాను ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు టీకా వేస్తామని వైద్యాధికారి సంగీత్‌కుమార్ తెలిపారు.

ఎల్లారెడ్డి రూరల్: మండలంలోని శివాపూర్, సోమర్యాగడితండా, మీసాన్‌పల్లి, తిమ్మాపూర్, కొత్తపల్లి, లక్ష్మాపూర్, హాజిపూర్‌తండా, కట్టకింది తండా, అడ్విలింగాల, కొక్కొండ గ్రామాల్లో వ్యాక్సిన్లు వేస్తామని డాక్టర్ దివ్య తెలిపారు.

సోయా పంటపై రైతులకు అవగాహన

తాడ్వాయి: ఖరీఫ్ సీజన్‌లో సోయా పంటలో రైతులు మెళకువలు పాటించాలని మండల వ్యవసాయ అధికారి శ్రీకాంత్ అన్నారు. ఆయన శుక్రవారం మండలంలోని కాలోజివాడి శివారులో విత్తనోత్పత్తిపై రైతులకు అవగాహన కల్పించారు. వర్షా భావ పరిస్థితుల కారణంగా సోయ పంటలో కాండం తొలిచే పురుగు, లద్దె పురుగు సోకి పంటలను నష్టపరుస్తున్నాయన్నారు. ఇందుకోసం ఎకరానికి ట్రైజోపాస్ 400మిల్లీలీటర్ల చొప్పున పిచికారి చేయాలన్నారు.

ఇంటర్వ్యూ



ప్రతాప్‌రెడ్డి
తహసీల్దార్, రామారెడ్డి

అంశం : రైతు సమగ్ర సర్వే

- ● రైతు సమగ్ర సర్వేతో రైతులకు ఎలాంటి న్యాయం జరుగుతుంది. ?
- ■ ఎంత మంది రైతులున్నారు. ఎంత సాగు భూమి ఉందో స్పష్టంగా తెలుస్తుంది.
- ● సర్వేలో ఏయే అధికారులు పాల్గొంటున్నారు. ?
- ■ వీఆర్‌వోలు, వ్యవసాయ అధికారులు ప్రత్యేక్షంగా నేను కూడా సర్వేలో పాల్గొంటున్నాను.
- ●ప్రజావాణిలో ఎక్కువగా భూ సంబంధిత ఫిర్యాదులే వస్తాయి కదా ?
- ■ రైతుల సమగ్ర సర్వేల వల్ల ఇలాంటి ఫిర్యాదులకు పరిష్కరం లభిస్తుంది.
- ● రెవన్యూ కార్యాలయంలో అధికారుల కొరత ఉందా ?
- ■ కొత్త మండలంలో అధికారుల కొరత ఉంది. అయినా హరిత హారం నుంచి కార్యక్రమంను విజయవంతం చేశాం.
- ● రైతులకు మీరిచ్చే సలహా.?
- ■ రైతుల కోసం నిర్వహించే సమగ్ర సర్వేలో అధికారులకు సహరించాలి.

విద్యార్థులకు పుస్తకాల పంపిణీ

తాడ్వాయి: మండలంలోని ఎండ్రియాల్ గ్రామంలో గురువారం యువసేన యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు పుస్తకాలను పంపిణీ చేశారు. ప్రైవేటు పాఠశాలలకు దీటుగా విద్యార్థులు అభివృద్ధి చెందేందుకు ప్రాథమిక పాఠశాలలో 3,4,5 తరగతులు చదువుతున్న విదాక్యర్థులకు కంప్యూటర్‌కు సంబంధించిన పుస్తకాలతో పాటు దుస్తులను ఉచితంగా పంపిణీ చేశారు. సర్పంచ్ భూమవ్వ, ఎచ్ఎం సాయిలు, ఉపాధ్యాయుడు సంగాగౌడ్, ఉప సర్పంచ్ సుధాకర్‌రావు, ఎస్ఎంసీ చైర్మన్ నర్సింలు పాల్గొన్నారు.




నగరంలో విక్రయానికి సిద్ధంగా ఉన్న గణనాథులు

సిద్ధివినాయకుడు సిద్ధం


కామారెడ్డిలో విక్రయానికి సిద్ధంగా ఉన్న గణపతులు

● తుది మెరుగులు దిద్దుతున్న కళాకారులు ● జోరుగా విగ్రహాల అమ్మకాలు ● మట్టి వినాయకులకు పెరుగుతున్న ఆదరణ



దేవుడిచ్చిన వరం



మద్నూర్(జుక్కల్): వినాయకుని విగ్రహాలను తయారు చేయడం దేవుడు ఇచ్చిన వరం. అందుకే ఈ వృత్తిని 18 సంవత్సరాలుగా కొనసాగిస్తున్నాను. వినాయకుడి విగ్రహం తయారు చేయడం ఎంతో కష్టంతో కూడిన పని, అయితే శ్రమకు తగిన ఫలితం ఉంది.

– రాజు, గణపతి శిల్పి

పదేళ్లుగా కొనుగోలు



మేము పదేళ్ల నుంచి ఇక్కడే వినాయకుడి విగ్రహాలను కొనుగోలు చేస్తున్నాం. ఈ ప్రాంతంలోని గణేశ్ మండళ్ల నిర్వాహకులు ఇక్కడే వినాయకుడి కోసం అడ్వాన్స్ బుకింగ్‌లు చేసుకుంటారు. అందరికి అందుబాటులో ఉండే విధంగా గణేశ్‌లు లభిస్తున్నాయి. ధరలు కూడా బాగానే ఉన్నాయి.

– సంజు, మద్నూర్

రకరకాల ఆకృతుల్లో..



అందరికి నచ్చే విధంగా రకరకాల ఆకృతుల్లో గణేశ్ విగ్రహాలు లభిస్తున్నాయి. వెయ్యి నుంచి రూ. 30 వేల వరకు ప్రతి సైజులో వెరైటీగా గణపతులు లభిస్తున్నాయి. మేము ఎనిమిదేళ్లుగా గణపతిని ఇక్కడి నుంచే తీసుకెళ్తున్నాం.

– సంతోష్, అప్పా


తుది మెరుగులు దిద్దుకుంటున్న మట్టి గణపతి

గిరాకీ బాగుంటుంది



గణనాథుల విగ్రహాలకు గిరాకీ బాగుంటుంది. నేను పాఠశాలకు వెళ్లి వచ్చిన తర్వాత గణనాథుల తయారీలో మునిగిపోతా. గణపయ్యలకు రంగులు వేయడంలో చాలా ఆనందం కలుగుతుంది. గణనాథులను తయారుచేయడంతో ఆదాయం వస్తుంది.

– లక్ష్మి, కళాకారిణి

నిజామాబాద్‌కల్చరల్(నిజామాబాద్‌అర్బన్): వినాయక చవితి వేడుకలకు గణనాథులు సిద్ధమవుతున్నాయి. పండుగకు మరో పదిరోజులు మాత్రమే ఉండడంతో విగ్రహాలకు కళాకారులు తుది మెరుగులు దిద్దుతున్నారు. పండుగ దగ్గర పడడంతో వినాయక విగ్రహాల అమ్మకాలు జోరుగా సాగుతున్నాయి. వినాయకచవితి సందర్భంగా 25న జిల్లాలో సుమారు పదివేల భారీ గణనాథులు కొలువతీరేందుకు సిద్ధమవుతున్నాయి. జిల్లా కేంద్రంలోని మూడు వేలకు పైగానే గణనాథులను ప్రతిష్ఠించనున్నారు. ఈ సారి వినాయకచవితి గణనాథుల అమ్మకాలపై వర్షాభావ పరిస్థితులు, దీనికి తోడు ఇటీవల కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన జీఎస్టీ ప్రభావం తీవ్ర ప్రభావాన్ని చూపుతోందని వినాయకుల తయారీదారులు వాపోతున్నారు. వినాయకులను తయారుచేసే ముడిసరుకులు పీవోపీ, ఇతర రంగుల ధరలు కిలోకు 130 ఉండగా ఈ ఏడు 180కి పెరిగాయని పేర్కొన్నారు. దీంతో వినాయక విగ్రహాల తయారీపై అదనపు భారం పడిందని చెబుతున్నారు. ఈ ఏడాది మహారాజ, శివలింగం, ఓంకారం, గోమాత, నంది, హంస వాహనం, ఎలుకపై వినాయకుడు తదితర కొత్తకొత్త రంగులతో గణనాథున్ని తీర్చిదిద్దుతున్నారు. ఇప్పటి వరకు 80శాతం అమ్మకాలు పూర్తయ్యాయని తయారీదారులు తెలిపారు.

కోల్‌కతా, రాజస్థాన్ కళాకారులు

జిల్లా కేంద్రంలోని రెండున్నర దశాబ్దాలుగా కోల్‌కతా, రాజస్థాన్ రాష్ట్రాలకు చెందిన కళాకారులు గణనాథుడి విగ్రహాలను తయారు చేసి అమ్మకాలు జరుపుతున్నారు. ఈ నెల 25న వినాయక చవితి పండుగ రానున్నందున నగరంలోని కంఠేశ్వర్, కంఠేశ్వర్ బైపాస్ రోడ్డు, వినాయక్‌నగర్ ఆర్యనగర్‌లలో గుడారాలు వేసుకొని మూడు నెలల నుంచే విగ్రహాలను తయారీ చేస్తున్నారు.


గణనాథులకు తుదిమెరుగులు

వినాయకచవితి పండుగ రోజున వినాయకులు ప్రతిష్ఠించేందుకు వేలాది గణనాథుడి విగ్రహాలు తుది మెరుగులు దిద్దుకుంటున్నాయి. జిల్లా కేంద్రంలోని పలు తయారీదారులు ఇప్పటి వరకు 3 నుంచి 5 వేల వరకు వినాయకుని విగ్రహాలను తయారీ చేసి అమ్మకాలు జరుపుతున్నారు. 12 ఫీట్లు, 8 ఫీట్లు మొదలుకొని మూడున్నర ఫీట్లు చిన్న విగ్రహాల తయారీ జోరుగా కొనసాగుతోంది. ఇప్పటి వరకు 80 శాతం అమ్మకాలు జరిగినట్లు వ్యాపారులు తెలిపారు.

తయారీదారుల జీవన స్థితిగతులు

వినాయకుల విగ్రహాలను తయారు చేసేవారు కోల్‌కతా, రాజస్థాన్‌కు చెందిన కళాకారులు ఎక్కువగా ఉన్నారు. వీరు అక్కడ వినాయకుడు, నవదుర్గా, సరస్వతి విగ్రహాల తయారీలో నైపుణ్యం గల వారు. పాతికేళ్ల నుంచి వినాయక చవితి పండుగకు మూడునెలల ముందే కుటుంబసభ్యులతో కలిసి ఇక్కడికి వినాయకులను తయారు చేసేందుకు వస్తుంటారు. నెలసరి వేతనంపై పండుగకు మూడు నెలల ముందుకువచ్చి విగ్రహాలు తయారు చేస్తున్నారు. వినాయకుల తయారీదారుల జీవన పరిస్థితులు రెక్కాడితేగాని డొక్కాడని పరిస్థితి నెలకొంది.


కామారెడ్డిలో విక్రయానికి సిద్ధంగా ఉన్న గణనాథులు



మట్టి వినాయకులకు పెరుగుతున్న ఆదరణ

ఏటా మట్టి వినాయక విగ్రహాల తయారీ పెరుగుతోంది. ఈ విగ్రహాలను ప్రతిష్ఠించేందుకు గణేశ్ మండళ్ల నిర్వాహకులు ఆసక్తి కనబరుస్తున్నారు. దీంతో నగరంలోని కంఠేశ్వర్ బైపాస్ రోడ్డు, రోకడ్ హనుమాన్ తదితర ప్రాంతాల్లో మట్టి వినాయక విగ్రహాల తయారీ చివరి దశకు చేరుకుంది. ఇప్పటికే తయారవుతున్న వాటికి ఆర్డర్లు కూడా వచ్చేశాయని, తుది రంగులు దిద్దుతున్నామని గణనాథుని తయారీదారులు తెలిపారు. గతేడాదికంటే ఈ సారి 8 ఫీట్ల విగ్రహానికి రూ. 8 వేల నుంచి రూ. 12 వేల వరకు అమ్మకాలు చేస్తున్నామని, రంగుల ధరలు పెరగడంతో ధర పెంచినప్పటికీ అనుకున్న ధరలు మాత్రం రావడం లేదని పలువురు వ్యాపారులు వాపోతున్నారు.

మద్నూర్(జుక్కల్): వినాయక చవితి పండుగకు కొలువుదీరేందుకు గణనాథులు ముస్తాబవుతున్నాయి. గణపతి విగ్రహాల తయారీ, అమ్మకాలు ముమ్మరంగా సాగుతున్నాయి. పలురకాల సైజుల్లో, ఆకర్షణీయమైన రంగుల్లో, వివిధ రూపాల్లో వినాయక విగ్రహాలు అమ్మకానికి కొలువుదీరాయి. మద్నూర్ మండలానికి సరిహద్దులోని దెగ్లూర్‌లో వినాయక విగ్రహాలు తయారు చేస్తున్నారు.

18 ఏళ్లుగా తయారు చేస్తూ..

కళాకారుడు రాజు కుటుంబం విగ్రహాల తయారీలో నిమగ్నమైంది. వీరు 1999 నుంచి వినాయక విగ్రహాలను తయారు చేయడమే వృత్తిగా జీవిస్తున్నారు. రాజు భార్య, పిల్లలు, తమ్ముళ్లు గణపతి, దుర్గామాత విగ్రహాలను తయారు చేస్తున్నారు. రాజు తల్లిదండ్రులు కుమ్మరి పని చేసేవారు. ఆధునిక యుగంలో కుమ్మరులకు పని లేకపోవడంతో రాజు కుటుంబం దిక్కుతోచని స్థితిలో పడ్డారు. అదే సమయంలో వినాయక చవితి ఉత్సవాలు ప్రారంభమయ్యాయని రాజు తెలిపాడు. దీంతో ఇక నుంచి గణనాథుడి విగ్రహాలు తయారు చేయాలని ప్లాన్ రావడంతో అప్పటి నుంచి చిన్నచిన్న విగ్రహాలు తయారు చేస్తూ రంగులు వేసి విక్రయించే వారమన్నారు. రోజురోజుకు గణపతి విగ్రహాలకు ఆదరణ పెరిగిపోతుండడంతో విగ్రహాల తయారీనే వృత్తిగా మలుచుకున్నానని రాజు 'సాక్షి'తో పేర్కొన్నాడు.



ఈ విగ్రహాల తయారీని జనవరి నుంచే ప్రారంభించామని కళాకారుడు రాజు తెలిపారు. ఏడాదిలో సుమారు వెయ్యి విగ్రహాలను తయారు చేస్తామని ఆయన పేర్కొన్నారు. తయారీ సమయంలో వర్షాలు రాకపోతే మంచి లాభం ఉంటుందని తెలిపారు. ఈ విగ్రహాల తయారీని 18 ఏళ్లుగా వృత్తిగా చేస్తున్నామని చెప్పారు. అలాగే దుర్గామాతల విగ్రహాలను కూడా తయారు చేస్తామని ఆయన పేర్కొన్నారు. ఇక్కడి నుంచి బాన్సువాడ, జుక్కల్, మద్నూర్, బిచ్కుంద, పిట్లం మండలాలు, గ్రామాలకు చెందిన వారు అధిక సంఖ్యలో విగ్రహాలు కొనుగోలు చేస్తారు. వివిధ ఆకృతులు, రంగుల్లో విగ్రహాలను అమ్మకానికి సిద్ధం చేశారు.


నిజామాబాద్ నగరంలో తుది మెరుగులు దిద్దుకుంటున్న మట్టి గణపతి



మొదలైన చవితి సందడి

జిల్లాలో ఎక్కడ చూసినా వినాయక చవితి సందడి మొదలైంది. గణపతి విగ్రహాల తయారీ, అమ్మకాలు ముమ్మరంగా సాగుతున్నాయి. వినాయక చవితి పందిళ్లలో గణపతి విగ్రహాల ప్రతిష్ఠపనకు ఏర్పాట్లు చేసుకుంటున్న వివిధ గణేశ్ మండళ్లు, గ్రామీణ ప్రాంతాల్లోని యువజన సంఘాలు, ఆధ్యాత్మిక, స్వచ్ఛంద సంస్థలు విగ్రహాల తయారీదారులకు అడ్వాన్సులు చెల్లిస్తున్నారు. ఐదడుగుల నుంచి 20 అడుగుల విగ్రహాల వరకు గ్రామాల్లో ప్రతిష్ఠాపనకు సిద్ధమవుతున్నాయి. మార్కెట్‌లో నంది వినాయకుడు, రాజపీఠం, మూషిక వాహన వినాయకుడు, శంఖు గణపతి, పార్వతీపుత్ర గణపతి, ఆదివిష్ణు గణపతి, శివుడి, బాహుబలి ఆకతుల్లో ఉండే గణనాథుడు, నెమలి, ఆవు, సాయిబాబా గణేశ్ పలురకాల గణనాథులు విక్రయానికి సిద్ధంగా ఉన్నాయి.




కామారెడ్డిలో గణపతి కిరీటానికి రంగులు వేస్తున్న కళాకారుడు

ఇద్దరం కలిసి విగ్రహాలు తయారు చేస్తున్నాం..



నిజామాబాద్ కల్చరల్(నిజామాబాద్ అర్బన్): నేను ఇరవై ఐదేళ్ల నుంచి నిజామాబాద్ నగరంలో విగ్రహాలను తయారు చేస్తున్నాను. మూడేళ్ల నుంచి నాతో పాటు నా భార్య కలిసి వినాయకుల విగ్రహాలను తయారు చేస్తున్నాం. మూడు నెలల నుంచి ఈ పనిచేస్తున్నాం. మాకు నెలకు రూ. 8 వేల మొదలుకొని రూ. 10 వేల వరకు వేతనం పడుతుంది.

– నరేందర్, తయారీదారుడు

మూడేళ్లుగా మట్టి వినాయకుల తయారీ



నేను మూడేళ్ల నుంచి నగరంలో మట్టి వినాయక విగ్రహాలను తయారు చేస్తున్నాను. గతేడాది హైదరాబాద్ రోడ్డులో, ప్రస్తుతం కంఠేశ్వర్ రోకడ్ హనుమాన్ వద్ద మట్టి విగ్రహాలను తయారు చేస్తున్నాను. ఇప్పటి వరకు 90 శాతం విగ్రహాల తయారీ, రంగులు అద్దడం పూర్తయ్యింది. 78 విగ్రహాలను తయారు చేశాం. వీటన్నింటికి ఆర్డర్లు కూడా వచ్చాయి.

– సుకుమార్‌దాస్, తయారీదారుడు

చిరుప్రాయం నుంచే తయారీ



నేను ఐదో ఏటా నుంచి మా తండ్రితో వినాయక విగ్రహాలను తయారు చేయడం నేర్చుకున్నాను. రాజస్థాన్ రాష్ట్రానికి చెందిన నేను ఈ సంవత్సరం నిజామాబాద్ నగరానికి వచ్చాను. ఇక్కడ వినాయకుడి విగ్రహాల తయారీకి మంచి డిమాండ్ ఉంది. నాకు మూడు నెలల నుంచి చేతినిండా పని ఉంది. దసరాకు నవదుర్గ విగ్రహాలను కూడా తయారు చేస్తాను.

– రాజు, రాజస్థాన్ కళాకారుడు

ఇరవై ఏళ్లుగా విక్రయిస్తున్నా..



నేను నగర వాసినే. వినాయకచవితి పండుగకు మూడు నెలల ముందే రాజస్థాన్, కోల్‌కతా నుంచి కళాకారులను తీసుకువచ్చి వినాయకుడి విగ్రహాలను తయారు చేసి అమ్ముతున్నాను. కంఠేశ్వర్, కంఠేశ్వర్ బైపాస్ రోడ్డు వద్ద వినాయకుడి విగ్రహాలు విక్రయిస్తున్నాను. ఈ సారి గణనాథుల అమ్మకాలపై వర్షాభావ పరిస్థితులు తీవ్రంగా పడ్డాయి.

– షేక్‌అహ్మద్, అమ్మకందారుడు

చిన్నప్పటి నుంచి రంగులు వేస్తున్నా



మద్నూర్(జుక్కల్): నాకు ఊహ తెలిసినప్పటి నుంచి గణనాథుల విగ్రహాలకు రంగులు వేస్తున్నా. మా అన్న రాజు భారీ గణపతులను తయారు చేస్తాడు. రాజు అన్న విగ్రహాలకు రంగులు దిద్దుతుంటే చూసి మెల్లిమెల్లిగా పని నేర్చుకున్నా. మొత్తం గణపతులకు రంగులు నేనే దిద్దుతాను. గణనాథుడే మాకు కుడుపు నిండా అన్నం పెడుతున్నాడు.

– గణేశ్, కళాకారుడు


మద్నూర్: గణనాథులకు రంగులు వేస్తున్న కళాకారిణి